ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## సోమవారం, డిసెంబర్ 24, 2001

**11శా. స. VI స. వాల్యూం -- III నంబరు -- 5**

శకసంవత్సరము - **1923**, పుష్యం **-3**

***MONDAY, THE 24th DECEMBER, 2001***

**11 L.A. VI S. VOL-- III No. 5**
**3 - PAUSH , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
PUBLIC GARDENS
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఆరవ సమావేశము : ఐదవ రోజు )

**సోమవారము, డిసెంబర్ 24, 2001**

**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

విషయ సూచిక

1. సభాకార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్
6. అర్జీల సమర్పణ
7. సభాసమక్షంలో ఉంచిన పత్రములు
8. ప్రభుత్వ బిల్లులు

   2001, ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేటు ఏయిడెడ్ విద్యా సిబ్బంది (వేతన క్రమబద్దీకరణ) (సవరణ) బిల్లు

9. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యం గల విషయాలు

   1. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ్ల గ్రామంలో నాగుళ్ల చెరువుకు మరమ్మత్తుల గురించి
   2. కాకినాడ ఓడరేవు ప్రైవేటీకరణను గురించి

**&&&&&&**

## సభాకార్యక్రమము

(ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడినారు )

MADAM SPEAKER : Kindly resume your seats. First, let me read out the Adjournment Motions.

1. An Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhar Reddy and others, with regard to "Allocation of funds and allotment of Water to the pending Irrigation Projects on Krishna Water ", has been disallowed.

2. Second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others, with regard to " Non-completion of Pending Projects on Krishna River in the State due to which the farmers are facing drought in the dry land areas ", has been disallowed.

3. Third Adjournment Motion given notice of by Sri K. Chandra Sekhar Rao, with regard to " Allocation of funds and allotment of water to the Pending Irrigation Projects on Krishna and Godavari rivers ", has been disallowed.

4. Fourth Adjournment Motion given notice of by Sri Asaduddin Owaisi and others with regard to " Issue of G.O. 595 dated 22nd December, 2001, by the Government which has interfered with the functioning of Wakf Board which is an Autonomous Board, as Government can not regulate and control a Wakf Property ", has also been disallowed.

I would request the Hon'ble Members to come in another form, so that I can allow them.

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam, here the problem is that the Government want to snatch away Wakf Properties. There are so many sections like, 4, 30 and 32 which clearly stipulates that. Government's attitude is nothing but a blatant violation of Central Wakf Act.

MADAM SPEAKER : You please come in another form. I will allow it.

SRI K.R. SURESH REDDY (Balkonda) : Madam, so many pending irrigaion projects have not yet been completed, due to non-allocation of funds. There is an urgent need to complete them early, because the Bachawat Award is also going to lapse.

SRI P. GOVARDHANA REDDY (Munugode) : Madam, the Government is cheating the people of Telangana. We have to discuss about this matter urgently.

SRI ASADUDDIN OWAISI : Madam, how can the Government nominate a Committee on Wakf Property ?

శ్రీ కె.చంద్రశేఖర రావు (సిద్దిపేట) ః అధ్యక్షా, అత్యవసరమైన ప్రజా ప్రాముఖ్యమైన అంశానికి సంబంధించి ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తమరు డిసలౌ చేశారు. స్పీకర్‌గా తమకున్న రెసిడ్యువరీ పవర్స్ నుపయోగించుకుని దానిని అనుమతించవలసిందిగా కోరుతున్నాను. నేను ఎటువంటి అన్‌పార్లమెంటరీ పదాలు ఉపయోగించను. కనీసం ఆ వాయిదా తీర్మానం ఎందుకిచ్చామో దాని పర్పస్ ఏమిటో తెలపడానికి నాకు అవకాశమివ్వండి.

మేడమ్ స్పీకర్ః చంద్రశేఖర రావు గారూ, దయచేసి వినండి. మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ డిసలౌ చేయడం జరిగింది. వేరే రూపంలో ఇస్తే దానిని తప్పకుండా అలౌ చేస్తాను.

శ్రీ కె.చంద్రశేఖర రావుః మేడమ్ స్పీకర్ మొన్న కూడా పెండింగ్ ఇరిగేషన్ ప్రాజక్టుల మీద చర్చ పెట్టారు. కాని అది రాలేదు. బచావత్ అవార్డులోని కాల పరిమితి తీరిపోయింది. దీనిపై కనీసం సాయంత్రమైనా ఒక అర గంట చర్చకు అనుమతించండి.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః మేడమ్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. దీనిపై సాయంత్రమైనా ఒక అర గంట చర్చకు అనుమతించండి మేడమ్.

మేడమ్ స్పీకర్ః బి.ఎ.సి. సమావేశంలో ఏయే అంశాల గురించి మాట్లాడాలి అన్న విషయాలు అందరం కలిసి చర్చించుకుని నిర్ణయించుకోవడం జరిగింది. ఆ సమావేశంలో అన్నీ ఒప్పుకొని దానికి భిన్నంగా మళ్లీ వేరే ఇస్యూల గురించి మాట్లాడతామంటే ఎలా? మీరందరూ సహకరించి బి.ఎ.సి. సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లయితే అవన్నీ చర్చకు వస్తాయి. షార్ట్ డిస్కషన్స్ అన్నీ కూడా చర్చకు వస్తాయి. కాబట్టి గౌ.సభ్యులందరూ అజెండాకు కట్టుబడి సహకరించాలి. మనం ఐడెంటిఫై చేసుకున్న ఇస్యూస్ అన్నీ రావాలంటే సభ్యులందరూ సహకరించాలి.

శ్రీ కె.చంద్రశేఖర్ రావుః మేడమ్ స్పీకర్, స్పీకర్ మొన్న కూడా పెండింగ్ ఇరిగేషన్ ప్రాజక్టుల మీద చర్చ పెట్టారు. కాని అది రాలేదు. బచావత్ అవార్డు కాల పరిమితి తీరిపోయింది. ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ మేడమ్.

మేడమ్ స్పీకర్ః ఫ్లోర్ లీడర్లందరూ ఎంతో ఇంపార్టెంట్ ఇస్యూ అని భావించినప్పుడే దానినిబి.ఎ.సి. సమావేశంలో చర్చించి అజెండాలో పెట్టుకోవడం జరిగింది. మీరు చెప్పిన అంశం 30 వ తేదీన అజెండాలో పెట్టుకున్నాము. ఒకసారి ఇస్యూస్ ఐడెంటిఫై చేసుకొని అజెండాలో పెట్టుకోడానికి ఫైనలైజ్ చేసుకున్న తరువాత మళ్లీ దానికి భిన్నంగా వేరే ఇస్యూలను లేవనెత్తకుండా తమ సభ్యులను కట్టడి చేసుకునే బాధ్యత అందరు ఫ్లోర్ లీడర్ల మీద ఉంది. కాబట్టి మీ మెంబర్స్‌ను మీరు కంట్రోల్ చేసుకోవాలి. ప్రతి రోజూ అజెండా ప్రకారం సభ నడిచేలా అందరూ సహకరించాలి. ఈ విషయమై నాకు అందరు ఫ్లోర్ లీడర్లు సహకరించాలి. అందరు ఫ్లోర్ లీడర్లను నా ఛేంబర్‌కు పిలిపించి ఈ విషయం గురించి చర్చించి నిర్ణయిద్దాం.
ఉ 8.40

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః మేడమ్, ఈరోజు టీ బ్రేక్ టైములో ఈ విషయానికి సంబంధించి ఫ్లోర్ లీడర్స్‌ను మీ ఛేంబర్‌లోకి పిలిపించి మాట్లాడండి.

MADADM SPEAKER: O.K., but I need an assurance from the Hon'ble Members. ఎందుకంటే ఏదైనా ఒక ఇష్యూను మనం డిస్కస్ చేయాలని ఫైనలైజ్ చేసిన తర్వాత, హౌస్‌లోకి వచ్చి గౌరవ సభ్యులు మరొక ఇష్యూను రెయిజ్ చేస్తున్నారు. ఈవిధంగా చేస్తే ఇక ఏమి ప్రయోజనం వుంటుంది? కాబట్టి మీమీ సభ్యులను మీరు కంట్రోల్ చేయవలసిందిగా కోరుతున్నాను. నా ఛేంబర్‌లో, బిఏసిలో అనుకున్న వాటినే మనం ఇక్కడ ఫాలో అవుదాం, please resume your seats. I will call all Floor Leaders to my Chamber.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) ః అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి, మా అభిప్రాయాలు కూడా చెబుతాం . ఆల్ ఫ్లోర్ లీడర్స్‌ను మీ ఛేంబర్‌కు పిలిచి మాట్లాడవలసిన అవసరం లేదు. ఈ ఇష్యూ గురించి ఒక గంటనో, అర పూటనో ఈ హౌస్‌లోనే డిసకస్ చేయండి. ఆవిధంగా చేయకపోతే మేము ఇక ఇక్కడికి రానక్కర్లేదు. ఫ్లోర్ లీడర్స్ అందరితో మాట్లాడతామని

చెబుతున్నారు, అందరి అభిప్రాయాలు తెలుసుకోకుండా మీరే చెప్పేస్తే ఎలా? మా అభిప్రాయాలు కూడా వినండి, తర్వాత మీరు చేయ దలుచుకున్నది చేయండి .

మేడమ్ స్పీకర్: ఫ్లోర్ లీడర్స్‌ను నా ఛేంబర్‌కు పిలువనవసరం లేదని, ఇక్కడే డిస్‌కస్ చేయాలని చెప్పారు కదా, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: మేడమ్, ఈవిధంగా ఎప్పటికప్పుడు కొత్త ఇష్యూలను రెయిజ్ చేయడం వల్ల ఎజెండాలో వున్న అంశాలు చర్చకు రావడం లేదు. మీ ఛేంబర్‌లో ఆల్ ఫ్లోర్ లీడర్స్‌తో చర్చించ వలసినవసరం లేదు. రోజూ ఒక అర గంటో, గంటో వేస్ట్ చేసే బదులు, ఒక పర్టిక్యులర్ రోజు, ఒక పూట పోయినా ఫర్వాలేదు, దాన్ని ఇక్కడే డిస్‌కస్ చేసి డిసైడ్ చేద్దాం . పెండింగ్ ఇరిగేషన్ ప్రాజక్టులు, కృష్ణా వాటర్ కూడా మన ఎజెండాలో వున్నాయి. మీటింగ్స్ ఎండింగ్ వరకు, డిసెంబర్ 31 వరకు మినిట్, మినిట్‌కు ఏమి చేయాలో ఇక్కడే డిస్‌కస్ చేద్దాం .

MADAM SPEAKER: I will call all Floor Leaders to my Chamber and discuss.

శ్రీ ఇంద్రసేనా రెడ్డి: అవసరం లేదు మేడమ్, దాని రిజల్ట్ ఏమి వుంటుంది? అక్కడ డిసైడ్ చేసిన దాన్ని కాదని ఇక్కడ మరొక రకంగా మాట్లాడతారు.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి: అధ్యక్షా, నాకు మైకు ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. ఎందుకంటే, ఆవిధంగా చెప్పకపోతే కొందరు డీసెంట్ అనీ, మరికొందరు ఇన్‌డీసెంట్ అనే అర్థం వస్తుంది. డిస్‌కస్ చేయవలసిన సబ్జెక్ట్స్ చాలా వున్నాయి, కాని ప్రభుత్వం ఒక రోజు టైము ఎక్స్‌టెండ్ చేయమని అడిగితే చాలా స్టబ్బర్న్‌గా వ్యవహరిస్తోంది. మా రిక్వెస్ట్ ఏమంటే వున్న వారం రోజుల్లో, ఈవెనింగ్ సెషన్స్ లో షార్ట్ డిస్‌కషన్స్ టేకప్ చేస్తే చాలా సబ్జెక్ట్స్ ను కవర్ చేయవచ్చు.

MADAM SPEAKER: No, I will call all Floor Leaders and discuss about this matter.

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

MADAM SPEAKER: **Q.No.31( 3507)** has been postponed at the request of the Member. **Q.No.32 (3607** ) has also been postponed at the request of the Member.

## మాజీ శాసన సభ్యులకు సదుపాయములు

ప్రశ్న నెం . 33 (3618)

SRI M. BUDDHA PRASAD (Avanigadda) : Madam Speaker, will the Hon'ble Chief Minister be pleased to state:

a) The facilities that are provided to the Ex-Legislators by the Government ; and
b) Whether there are any proposals to enhance the pension of the Ex-Legislators ?

MINISTER FOR REVENUE (SRI P. ASHOKA GAJPATHI RAJU ) (Deputising the Chief Ministers) :

a) According to Act 11-D of A.P. Payment of Salaries and Pension and Removal of Disqualification Act 1953, as amended from time to time, pension shall be paid to every member of A.P. Legislative

Assembly. Widows of Ex-Legislators are also entitled to widow pension @ 50% of the pension which their spouses had drawn as Ex-Legislators.

According to A.P. Former Members of the Legislative Assembly and Legislative Council (Medical Facilities) Rules, 1999, medical reimbursement charges shall be paid to the former legislators and their family members as per the orders issued in G.O.Ms. No. 414 GA (SR) Department, dated 7-10-1999 read with G.O.Ms.No.488, GA (SR) Department, dt.22-12-2001.

These amendments provide medical facilities to former MLAs on par with sitting legislators.

The hostel accommodation is also extended to the Ex-legislators at Legislators' New Hosels @ Rs.100/- per day. Hostel rooms are also allotted on monthly basis in exceptional cases @ Rs.2000/- per month. Besides, the above accommodation facilities in the State, the Ex-Legislators are also provided accommodation in the A.P. Bhavan, New Delhi, on payment basis.

b) No.

శ్రీ ఎం . బుద్ధప్రసాద్‌: అధ్యక్షా, రాష్ట్రంలో వున్నటువంటి మాజీ శాసనసభ్యులలో 20శాతం మంది చాలా ఇబ్బందులకు లోనవుతున్నారు. వారికి తగు వైద్య సదుపాయాలు లేక సతమతవుతున్న సంఘటలను మనం దిన పత్రికలలో చూస్తున్నాం . మాజీ శాసనసభ్యులు మారెప్ప మరియు అతని సతీమణి హనుమక్క ఎలాంటి దారుణ పరిస్థితుల్లో జీవిస్తున్నారో ఇటీవల పత్రికలలో మనం చదవడం జరిగింది. అందువల్ల మాజీ శాసనసభ్యులకు ప్రత్యేకించి వైద్య సదుపాయాలు, అలాగే ఉచిత ప్రయాణం తదితర సౌకర్యాల పెంపుదల విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు: అధ్యక్షా, గౌరవ మాజీ శాసన సభ్యులకు మెడికల్ ఫెసిలిటీస్ on par with sitting M.L.As.,ఇస్తున్నాం . Orders were being given and they are being implemented. Apart of this, no other facility is being given to them, which is not available to any citizen of our country.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఎంఎల్ఏలు, ఎక్స్ ఎంఎల్ఏలు అన్న విషయంలో సాధారణంగా ఎంఎల్ఏ అన్నది టెంపొరరీ, ఎక్స్-ఎంఎల్ఏ అన్నది పర్మనెంట్. చనిపోయేంత వరకూ ఎక్స్-ఎంఎల్ఏలు గానే వుంటారు. వారికి వున్నటు వంటి పబ్లిక్ రిలేషన్స్ ద్వారా మాజీలైనప్పటికీ కంటిన్యూగా వారి దగ్గరకు ప్రజలు వస్తూనే వుంటారు. దాని వల్ల వారికి కొన్ని ఆర్థికపరమైన, ఇతర ఇబ్బందులు వున్నాయి. మిగతా వాళ్లతో కంపేర్ చేసుకుంటే కొంతమంది చాలా ఇబ్బందుల్లో వున్నారు. వారికి అవసరమైన ఫెసిలిటీస్ ఇవ్వాలి, మిగతా రాష్ట్రాల్లో కూడా ఇస్తున్నారు. అదే రకంగా పార్లమెంటు మెంబర్స్‌కు కూడా ఇస్తున్నారు. సర్వీసులో వున్న వారికి కూడా అన్ని రకాలుగా సదుపాయాలు కల్పిస్తున్నారు, అదే రకంగా మాకు కూడా ఇవ్వాలని చెప్పి ఇంతకుముందు మేము కోరడం జరిగింది. ఈ విషయాన్ని పాజిటివ్‌గా కన్సిడర్ చేసి జీ.ఓ. జారీ చేస్తామన్నారు కాని ఆవిధంగా జరుగలేదు. ఢిల్లీ లోని ఎ.పి. భవన్‌లో ఎక్స్ ఎంఎల్ఏ కు అతని హోదా కేవలం ఎకామొడేషన్ పొందే వరకే పనికి వస్తోంది. వారి నుంచి ఎకామొడేషన్ ఛార్జెస్ క్రింద రూ.500, రూ.700 వసూలు చేస్తున్నారు. అదే ఫ్రీడం ఫైటర్స్, రిటైర్డ్ ఆఫీసర్స్‌కైతే రూ.50, రూ.75 లకే ఎకామొడేషన్ ఇస్తున్నారు. ఎక్స్ ఎంఎల్ఏలను మూడవ లేక రెండవ కేటగిరీ క్రింద పెట్టమని చెప్పాం .

ఉ. 8.50

దానిని పాజిటివ్‌గా కన్సిడర్ చేస్తామని అన్నారు. కాబట్టి రిమెయినింగ్ లైఫ్‌లో కూడా సర్వీసు చేయడానికి కొన్ని ఫెసిలిటీస్ ఇవ్వాలి. ఆర్థికంగా ఇబ్బందులుంటే వారికి మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వాలి . పార్లమెంట్ మెంబర్సులో ఇచ్చిన విధంగా బస్ పాసెస్ కూడా ఇవ్వాలి. ఎక్స్ ఎమ్.ఎల్.ఎ.లంతా సమావేశం పెట్టుకొని మెమొరాండం టైపులో ఇవ్వడం జరిగింది. దానికి పాజిటివ్‌గా

చేస్తామన్నారు. ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి సభలో ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుంది, వారున్నప్పుడే డెసెషన్ తీసుకుంటే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్: దానిని అమినిటీస్ కమిటీలో తీసుకుంటాము.

శ్రీ ఎన్.ఇంద్ర సేనా రెడ్డి: యస్.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The ex-legislators are citizens of the country. When the Committee on Amenities takes it up, please do not give privileges, which the Princes had because that will be anti-thesis to democracy. This is one issue that I want to make very, very clear.

శ్రీ నోముల నర్సింహయ్య: ఎక్స్ ఎమ్.ఎల్.ఎ.లకు .............

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడేటప్పుడు సింపతైజ్‌లాంటి పదాలు వాడి ఎందుకు డీగ్రేడ్ చేస్తున్నారు? రిటైర్డ్ ఆఫీసర్లకు ప్రావిజన్సు ఇస్తున్నారు. వారికిచ్చిన ప్రావిజన్సు ఎక్స్ ఎమ్.ఎల్.ఎలకు అడగడం తప్పా? ఫ్రీడమ్ ఫైటర్సుకు ఇచ్చారు. వాటిని అడిగాము. అటువంటి పదాలు వాడి ఎందుకు డీగ్రేడ్ చేస్తారు?

శ్రీ పి.అశోకగజపతి రాజు: నేను ఎవరినీ డీగ్రేడ్ చేయలేదు. నా మీద ఎందుకు అభాండం వేస్తున్నారు? Every one is entitled to express his opinion. They deserve certain sympathy that is why the Government of the day decided and their medical facilities are being brought on par with M.L.As. Let us keep this in mind.

MADAM SPEAKER: Let us discuss it in the Amenities Committee.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు మాజీ ఎమ్.ఎల్.ఎలను డెమోక్రసీలో సామాన్య పౌరులుగా చూడాలన్నారు. కాబట్టి ఈ బిల్ పెట్టినప్పుడే మాజీ ఎమ్.ఎల్.ఎ. రాఘవ రెడ్డిగారిని నిమ్స్ హాస్పిటల్‌కు తీసుకువెళితే స్ట్రెచ్చర్ మీద పడుకోపెట్టడానికి రు. 500లు వసూలు చేశారు. మనకు ఆ బ్రతుకులే రాబోతున్నాయి.

మేడమ్ స్పీకర్: దానిని ఎమినిటీస్ కమిటీలో తీసుకుంటాము.

Question No.3553 (34) is postponed at the request of the Member.

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులకు ఉర్దూ సైన్‌బోర్డులు

ప్రశ్న నెం .35 (3382)

సర్వశ్రీ అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ (చాంద్రాయణగుట్ట) , సయ్యద్ సజ్జాద్ (కార్వాన్) , ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకుత్‌పురా) – గౌరవనీయులైన రవాణా శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఉర్దూ రెండవ అధికార భాషగా ఉన్నప్పటికీ ఎపిఎస్ఆర్‌టిసికి చెందిన బస్సులపై తన గమ్యస్థానాల బోర్డుల పై ఉర్దూ భాష లేకుండా నడుపుతున్న విషయం నిజమేనా?

ఆ) అయితే, ప్రభుత్వం ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఇ) లేనట్లయితే అందుకు గల కారణాలు ఏమిటి?

**రవాణా శాఖా మంత్రి (శ్రీ బి.వి.మోహన్ రెడ్డి)**

అ) లేదండీ. ఇది వాస్తవం కాదు.

ఆ) ప్రభుత్వం 8 జిల్లాలను అంటే రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, గుంటూరు, కడప, కర్నూలు, అనంతపూర్, హైదరాబాదులను గుర్తించి, ఆ జిల్లాలలో ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తించడం జరిగింది. ఉర్దూ భాషలో బోర్డులను ప్రదర్శించవలసిందిగా ఎపిఎస్ఆర్టిసికి ఆదేశాలు జారీ చేయడమైంది. ఆ విధంగా గమ్యస్థానం బోర్డులను ఉర్దూలో ప్రదర్శించడానికి పై 8 జిల్లాలలో ఎపిఎస్ఆర్టిసి చర్య తీసుకున్నది.

ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I think the Minister should correct his knowledge that Urdu has been made as second official language not in eight districts but in fourteen districts so far. I have visited bus depots in four districts viz., Rangareddy, Medak, Nizamabad and Hyderabad but could not find a signboard in Urdu even in a single bus depot. Take the example of bus depots in Gowliguda and Falaknuma where we do not find signboards in Urdu. When my colleague Mr.Chandrasekhar Rao was the Minister for Transport, some signboards were put up on my request. After that no sign board in Urdu is found in bus depots. I request the Hon'ble Minister to accept that there are no Urdu sign boards in Hyderabad city. Let this August House know the remedial steps taken in this matter. We will go together to Gowliguda and Falaknuma bus depots so that you will find the facts.

డా. జి.చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, ఈ మధ్య ఆర్టిసి బస్సుల పైన నెంబర్లు తెలుగు అంకెలు వ్రాస్తున్నారు. అవి మాలాంటి గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చే వారికి అర్థం కావడం లేదు. స్కూల్‌లోకాని, కాలేజిలలో కాని తెలుగు అంకెలు నేర్పడం లేదు. కాబట్టి ఆ విధంగా వ్రాయటం వల్ల ఉపయోగం ఏమిటి?

శ్రీ జె.రత్నాకర్ రావు (బుగ్గారం) : అధ్యక్షా, రవాణా శాఖామాత్యులు చెప్పినట్లుగా తెలుగులో అంకెలు వ్రాశారు. ఈ నెంబరు ఏమిటని చాలామంది నన్ను అడుగుతున్నారు. ఇక్కడున్న వారిలో ఎంతమందికి తెలుగు అంకెలు వస్తాయో అర్థం కావడం లేదు.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మొత్తం 8 జిల్లాలలో కాకుండా 14 జిల్లాలలో ఉన్నాయి. దానిని చిత్తశుద్ధితో అమలు చేయడం లేదని ఒప్పుకుంటున్నాను. 25వ తేదిన మీటింగ్ పెట్టాము. దాని ప్రకారం ఆర్టిసి ఎమ్‌డికి సక్రమంగా అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చాము. ఈ ఆదేశాలు అన్ని జిల్లాలకు పంపుతున్నాము. కొన్ని జిల్లాలలో బాగా చేస్తున్నారు. కొన్ని జిల్లాల నుండి లిస్టు తెప్పించుకున్నాము. ఈ నెల 31వ తేది లోపు ఎనిమిది జిల్లాలలో రెండవ అధికారభాషగా ఉన్న చోట స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేయాలని చూస్తున్నాము. అధికార భాష ఛైర్మన్ స్ట్రిక్ట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం వల్ల మరల తెలుగులో కూడా వ్రాస్తున్నారు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, I would like to bring to your notice that in the month of September, a circular was issued by the Managing Director, APSRTC that all the signboards written in Urdu should be taken off and signboards written in Telugu should be displayed. Is it a fact or not?

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, నా దగ్గర ఉన్న ఎనిమిది జిల్లాల స్టాటిస్టిక్స్ చెబుతున్నాను. మొత్తం 7,924 బస్సులున్నాయి. వాటిలో 2, 872 బస్సులకు ఉర్దూ బోర్డులున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 434 బస్సులుంటే 281 బస్సులకు , ఆరు డిపోలకు, మెదక్‌లో 521 బస్సులుంటే 241 బస్సులకు – 7 డిపోలకు, కడపలో 834 బస్సులుంటే 140బస్సులకు–8డిపోలకు, అనంతపురంలో 846 బస్సులుంటే 260 బస్సులకు– 11 డిపోలకు, కర్నూలులో 980బస్సులుంటే 613 బస్సులకు – 12డిపోలకు , నిజామాబాద్‌లో 568 బస్సులుంటే 370 బస్సులకు – 7డిపోలకు, గుంటూరులో 1126బస్సులుంటే 318 బస్సులకు 13 డిపోలకు ఉర్దూలో వ్రాశారు. ఈ విధంగా కొన్ని చోట్ల అమలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల అమలు జరగడం లేదు.

ఉ . 9.00

డా . ఎం .వి . మైసూరారెడ్డి (కమలాపురం) ః మా మిత్రులు ఉర్దూ కావాలంటున్నారు . దాని విషయం తెలుపడం సంతోషమే . కాని మంత్రిగారు తెలుగు అంకెలు బోర్డు మీద వేశారు . దాని గురించి జి . చిన్నారెడ్డిగారు రైజ్ చేశారు. నేను ఒక బస్సుమీద అంకెలు వ్రాసి తెచ్చాను . మినిష్టరుగారు చదివితే బాగా వుంటుంది . తెలుగు పండితుణ్ణి అప్పాయింటు చేస్తే మేము కూడా నేర్చుకుంటాము అధ్యక్షా .....

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి ః ఒక ప్రక్క ఇంగ్లీషు అంకెలు వ్రాస్తూ, తెలుగు అంకెలు కూడా వ్రాస్తున్నాము . 1966లో తెలుగు భాషా చట్టం వచ్చింది . దాని ప్రకారం తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు కోరినట్లు బస్సుల మీద అరబిక్ అంకెలు వ్రాస్తూ, తెలుగు అంకెలు కూడా వ్రాస్తున్నాము అధ్యక్షా .

శ్రీ కె .చంద్రశేఖర్ రావు ః మినిష్టరుగారు కన్‌ఫ్యూజన్‌లో వుండి సమాధానం చెప్పుతున్నారు . అధికార భాషాసంఘం వారు తెలుగులో వ్రాయమని ఆదేశించారు, అందువల్ల వ్రాస్తున్నామని అన్నారు . At the same time, this is a very simple issue. ఉర్దూను కూడా 14 జిల్లాలలో ప్రభుత్వం రెండవ అధికార భాషా సంఘం గుర్తించింది . స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఒకేసారి తెలుగు, ఇంగ్లిషు లో వ్రాయమంటే సమస్య కాదు . గతంలో అమలు జరిగింది . వారు చెప్పినట్లుగా ఎక్కడ కూడా బస్సుల మీద ఉర్దూ బోర్డులు లేవు . కంప్లయింట్సు వస్తున్నాయి . ప్రతిష్టకు పోనవసరం లేదు – వాదోపవాదాలు కాదు – కాబట్టి స్పష్టమైన హామీ ఇచ్చి, ఏ తేదీ నుంచి అమలు చేస్తారో తెలియచేయాలి . 14 జిల్లాలలో ఉర్దూలో, తెలుగులో వ్రాస్తారని హామీ ఇస్తే సరిపోతుంది .

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి ః 27న మీటింగు పెట్టాము . 14 జిల్లాలలో అమలు చేస్తున్నాము .

డా .ఎం .వి . మైసూరారెడ్డి ః నేను ఒక బస్సు నెంబరు ఇచ్చాను – దానిని చదవాలి .

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి ః తెలుగు భాషను మీరు గౌరవస్తున్నారా లేదా చెప్పండి? అధ్యక్షా, 1966 అధికార భాషా చట్టం వుంది . దాని ప్రకారం తెలుగులో వ్రాస్తున్నారు . ప్రక్కన మద్రాసులో వారి అంకెలు వ్రాస్తున్నారు,. కర్నాటకలో వారి అంకెలు వ్రాస్తున్నారు . కాబట్టి, మన భాషలో తెలుగు అంకెలు వ్రాస్తున్నాము . కనీసం మన భాషను గౌరవించాలి . ఒక పక్క అధికార భాషాసంఘం అధ్యక్షులు గట్టిగా అమలు చేయమని చెప్పుతున్నారు . తెలుగుతోబాటు, ఇంగ్లీషు అంకెలు వ్రాస్తున్నాము .

(ఇంటరప్షన్స్ )

డా . ఎం .వి . మైసూరారెడ్డి : తెలుగు భాషమీద వుంది కాదు అనడం లేదు . మంత్రిగారిని నేను ఇచ్చిన ఒక బస్సు నెంబరు తెలుగు అంకెలను చదివి వినిపించాలని అడిగాను . అంతేగాని తెలుగు భాషమీద అభిమానం లేదు – వ్రాయవద్దు అని చెప్పడం లేదు . చదివి వినిపిస్తే బాగుంటుంది . లేదా తెలుగు పండితుణ్ణి పెట్టి నేర్చుకోవాలి .

శ్రీ బి.వి . మోహన్ రెడ్డి : మీకే వదిలి పెడుతున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : పొద్దున లేస్తే, మనం తెలుగు, తెలుగు ప్రైడ్ అని మాట్లాడుకుంటూ, ఈరోజు తెలుగు గురించి వచ్చినప్పుడు ఇట్లా మాట్లాడడం సరైంది కాదు . కావాలంటే, నేను ఒకటి నుంచి 10 వరకు తెలుగు అంకెలు వ్రాస్తాను . శ్రీ చిన్నారెడ్డిగారు ఈరకంగా తెలుగు గురించి, తెలుగు అంకెలు గురించి కించపర్చడం మాత్రం సభలో మాట్లాడడం గౌరవప్రదమైంది కాదు . దయచేసి, అటువంటి విషయాలు ఇక్కడ చర్చించకుండా వుంటె బాగా వుంటుంది .

శ్రీ నోముల నర్సింహయ్య : సంఖ్య చదువుతారా అన్నారు . పెద్ద బాలశిక్ష వుండేది . ముఖ్యమంత్రిగారితోసహా అందరూ చెబుతారు . తెలుగు వ్రాయడం మంచిదే . అంకెలు తెలియచేయాల్సిన అవసరం వుంది . అదే సందర్భంలో మాకు కొంత మంది పెద్దలు చెప్పుతున్నారు . తెలుగు వారి గౌరవాన్ని తమద్వారా అనేక సందర్భాలలో చెప్పాను . తెలుగులో వస్తలేవు – ఆఖరుకు 610 మీద వచ్చిని రిపోర్టు కూడా తెలుగులో లేదని అన్నాను .

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి : డిసెంబరు 31 లోపల తప్పకుండా 14 జిల్లాలలో అమలు చేస్తాను అని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

శ్రీ మండవ వెంకటేశ్వరరావు : తెలుగు అంకెలు కూడా ఇక నుండి స్కూలు ఎడ్యుకేషన్‌లో బోధించడం జరుగుతుంది .

MADAM SPEAKER: Question No. 36(3107) is postponed at the request of the Member. Question No.37(3326) is postponed at the request of the Member.

## నేర నిరోధానికి నగరంలో హై రిజల్యూషన్ కెమేరాల ఏర్పాటు

ప్రశ నెం .38 (3299)

సర్వశ్రీ కె . దయాకర్ రెడ్డి (అమరచింత) , కె. కోటేశ్వరరావు (మధిర) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారా?

ఎ) అ) నేరాలను తనిఖీ చేయడానికి నగరంలోని వివిధ ముఖ్యమైన, సున్నితమైన ప్రదేశాలలో హై రిజల్యూషన్ కెమేరాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్న విషయం నిజమేనా?

బి) ఆ) నగర పోలీసును ఆధునీకీకరించడానికి, దేశంలోనే ఉత్తమ సమాచార పరికరాలను సేకరించేందుకోసం పభుత్వం రూ . 7 కోట్లు సమకూర్చిన విషయం నిజమేనా?

**హోం శాఖ మంత్రి (శ్రీ టి . దేవేందర్ గౌడ్ ) :**

ఎ) అ) అవునండి .

బి) ఆ) అవు నండి . పోలీసు కమీషనరు కార్యాలయ భవనం, పోలీసు స్టేషను భవనాలలో సమాచార సౌకర్యాలు, ఆధునీకీకరణల కోసం సమకూర్చడమయింది .

శ్రీ కె. కోటేశ్వరరావు : అధ్యక్షా, హై రెజల్యూషన్ కెమరాలను సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు . ఇప్పటికే చాలా పాయింట్సు ఐడెంటిఫై చేశారు . ఐడెంటిఫై చేసిన పాయింట్సులో హై రెజల్యూషన్ కెమరాలను ఏర్పాటు చేయడం జరిగిందా? సిటిలో అటువంటివి ఏర్పాటు చేయాలి అంటున్నారు . ఇంపార్టెన్సు ఉన్నచోట , కమిషనరేటు వున్న చోట ఏర్పాటు చేసేటటువంటి ఆలోచనవ వుందా? వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారు? అట్లాగే, 7.00 కోట్ల రూపాయలు కమ్యూనికేషన్ ఆధునీకీకరణకు కమీషనరేటుకు కూడా ఇచ్చామని చెప్పుతున్నారు . దీనిని కూడా త్రూఅవు ట్ స్టేట్ కమ్యూనికేషన్ స్కిల్స్‌కు సంబంధించి మొత్తం పోలీసు డిపార్టుమెంటులో, ఎట్లా చేయబోతున్నారు? అన్ని విషయాలు కూడా వివరంగా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్, హైదరాబాదు సిటిలో హై రెజల్యూషన్ కెమరాలు పెట్టాలని నిర్ణయించడమైనది . వీటికి కావలసిన స్టడి కూడా చేయడం జరిగింది . మొత్తం 76 సెంటర్సులను ఐడెంటిఫై చేయడం జరుగుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను . 76 సెంటర్సులో ఈ కేమేరాస్ పెట్టడం వల్ల ట్రాఫిక్ రెగ్యులేషన్ చేయడానికి, అదేవిధంగా ప్రొసెషన్‌గాని, ఇతర నిర్ణయాలకు సంబంధించిన విషయాలు అన్నిటిని కూడా మానిటరింగు చేయడానికి ఉపయోగపడుతుంది . ఇది ఒక కంట్రోలు రూములో వుంటుంది . చాలా అత్యాధునిక పద్ధతిలో మానిటరింగు చేయడానికి అవకాశం వుంటుందని వీటిని ఐడెంటిఫై చేయడం జరిగింది . ఆది హైదరాబాదు సిటిలో మొదట్లో ఇమ్మిడియేట్‌గా చేయాలని అనుకుంటున్నాము . దాని సక్సెస్‌నుబట్టి, ఇతర చోట్ల పెడతాము . దాని కాస్టు బాగా అవుతుంది . 3 –4 కోట్లు అవుతుంది . ఇనిషియల్‌గా మాడర్నయిజేషన్ గ్రాంటు నుంచి ఇవ్వాలి అనుకుంటున్నాము . వీటివల్ల కమ్యూనికేషన్ సిస్టమ్‌ను ఇంప్రూవ్ చేస్తున్నాము . హైదరాబాదు సిటి మరియు మిగతా స్టేట్ అంతా కమ్యూనికేషన్ ఇంప్రూవ్ చేయడం జరుగుతోంది . కొంత మొబిలిటి ఇచ్చాము .

ఉ. 9.10

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి: అధ్యక్షా, ట్రాఫిక్ రెగ్యులేషన్ కోసం మాడర్నైజేషన్ మెథడ్స్ ప్రభుత్వం ఆలోచిస్తోంది. చాలా మంచి కార్యక్రమం చేపడుతున్నారు. అయితే ట్రాఫిక్ కన్‌జెషన్ సిటీలో పెరుగుతోంది కనుక, జంట నగరాలలో ట్రాఫిక్ మూవ్‌మెంట్ పైన ఏదయినా సర్వే చేసి పర్ కిలో మీటర్ స్పీడ్ ఎంత అనేది తెలుసుకున్నారా? ఈ హై రెజల్యూషన్ కెమెరాస్ ట్రాఫిక్ మానిటరింగ్‌కు పెట్టాలనే ఆలోచనలో ఉన్నారు. ట్రాఫిక్ మూవ్‌మెంట్ తెలుసుకోడానికి, ప్రజలకు తెలుపడానికి అభివృద్ధి చెందిన దేశాలలో ఏ రోడ్డు మీద ట్రాఫిక్ కన్‌జెషన్ అయింది అని తెలుసుకునే సౌకర్యం ప్రజలకు ఉంటుంది. అటువంటివి లోకల్ టి.విలను కోఆర్డినేట్ చేసి, ట్రాఫిక్ మూవ్‌మెంట్ ఎట్లా ఉంది, ఏ పాయింట్‌లో, ఏ టైంలో కన్‌జెషన్ ఉంది అనేది ఆ ప్రాంత ప్రజలకు తెలుపడానికి టి.వి నెట్ వర్క్‌తో కోఆర్డినేట్ చేసే ఆలోచన ఉందా? లేకపోతే దయచేసి ఆలోచించండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ కన్‌జెషన్ రోజురోజుకూ పెరుగుతోంది. వాస్తవమే. సుమారు 13 లక్షల వెహికిల్స్ సిటీలో తిరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం అదనంగా 1 లక్ష వెహికిల్స్ యాడ్ అవుతున్నాయి. చాలా ఫాస్ట్‌గా వెహికిల్స్ సిటిలో వస్తున్నాయి. రోడ్స్ వెడల్పు కూడా తక్కువగా ఉండడం వల్ల కూడా ట్రాఫిక్ సమస్య వస్తోంది. సురేష్ రెడ్డిగారు చెప్పారు. కెమేరాలు పెట్టడం, వారు చెప్పినట్లు మానిటరింగ్ చెయ్యడం మాత్రమే కాకుండా రెగ్యులర్‌గా ఏ విధంగా చూడాలి అనే దానికి మా సిబ్బంది స్టడీ చేస్తున్నారు. It requires all these things. రిలయన్స్ వారు fiber optic కేబుల్స్ వేశారు. జూన్, జులై నాటికి

సిటీ మొత్తంలో అవుతుందని అంటున్నారు. దీనికి కాస్ట్ కూడా ఎక్కువగానే ఉంటుంది. We ourselves have requested them to lay such fiber optic cables at free of cost, because they have got a lot of band-width with them. Apart from being in touch with M/s. Reliance Company, we are also negotiating with other parties in this connection. అది వచ్చిన తరువాత తప్పకుండా చేస్తాము. The average vehicular speed in the City of Hyderabad is approximately 22 k.m. p.h.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, my question to the Hon'ble Minister is that regarding modernisation of traffic system in the State as to whether the Government is going to provide CTVs and Cameras at selected important spots and also inside the Police Stations through out the State because in the recent past lock up deaths have been increasing and installation of such intruments would ensure that the people who are arrested and kept in the police cell are not harmed. Also what is the overall policy of the Government regarding monitoring various religious places because one particular religious community is being targetted every time. Only at particular place through video cameras they are monitoring on every Friday. I agree that there might have been certain incidents previously, but that does not mean that every week and at every place the incidents may recur again and again. But, monitoring of one particular religious place through video cameras is leading to unnecessary tensions. I request the Government to kindly re-examine the policy of the Government towards monitoring the religious places through video cameras and other CTVs in various police stations through out the State.

SRI T. DEVENDER GOUD: We have already introduced this system in Nizamabad district and the same facility would also be provided in all the police stations through out the state. But as it has been involved some money, it may take some time. Further, regarding installation of cameras at religious places, we are not particular about it to instal only at one particular place. Already 76 camers at different places are already installed and a note containing the details will be supplied to you, if you require. These camers are also installed at important junctions to monitor various demonstrations and other developments that are being taken-up from time to time.

## అత్యవసర మందులకై పి.హెచ్.సి.లకు నిధుల పెంపు

ప్రశ్న నెం.39 (3603)

శ్రీ యూనిస్ సుల్తాన్ (ఖమ్మం) – గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రాధమిక ఆరోగ్య, వైద్య కేంద్రాలకు అత్యవసర మందుల కోసం సంవత్సరానికి కేవలం రు. 3,600 మాత్రమే సమకూరుస్తున్న మాట వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ మొత్తాన్ని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**అరోగ్య వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( డా. ఎస్. జనార్ధన రెడ్డి)**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

SRI YOUNIS SULTAN: Madam Speaker, I have a specific question to the Hon'ble Minister that how much money has been allotted under emergency fund? Is there no money under emergency fund? I want clear answer from the Government.

DR. N. JANARDHAN REDDY: For purchase of medicines and other important drugs and vaccines, the Government has been providing Rs. 35,000 to 70,000 quarterly to every Primary Health Centre in the State. Sanction of this amount is varied from PHC to PHC. Out of this total amount, 10% of the amount is being kept with the concerned medical officer and the same can be utilised for purchase of emergency drugs as felt necessary by each PHC in the State.

SRI YOUNIS SULTHAN: Rs. 35000 is being allotted every year to the Chintur PHC and Konijerla PHC in my constituency. The Government says that they have allotted money for purchase of various 33 medicines i.e. anti rabbis etc. which are supposed to be stored in the drug store of every PHC in the State. But, out of 33 medicines, 15 to 20 important medicines which are quite useful during emergency period are not at all available in the PHCs. Due to non-availability of such important medicines, the amount which is being sanctioned by the Government to each PHC, is being taken back for not being spent on the medicines. Under such circumstances, what is the use of allotting 10% of the amount? Let the Government think over on this subject and see that the important medicines are made available so that the amount being sanctioned by the Government to every PHC can be incurred properly.

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపురం) : ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో పిచ్చికుక్కలకు, పాము కాటుకు, విష సర్పాల కాటుకు మందులు లేవు. గ్రామీణ ప్రాంతాలలోప్రతి ఒక్కరికి ఎదురయ్యే సమస్య పాము కాటు, పిచ్చి కుక్కకాట్లకు బలి కావడం. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మందులు సప్లయ్ చేసే విషయం ఆలోచిస్తారా?

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) : అధ్యక్షా, పి.హెచ్.సిలలో అరకొరగా మందులు ఇస్తున్నారు. గిరిజన ప్రాంతాలలో మలేరియా వచ్చినా, జర్వం వచ్చినా అక్కడి వారికి ఇబ్బందిగా ఉంది. ఇచ్చే కోటా సంవత్సరానికి మినిమం ఇంత అని ఇస్తున్నారు. దానిని రెట్టింపు చెయ్యాలి. మా వద్ద తాలూకా హెడ్‌క్వార్టర్స్ వెంకటాపురంలో క్లోరిన్‌కు వ్యాక్సిన్ లేదు. కుక్కకాటు,పాము కాటుకు స్టాక్ సరైనంత పెడుతున్నారా, లేదా? ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో చాలా ఎక్కువగా మందుల స్టాక్ పెట్టాలి. పి.హెచ్.సిలలో అవసరమైన మందులు ఉంచడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఇ. తిరుపతి నాయుడు (కనిగిరి) : ప్రకాశం జిల్లాలో కనిగిరి, మార్కాపురం డివిజన్‌లలో పి.హెచ్.సిలలో చాలా వరకూ డాక్టర్స్ లేరు. ఇన్‌ఛార్జ్ డాక్టర్స్ ఉన్నారు. అన్ని పి.హెచ్.సిలలో త్వరలోనే డాక్టర్స్‌ను నియమించే ప్రతిపాదన ఉందా, లేదా?

డా. పి. శంకర రావు (షాద్‌నగర్) : అధ్యక్షా, మంత్రిగారు చెప్పారు. మందుల కోసం ప్రతి సంవత్సరము రు. 35 వేలు, రు. 40 వేల వరకూ కేటాయిస్తున్నాము అన్నారు. ఏ సంవత్సరంలో కేటాయించారు? గత మూడు సంవత్సరాల నుంచి మందుల ధరలు పెరిగాయి. నాలుగు రెట్లు ధరలు పెరిగాయి. ప్రతి పి.హెచ్.సికి 40 వేల వరకూ జనాభా ఉంటుంది. ప్రతి సంవత్సరం కనీసం ఎమర్జెన్సీ కేసులు 1000 వరకూ వస్తాయి. వాటిని మీట్ కావడానికి ఎమర్జెన్సీ ఏం చర్యలు తీసుకుంటున్నారు? ఎమర్జెన్సీలో మందులు తక్షణం కొనాలంటే కాస్ట్ ఎక్కువగా ఉంటుంది. పి.హెచ్.సిలలో రూరల్ ఏరియాస్‌లో ఎమర్జెన్సీలో మందుల కొరత వల్ల చాలా మంది ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి ఉంటుంది. కనుక ఆ అమౌంట్‌ను తక్షణం డబుల్ చెయ్యాలని కోరుతున్నాను. ఏం చర్యలు తీసుకుంటారు?

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ) : పి.హెచ్.సి సెంటర్స్‌లో కుక్క కాటుకు గురి అయినప్పుడు మందులు దొరకడం లేదు. కొన్ని పి.హెచ్.సిలలో డిమాండ్ లేని మెడిసిన్స్ ఎక్కువగా ఉన్నాయి. అక్కడి ప్రజలకు అవసరమయినవి మాత్రం దొరకడం లేదు. పి.హెచ్.సిలలో లేడీ డాక్టర్స్‌చాలా చోట్ల లేరు. అత్యవసరమైన డెలివరీ టైంలో దూర ప్రాంతాలకు పోవలసి వస్తోంది. కనుక పి.హెచ్.సిలలో లేడీ డాక్టర్స్‌ను వెంటనే నియామకం చెయ్యాలని కోరుతున్నాను.

SRI YOUNIS SULTAN: There is not even single Primary Health Centre in my constituency. Madam Speaker, there is not even single Primary Health Centre in my rural constituency and the PHC at Konijerla which is an urban area, has to be shifted to my constituency immediately as the people of my rural costituency are suffering for want of emergency medical needs. It is the primary duty and responsibility of the Government to see that all the necessary emergency medical facilities are provided to the people of the State. The Hon'ble Minister has just now stated that the Government has allotted 10% amount to each PHC, but this 10% amount will not be enough to purchase emergency medicines and other important vaccines as each PHC has got to provide emergency medical care nearly to fifty thousand population and to cater to their emergency medical requirements, the Government has to increase this amount. Otherwise, all the way from rural area, the people cannot afford to come to district hospital for emergency medical purposes.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, గతంలో మెడిసిన్స్‌కు రు. 30 కోట్లు ఉండేది. ప్రస్తుతం రు. 60 కోట్లకు పెంచాము. గతంలో క్వార్టర్లీలో పి.హెచ్.సిలకు రు. 12 వేలు మెడిసిన్స్‌కు వచ్చేది. ఇప్పుడు రు. 35 వేల నుంచి రు. 84 వేల వరకూ ఉంది. గౌరవ సభ్యులకు కావాలంటే వారి వారి జిల్లాలలో ఏ పి.హెచ్.సిలకు ఎంత ఇచ్చారు అన్న సమాచారం ఇస్తాను. కుక్క కాటుకు, పాము కాటుకు వ్యాక్సిన్ లేదని అంటున్నారు. దానిని లోతుగా మానిటర్ చేస్తున్నాము. యాంటీరాబిస్‌ను డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉంచుతున్నారు. డేట్ ఎక్స్‌పైర్ అవుతుంది కనుక అక్కడ ఇండెంట్ ఇస్తే ఎంతయినా ఇస్తారు. లేదనే సమాచారం లేదు. విషం త్రాగిన వారికి, కుక్క కాటుకు మందు ఏరియా హాస్పటల్స్‌లో ఉంటుంది. పి.హెచ్.సిలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాము. రాజయ్యగారు ఏజెన్సీ ప్రాంతాలలో తక్కువ అన్నారు. అది వాస్తవం కాదు. ఆ పి.హెచ్.సిలలో మందులు ఇవ్వడం జరుగుతుంది. ఏ పి.హెచ్.సిలకు ఎంత ఇచ్చామనే సమాచారం గౌరవ సభ్యులకు ఇస్తాను. క్లోరిన్ ట్యాబ్లెట్స్, మలేరియాకు సంబంధించినవి లేవని అన్నారు. ఏ ట్యాబ్లెట్స్ అయినా అందిస్తున్నాము. మార్కాపూర్ డివిజన్‌లో డాక్టర్స్ లేరని అన్నారు. లేకపోతే రిక్రూట్ చేస్తాము. మెడికల్, పేరామెడికల్ కానీ ఎక్కడయినా లేకపోతే భర్తీ చెయ్యడం జరుగుతుంది. శోభానాగిరెడ్డిగారు చెప్పారు. అనవసరమైన మందులు ఉంటాయని, అవసరమయినవి ఉండవని అన్నారు. గౌరవ శాసన సభ్యులు పి.హెచ్.సిల అడ్వయిజరీ కమిటీలకు ఛైర్మన్‌లుగా ఉంటారు. మండలాధ్యక్షులు పి.హెచ్.సిలకు అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు రెవ్యూ చేసి ఏ మందులు అవసరం ఉంటాయో అవి మాత్రం సెంట్రల్ డ్రగ్ నుంచి తెప్పించుకునే వీలు ఉంటుంది. మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, అవసరం లేని మందులు వెనక్కి పంపి, అవసరమైన మందులు ఉంచడానికి చర్య తీసుకుంటాము. లేడీ డాక్టర్స్ గురించి అడిగారు. ఏ పి.హెచ్.సిలలో ఇద్దరు డాక్టర్స్ ఉంటారో, వారిలో ఒకరు కంపల్సరీగా లేడీ డాక్టర్ ఉండేలా చెయ్యాలని ఉంది. రీఆర్గనైజేషన్ చేసేటప్పుడు, క్రొత్త ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ క్రియేట్ చేసేటప్పుడు, 5 సంవత్సరాలు సర్వీస్ దాటిన వారిని బదిలీ చేస్తాము. కనుక అప్పుడు తప్పకుండా ఒక లేడీ డాక్టర్ ఉండేలా ప్రయత్నం చేస్తాము.

శ్రీ అయ్యాజీ వేమా మానేపల్లి (నగరం) : ఈ పి.హెచ్.సిలు ఎంత దారుణంగా ఉన్నాయంటే, సంవత్సరాల తరబడి డాక్టర్స్ లేరు. మంత్రిగారు లేడీ డాక్టర్స్‌ను కూడా ఇస్తామన్నారు. సంతోషం. కనీసం కాంపౌండర్ అయినా, నర్సులయినా ఉండాలి. ఎంత త్వరగా సిబ్బందిని ఏర్పాటు చేస్తే, కనీసం ఆ భవనాలు పాడు కాకుండా అయిన ఉంటాయి. మా పరిధిలో నాలుగు పి.హెచ్.సిలు ఉన్నాయి. డాక్టర్స్ లేరు. కాంపౌండర్స్, నర్సులు అంతంతమాత్రమే. బిల్డింగ్స్ పాడవుతున్నాయి. 8 మంది డాక్టర్లు, 8 మంది సిస్టర్స్ ఉండాలి.

మేడమ్ స్పీకర్ః మెడిసిన్స్ గురించి చెప్పండి.

శ్రీ అయ్యాజీ వేమా మానేపల్లి : ముఖ్యమంత్రిగారు వినాలని కోరుతున్నాను. 8 మంది డాక్టర్లు ఉంటే, ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారు. సీనియర్ నర్స్ ఉంటే డెప్యుటేషన్ మీద పంపారు.

ఉ. 9.20

శ్రీ ఎన్. ఇంద్ర సేనా రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు అడ్వయిజరీ కమిటీలున్నాయి అంటున్నారు. మేము రెజల్యూషన్ వ్రాసి ఇస్తే ఇవి కావాలి అని చెప్పిన తరువాత కూడా చాలా చోట్ల కమిటీలు మందులు ఇవ్వడం లేదు. ఏవి లేవో లిస్ట్ అయినా ఇవ్వండి బయట కొనుక్కుంటారు అంటే ఆ లిస్ట్ ఇవ్వడానికి సిద్ధంగా లేరు. కొని చోట్ల అడ్వయిజరీ కమిటీ మెంబర్స్‌గా ఫలానా వారిని వెయ్యాలి అంటే కలెక్టర్స్ సంవత్సరం, రెండు సంవత్సరాలయినా వారి యాక్సెప్టెన్స్ ఇవ్వడానికి కనీసం ఫైల్ చూడడానికి టైం దొరకడం లేదు. ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అడ్వయిజరీ కమిటీలు ఎన్ని జిల్లాలలో కూర్చుంటున్నాయి? ఎన్ని పి.హెచ్.సిలలో మీట్ అవుతున్నాయి? ఆ సమాచారం ఉందా? దాని ప్రకారం కనీసం మందులయినా ఇస్తున్నారా? ఉదాహరణకు మా వేమా గారిని పిలవకుండా, ఎం.పి.పి అధ్యక్షులు వస్తున్నారు. స్టాట్యుటరీగా వీరిని పిలవాలి. కానీ ఇన్వయిట్ చెయ్యడం లేదు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఏం చర్య తీసుకుంటారు?

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) ః అధ్యక్షా, వైద్య విధాన పరిషత్ క్రింద నియోజకవర్గలలో 30 బెడెడ్ హాస్పటల్ ఉండాలని ప్రతిపాదన ఉంది. మా నియోజక వర్గంలో లేదు. మూడు మండలాలలో ఏదయినా ఒక మండలంలో తప్పకుండా 30 బెడెడ్ హాస్పటల్‌ను మంజూరు చెయ్యాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః గౌరవ సభ్యులు యూనస్ గారు చెప్పారు. ఎమర్జెన్సీలో పాము కాటుకు కానీ, కుక్క కాటుకు కానీ మందులు కొని ఉండవచ్చు. కానీ గవర్నమెంటే సప్లయ్ చేస్తుంది. 10 శాతం పి.హెచ్.సిలలో మెడికల్ ఆఫీసర్స్‌కు అధికారం ఉంది, ఎమర్జెన్సీలో వారు రేటు కాంట్రాక్ట్ ప్రకారం 10 శాతం వరకూ కొనవచ్చు. దానికి ఫెసిలిటీ ఇచ్చాము. ప్రతి సంవత్సరం రు. 16 వేల నుంచి రు. 20, 25 వేల వరకూ మందులు మెడికల్ ఆఫీసర్స్ కొనే అవకాశం ఇచ్చాము. ఏ పి.హెచ్.సికి ఎంత అనే సమాచారం కావాలంటే ఇస్తాను. తిరుపతినాయుడు గారు చెప్పారు 8 మంది డాక్టర్స్‌లో ఇద్దరే ఉన్నారు, మిగతా వారు లేరని. పరిశీస్తాను. ఇంద్రసేనా రెడ్డిగారు మాట్లాడారు. అడ్వయిజరీ కమిటీల గురించి చెప్పారు. పరిశీలించి హాస్పటల్స్‌లో ఉండేలా చేస్తాము. ఏ పి.హెచ్.సిలకు ఎన్ని మందులు అనే దానిపై నిన్ననే మీటింగ్ పెట్టాము. ఏ ప్రాంతంలో ఏ రకమైన రోగాలు వస్తాయి, ఏ ఏ మందులు ఎక్కడ అవైలబుల్‌గా ఉంచాలి అనేది ఉంది. ఆ అవసరాన్ని బట్టి డాక్టర్స్ ఇండెంట్ చేసి నిర్ణయించాలి. దానికి ఒక కమిటీ వేశాము. కమిటీ రిపోర్టు రాగానే లిస్ట్ తయారు చేసి ప్రతి పి.హెచ్.సికి, ఏరియా హాస్పటల్‌కు, డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పటల్‌కు, టీచింగ్ హాస్పటల్‌కు, సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌కు నిర్ణయించి లిస్ట్ తయారు చేస్తాము. వేమా గారు అడ్వయిజరీ కమిటీలో ఛైర్మన్‌గా ఉండవలసినది, ఎం.పి.పి ఉన్నారని ఇంద్రసేనా రెడ్డిగారు చెప్పారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌కు శాసన సభ్యుడు ఛైర్మన్‌గా ఉండాలి. వెంటనే పరిశీలించి మార్పు చేస్తాము.

ఉ. 9.30

అడ్వయిజరీ కమిటీస్ వేసే విషయంలో జీవో యిస్యూ అయింది. రీసెంట్‌గా జీవో యిస్యూ చేశాము. ఈమధ్య కాలంలో మండలాధ్యక్షులుగా ఎన్నిక కాబడిన వారున్నారు. ఎడ్వయిజరీ కమిటీలను మాడిఫై చేయడం జరుగుతుంది.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: వన్ యియర్ అయినా కలెక్టర్స్ యాక్షన్ తీసుకోలేదు. యాక్షన్ తీసుకోని కలెక్టర్స్‌ను ఎందుకు యాక్షన్ తీసుకోలేదో అడుగుతారా?

డా. యన్. జనార్దనరెడ్డి: కలెక్టర్స్‌తో మాట్లాడి త్వరగా చేయిస్తాము. యాక్షన్ తీసుకోని కలెక్టర్స్‌ను అడుగుతాము. సురేఖగారు చెప్పిన 30 బెడెడ్ హాస్పిటల్‌కు సంబంధించి పరిశీలిస్తాము.

మేడమ్ స్పీకర్: ఇప్పుడు ఉదయం గం . 9. 30 ని. లుఅయినందున సింగిల్ సప్లిమెంటరీస్‌కు మాత్రమే పర్మిషన్ యిస్తాను.

## నూలు, నేత పనివారి సంక్షేమం కోసం పథకాలు

ప్రశ్న నం . 40 (3611 )

సర్వశ్రీ కె. కోటేశ్వరరావు, సీతంసెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం) – గౌరవనీయులైన ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కోసం కార్యక్రమాలను చేపట్టడానికి రు. 1,215. 82 కోట్ల మొత్తాన్ని కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన మాట వాస్తవమేనా?
ఆ) అయితే, పైన తెలిపిన కార్యక్రమాలలో స్పిన్నర్లు, నేత కార్మికుల సంక్షేమ పథకాలను కూడా చేర్చడానికి తీసుకున్న చర్యలేమిటి?

**ఖాదీ, గ్రామీణ పరిశ్రమల శాఖా మంత్రి ( శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి)**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. కోటేశ్వరరావు: అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంట్ రు. 1,215.82 కోట్లు ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్‌కు యిస్తున్నట్లు విన్నాము. మంత్రిగారు యిప్పుడు తావులేదని అంటున్నారు. ప్రభుత్వం యిందుకోసం ఏమి ప్రయత్నం చేస్తోంది? ప్రస్తుతం ఈ ప్యాకేజ్‌ను తీసుకురావడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఏమిటి?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, రు. 1,215. 82 కోట్లతో కేంద్రప్రభుత్వం ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కోసం 5 సంవత్సరాల ఒక ప్లాన్ పంపడం జరిగింది. మనకు ఏమీ ఇండికేషన్ లేదు. మనకు ప్రతి సంవత్సరం రు. 7 కోట్లు వస్తుంది. ఈ సంవత్సరం కూడా రు. 7 కోట్ల యిండికేషన్ వచ్చింది. అందులో ఒక కోటి రూపాయలు రిలీజ్ చేశారు. బోర్డు జిల్లాలకు ఆ డబ్బు నుండి ఎలాట్‌మెంట్ చేయడం జరిగింది.

## మహబూబాబాద్ నియోజకవర్గంలో వసతి గృహాల సముదాయాల నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .40 –ఎ ( 3809 పి .)

శ్రీ శ్రీరామభద్రయ్య (మహబూబాబాద్) , శ్రీ డివి బాలవర్థనరావు (గన్నవరం) – సాంఘికసంక్షేమ శాఖామాత్యులు దయచేసి ఈ క్రింది ప్రశ్నకు సమాధానం చెబుతారా?

అ) వసతి గృహ సముదాయముల నిర్మాణ ప్రతిపాదన ఏదయినా వున్నదా?
ఆ) ఉన్నచో, మహబూబాబాద్ నియోజకవర్గ కేంద్రం వద్ద వసతి గృహ సముదాయం నిర్మించు ప్రతిపాదన కలదా?

ఇ) ఉన్నచో, అట్టి సముదాయ నిర్మాణముం ఎప్పటిలోగా చేపట్టబడును?

**సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్)**

అ) లేదండీ.
ఆ, ఇ) ఉత్పన్నము కాదు.

శ్రీ శ్రీరామభద్రయ్య: అధ్యక్షా, దళిత గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థినీ, విద్యార్థుల కొరకు 12 హాస్టల్స్ రెవిన్యూ హెడ్ క్వార్టర్స్‌లో వున్నాయి. ఆ హాస్టల్స్ కనీస వసతులు కూడా లేకుండా ప్రైవేట్ గృహాల్లో నిర్వహింపబడుతున్నాయి. విద్యార్థినీ, విద్యార్థులు రోడ్ల పైన కాలకృత్యాలను తీర్చుకోవలసి వస్తున్నది. ఈ హాస్టల్స్ పరిస్థితిని గురించి గత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కడియం శ్రీహరి గారి దృష్టికి తీసుకువచ్చాము. వారు స్వయంగా మహీపాల్ గ్రామానికి వచ్చి ఆ హాస్టల్స్‌ను సందర్శించి, అక్కడి పరిస్థితులను గమనించి తమ విచారం వ్యక్తం చేయడం జరిగింది. వెంటనే మహీపాల్ గ్రామంలో హాస్టల్స్ సముదాయం నిర్మించుకుంటే బాగుంటుందని వారన్నారు. ఇటీవల అక్కడ ఒక సంఘటన జరిగింది. బాలికల హాస్టల్‌లో కరెంట్ సౌకర్యం లేనందున చీకటి పడకముందే భోజనం చేయాలనే వుద్దేశంతో బాలికలు డాబా పైకి ఎక్కి, భోజనం చేస్తూ వుండగా, ఒక కోతి అక్కడికి రావడం వల్ల పిల్లలు భయపడి క్రిందకు దిగడం కోసం అందరూ ఒకేచోట గుమికూడడం జరిగింది. అందువల్ల అక్కడి గోడ కూలి 30 మంది విద్యార్థినులు క్రింద పడగా, అందులో 16 మంది పరిస్థితి యిప్పటికీ బాగుపడలేదు. వారు చావుబ్రతుకుల మధ్య వున్నారు. దయచేసి అక్కడ హాస్టల్ సముదాయం నిర్మించవలసిందిగా కోరుతున్నాను. ల్యాండ్ యివ్వడానికి కూడా కొందరు ముందుకు వస్తున్నారు. అందువల్ల హాస్టల్ సముదాయం కట్టించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, గౌరవసభ్యుల ఆవేదనను అర్థం చేసుకున్నాము. వారు రిఫర్ చేసింది యస్‌టి బాలికల హాస్టల్ సముదాయం గురించి. మహబూబాబాద్ మండల్ హెడ్‌క్వార్టర్స్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలురకు రెండు, బాలికలకు రెండు, ఆనందనిలయం ఒకటి, మొత్తం ఐదు హాస్టల్స్ పనిచేస్తున్నాయి. సభ్యుల ఆవేదనను గమనించి రాష్ట్ర ప్రభుత్వం సాంఘికసంక్షేమ శాఖకు సంబంధించి సానుకూలంగా పరిశీలిస్తుందని తెలియజేస్తున్నాను.

## సరోజినీదేవి ఆసుపత్రిలోని ఆక్యులోప్లాస్టీ అర్బిటల్ డిసీజ్ స్పెషల్ క్లినిక్ మూసివేత

స్వల్పవ్యవధి ప్రశ్న నెం . 40-బి (3808-ఆర్)

SRI. S.V. MYSOORA REDDY - Will the Minister for Medical and Health be pleased to state:-

a) Whether it is a fact that the Oculoplasty and Orbital Disease Special Clinic in Sarojini Devi Hospital was closed; and
b) if so, the steps taken by the Government to open the Oculoplasty and Orbital Disease special clinic?

**DR. N. JANARDHAN REDDY :**

a) No Sir,
b) Does not arise.

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, నేను వేసిన ప్రశ్న, సరోజినీ దేవి హాస్పిటల్‌లో ఆక్యులోప్లాస్టి, ఆర్బిటల్ డిసీజెస్‌కు సంబంధించి వున్న స్పెషల్ క్లినిక్‌ను మూసివేసిన మాట నిజమా, కాదా అనేది. దానికి ' లేదండీ' అని సమాధానం యిచ్చారు. క్లినిక్ వున్నట్లా, లేనట్లా?

డా. యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, యంయస్ ఆప్తల్మాలజీ అన్నప్పుడు they can correct this squint and other problems. As a doctor, Dr. M.V. Mysoora Reddy, knows it very well. But, I don't know as to why has he posed this question to me?

డా. యం . వి. మైసూరారెడ్డి: నేను అడిగింది ఆక్యులోప్లాస్టి క్లినిక్ వుందా , లేదా అని .

DR. N. JANARDHAN REDDY: They are treating any patient who has got this disease.

డా. యం. వి. మైసూరారెడ్డి: నేను క్లియర్‌గా అడిగాను. క్లినిక్ వుందా, లేదా అని అడిగాను. ఆయన ఆన్సర్, వెనుకా ముందుగా వుంది. వారిని స్ట్రెయిట్ ఆన్సర్ చెప్పమనండి. ఈ క్లినిక్ వుందా, లేదా? వుంటే సంబంధిత స్పెషలిస్ట్స్ వున్నారా, లేదా? మేడమ్, ఆయన, నేను యిద్దరం డాక్టర్స్ కావడం వల్ల మీకు సమస్య వస్తోంది.

DR. N. JANARDHAN REDDY: Clinic is there, they are admitting the patients who are suffering from that disease and they are being treated.

డా. యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, సరోజినీ దేవి ఐ యిన్‌స్టిట్యూట్ రాష్ట్రంలోనే ప్రీమియర్ యిన్‌స్టిట్యూట్. నేషనల్ అండ్ యింటర్‌నేషనల్ స్టాండర్డ్స్‌లో ఈ ప్రీమియర్ యిన్‌స్టిట్యూట్ వుంది. మంత్రిగారు కూడా డాక్టర్ అయినందున ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఆప్తల్మాలజీలో కూడా స్పెషాలిటీస్ వున్నాయి. కార్నియా సర్వీసెస్, స్క్వింట్ మొదలైనవి . ఇందులో కొందరు మాత్రమే స్పెషలైజేషన్ చేసి వుంటారు. క్యాన్సర్‌కు సంబంధించి , కంటికి ఏవయినా దెబ్బలు తగిలినప్పుడు , ట్యూమర్స్,హెరిడిటరీగా జబ్బులు వచ్చినప్పుడు ట్రీట్‌మెంట్ యివ్వడానికి స్పెషలైజేషన్ అవసరం .

ఉ.9.40

మీకు కూడ పంపిస్తాను మంత్రిగారికి చూపించండి. ట్యూమర్స్ వచ్చిన తరువాత ఎట్లా ట్రీట్‌మెంట్ అయి, ఎట్లా నయమవుతుంది ఇందులో వ్రాయబడింది. మీకు పంపిస్తాను. సరోజనీదేవి ఆసుపత్రిలో 1996 వరకు ఆక్లోప్లాస్ట్ సర్జరీలు చేస్తూ వచ్చారు. ఆ తరువాత అక్కడ ఉన్న స్పెషలిస్టులను మార్చివేయడంతో తిరిగి సర్జరీలు జరగడం లేదు. ఈ రోజే ' ఈనాడు ' దినపత్రికలో కూడ '' ప్రభుత్వ శిక్షణ –ప్రయివేట్ ఆర్జన'' అనే శీర్షికతో ఒక వార్త వచ్చింది. పేపర్ కటింగ్ కూడ మీకు పంపిస్తాను. 'స్పెషాలిటీ కేసులు చేసిన వారిలో ఎక్కువ మంది ప్రభుత్వ బోధనాసుపత్రులలో ఉద్యోగం లభించినా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రయివేట్ ప్రాక్టీస్‌పైనే వారు దృష్టి కేంద్రీకరిస్తుండడంతో పేద, మధ్య తరగతి రోగులకు అవసరమైన వైద్య సేవలు లభించడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెరుగైన వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం పెట్టే ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంది ' అని వ్రాయబడింది. అక్కడ క్లినిక్ ఉంది కాని సరోజనీ దేవి ఆసుపత్రిలో పెక్యులియర్ సిట్యూయేషన్ ఉంది. క్లినిక్ ఉందంటున్నారు. అయితే స్పెషలైజేషన్ చేసిన వాళ్లని అక్కడ డాక్టర్‌గా పోస్టు చేస్తే బాగుంటుంది. మంత్రిగారంటున్నారు, ఏ డాక్టర్ అయినా ఆక్లోప్లాస్ట్ సర్జరీ చేయగల్గుతారని. అటువంటప్పుడు అక్కడి డాక్టర్స్ స్పెషలిస్టులకు ఎందుకు రిఫర్ చేస్తున్నారు మేడమ్? అలా రెఫర్ చేస్తూ వ్రాసిన ఓ.పి. చీటీలను మీకు పంపిస్తాను చూడండి. ప్రీమియర్ ఇనిస్టిట్యూట్ అయిన సరోజనీదేవి ఆసుపత్రిలో స్పెషలైజేషన్ చేసిన డాక్టర్స్ యొక్క సేవలను ఉపయోగించి ఆ ఇనిస్టిట్యూట్‌కు పేరు తేవాలి కాని, అక్కడి స్పెషలిస్టులను ఎక్కడెక్కడకో పంపి, మళ్లీ వాళ్ల దగ్గరకే వెళ్లండి అంటూ ఓ.పి. లు వ్రాసినట్లయితే పేద పేషంట్లకు అన్యాయం చేసినట్లువుతుంది.....

మేడమ్ స్పీకర్ : అవి పంపించండి.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి : ఎస్.డి. హాస్పిటల్‌లో చేయకపోవడం వల్ల, చాల మంది ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్‌కు పోవలసి వస్తున్నది. నేను ప్రభుత్వాన్ని ఒకటే ఒక్క క్వశ్చన్ అడుగుతాను – గవర్నమెంట్ హాస్పిటల్స్‌ల్లో సరైన డాక్టర్స్‌ను నియమించకుండా కిల్ చేస్తూ, కార్పోరేట్ సెక్టార్‌ను పెంచి పోషించడమేనా ఈ ప్రభుత్వం యొక్క ధ్యేయం అని ప్రశ్నిస్తున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి : అధ్యక్షా, ఆరు యూనిట్స్‌ల్లో కూడ ఈ యొక్క ఆక్లోప్లాస్ట్ ఆపరేషన్స్ జరుగుతున్నవి. ఈ సంవత్సరం జనవరి నుండి నేటి వరకు 260 మంది పేషెంట్స్‌కు ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. 'ఈనాడు' పేపర్‌లో వచ్చిన వార్తను నేను కూడ చదివాను. కార్డియోలజీ వంటి విభాగంలో స్పెషలైజేషన్ చేసిన వాళ్లు ఎక్కడ బాగా చేస్తే అక్కడికి వెళ్లుతూ ఉంటారు. పేద పేషెంట్లకు డాక్టర్స్ సర్వీసు చేయాలన్న మాట వాస్తవమే. Therefore, recently I have had a meeting with all my Secretaries wherein I have clearly stated that when we are spending lakhs of rupees on them, we have to take an "Undertaking" from them to work atleast for some period initially in the Government Institutions. Therefore, their services will definitely be utilised by the Government. In this connection, we are thinking of coming out with some concrete action plan. అయితే ఇందులో స్పెషలైజేషన్ అంటూ ఏది లేదు. By virtue of their experience, they are now treating the patieints who are suffering from Oculoplasty and Orbital Diseases. ఆక్లోప్లాస్ట్ సర్జరీ చేయడానికి కొంత అనుభవం కావాలి. ఏది ఏమైన గౌరవ సభ్యులు చెప్పిన దానిని పరిశీలించడం జరుగుతుంది.

డా. ఎం.వి.మైసూరారెడ్డి : ఆక్లోప్లాస్ట్ సర్జరీ గురించి జాక్‌రూక్‌మెన్ అనే డాక్టర్ ఒక బుక్ వ్రాశాడు. ఒకవైపున డాక్టర్స్‌ను సెలక్టు చేసి ఖర్చు పెట్టి, ట్రెనింగ్ ఇచ్చి అమెరికాకు పంపించి, తిరిగి వారి సేవల్ని ఉపయోగించుకోనే అవకాశం లేకుండా చేస్తూ, ఇప్పుడు ఏ డాక్టర్ అయినా ఆ సర్జరీ చేయగల్గుతారని మంత్రిగారు చెప్పడం భావ్యం కాదు. ఓ.పి. టికెట్స్ మీకు పంపిస్తాను చూడండి. వాటిని మంత్రిగారికి పంపించండి. ప్రభుత్వ ధనంతో కొన్ని కోర్సుల్లో స్పెషలిస్టులుగా తయారయిన కొంతమంది డాక్టర్స్ పేద ప్రజలకు సేవ చేస్తామంటున్నారు. అటువంటి వారి సేవల్ని ఉపయోగించుకోండి. ప్రీమియర్ ఇన్స్టిట్యూషన్స్‌ను కిల్ చేయకుండి, అవి బాగా ఉండేటట్లు చూడవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

(గౌరవ సభ్యులు కొన్ని పత్రాలను గౌరవ సభాపతికి అందచేశారు )

డా ఎన్. జనార్ధనరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని పరిశీలిస్తాను. ఆక్లోప్లాస్ట్ సర్జరీ విషయంలో ఇంకా మెరుగైన సేవలు అందించడానికి డాక్టర్స్ యొక్క స్కిల్స్‌ను ఉపయోగించుకొనేందుకు గాను అవసరమయితే , న్యూరో సర్జన్స్ యొక్క అడ్వయిజ్‌ను తీసుకుని, వాళ్ల సహకారంతో ఇంకా మెరుగైన సేవలందించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం-1)

## జీరో అవర్

శ్రీమతి కొండా సురేఖ : మేడమ్ స్పీకర్, మూడు రోజుల క్రితం పేపర్లో వచ్చిన వార్త గురించి గౌ.సభ్యులందరికీ తెలుసు. అశోక్‌రెడ్డి అనే ఒక మాజీ నక్సలైట్‌ను అరెస్టు చేసి, ఇంటరాగేషన్ చేసినపుడు, నా భర్త అయిన కొండా మురళీధరరావుకి ఆరు నెలల క్రితం ఒక రివాల్వర్‌ను అమ్మినట్లుగా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అదే ఆశోక్‌రెడ్డి పది రోజుల క్రితం హైదరాబాద్‌లోని

లక్ష్మీ లాడ్జిలో నా భర్తపైన మా జిల్లా తెలుగుదేశం నాయకుల అనుచరులు హత్య చేసేందుకు ప్రయత్నం చేయడానికి ప్లాన్ వేసినట్లుగా ఇంటరాగేషన్‌లో చెప్పినట్లుగా సి.ఐ. గారు మాకు చెప్పడం జరిగింది. వారు ఒక అక్యూజ్డ్ చెప్పిన స్టేట్‌మెంట్ ఆధారంగా ఈ రోజున నా భర్తగారి మీద కేసు నమోదు చేయడం జరిగింది. అదే అక్యూజ్డ్ చెప్పిన విధంగా నా భర్త హత్యాప్రయత్నం చేసిన వారి మీద ఇంతవరకు కేసులు పెట్టకపోవడం చాల బాధాకరమైన విషయం . 1999వ సంవత్సరం డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీసు స్టేషన్ ఏరియాలో రవీందర్ రెడ్డి అనే ఒక మాజీ నక్సలైట్‌ను రెండు రివాల్వర్లు, రెండు లక్షల క్యాష్‌తో పోలీసులు పట్టుకోవడం జరిగింది. అప్పుడు కూడ అతని ఇంటరాగేషన్‌లో మా భర్తగారైన మురళిని హత్య చేయడానికి అయిదు లక్షల రూ.లకు ఒక కంట్రాక్టును మా జిల్లా తెలుగుదేశం నాయకులు కుదుర్చుకున్నట్లుగా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అప్పుడు కూడ అతని మీద ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. అంతేకాకుండా, రఘునాథపల్లి పోలీసు స్టేషన్‌లో 56/2000 అనే నంబరుతో ఒకే కేసు పెట్టడం జరిగింది. అందులో కూడ ఒక వెహికల్‌తో సహా నాలుగు లక్షల రూ.లు మరియు మూడు రివాల్వర్లతో సహా పట్టుకున్నట్లుగా కేసు పెట్టడం జరిగింది. ఆ కేసులో ఎక్యూజ్డ్ 1 గా పల్లెపు నాగేందర్, ఎ-2 గా రాజేంద్ర కుమార్, ఎ-3గా అశోక్‌రెడ్డి, ఎ-4 గా ప్రదీప్‌రావు, ఇతను వరంగల్ జిల్లా నివాసి, మా జిల్లా నాయకులు. మాకు మేన బావమరిది కూడ అవుతాడు. వారు రెడ్‌హ్యాండేడ్‌గా పట్టుబడినప్పటికీ, పల్లెపు నాగేందర్ మీద కేసు పెట్టి, మిగతా ముగ్గురిని వదిలిపెట్టారు. వారంతా అబ్‌స్కాండింగ్ అని చెప్పి ఆ కేసుని క్లోజ్ చేయడం జరిగింది. ఇందులో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ రోజు ఉన్న పోలీసు కమీషనర్ ఎవరయితే నా భర్త మీద కేసు పెట్టారో వారిది రఘునాథపల్లి స్వంత మండలం . ఆ అక్యూజ్డ్ మీద ఎందుకు కేసు పెట్టలేదు అని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఇంత జరిగినా మేము చట్టాన్ని గౌరవించి మేము ఊరుకున్నా, గత మూడు రోజులుగా నా క్వార్టర్స్ చుట్టూ పోలీసుల టాటాసుమోలు, మినీ బస్సులు తిరుగుతూ , స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మమ్మల్ని ఫాలో అవుతూ, నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అయినప్పటికీ నేను ఇంతవరకు సభలో దాని గురించి రేయిజ్ చేయలేదు. కాని నిన్న కాక మొన్న అసెంబ్లీ సమావేశం అయ్యాక బోయిన్‌పల్లిలోని మా తల్లిగారి ఇంటికి వెళ్లి అక్కడి నుండి వరంగల్‌కు వెళ్లడం జరిగింది. ఆ తరువాత బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్ ఎస్.ఐ. రమణ మా అమ్మగారి ఇంటికి వెళ్లి దౌర్జన్యంగా ఎటువంటి సర్చ్ వారెంట్ లేకుండా దాడి చేసి, బీరువాలను తెరిచి, బట్టలన్నీ చిందర వందరగా చేసి, ఇంట్లో ఉన్న ఆడవాళ్లతో మిస్‌బిహేవ్ చేసి, వారిని దుర్భాషలాడటం జరిగింది. అంతేకాకుండా ఈ రోజు తెల్లవారుజామున మూడున్నర గంటల ప్రాంతంలో మా ఫ్యామిలీ ఫ్రెండ్ , మా జిల్లాకు చెందిన ఏ-1 కంట్రాక్టర్ అయిన రాఘవరెడ్డిగారి ఇంటి మీద సి.ఐ. రమేష్, ఎస్.ఐ. రమణ ఎటువంటి సర్చ్ వారంట్ లేకుండా దాడి చేసి, అక్కడ ఉన్న మహిళల పట్ల అస్యభ్యకరంగా ప్రవర్తించి, ఇంటిని సోదా చేసి, ఆ కుటుంబ సభ్యుల్ని ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. ఈ రోజు మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను ఏ రూల్ ప్రకారం ఈ రోజు మా ఇళ్ల మీద దాడులు చేస్తున్నారు సర్చ్ వారంట్ లేకుండా? మహిళల మీద, పిల్లల మీద దాడి చేసే అధికారం వారికి ఎవరు ఇచ్చారు? నా భర్త మీద కేసు ఉన్నట్లయితే నా ఇంటి మీద దాడి చేయండి, నన్ను అరెస్టు చేయండి, ఇంకా కావాలంటే నా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేయండి కాని, నా చుట్టాల్ని, నా ఫ్రెండ్స్‌ను ఇబ్బంది పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజున ఒక అక్యూజ్డ్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా మా మీద కేసు పెడుతున్నారు. అదే అక్యూజ్డ్ గతంలో ఇచ్చిన స్టేట్‌మెంట్స్ ఆధారంగా చేసుకొని ఎందుకు కేసులు పెట్టలేదు, ఎందుకు చర్యలు తీసుకోలేదని మీ ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఈ రోజున కేవలం మమ్మల్ని రాజకీయంగా అణిచివేసేందుకే ఇటువంటి తప్పుడు కేసుల్ని బనాయిస్తూ, కక్ష సాధింపు చర్యలకు పూనుకొంటూ, మా కుటుంబాన్ని, నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు .

ఉ.9.50

దీనికంతటికీ బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. ఇకముందు మా కుటుంబానికి ఎటువంటి హాని జరిగినప్పటికీ పూర్తి బాధ్యత మా జిల్లా అధ్యక్షుడు, విప్ దయాకరరావు గారిదేనని సభాముఖంగా తెలియజేస్తున్నాను. దీని వెనక ముఖ్యమంత్రి గారు కూడా సపోర్టు ఇస్తున్నారేమో. ఎందుకంటే దయాకరరావు గారు అసమ్మతివాదుల్లో ఒకడు కదా. అతనికి సపోర్టు చేసి ఏదో ఒక పద్ధతిలో

కన్విన్సు చేసుకుందామని ఈ విధంగా మచ్చిక చేసుకుంటూ, మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇక ముందు మా కుటుంబ సభ్యులకు గాని, మాకుగాని ఎటువంటి హాని జరిగినా దానికి బాధ్యత వారిదే నని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈరోజు ఆ సిఐ, ఎస్ఐ లను, మా ఇంటి మీద దాడి చేసినవాళ్లను సస్పెండు చేయాలని, దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని సభ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మేడమ్, మీరు మహిళ, నేను మహిళ. ఇలా మహిళల మీద దౌర్జన్యం జరగడం కరెక్టు కాదు. ఒకపక్క మహిళలను ఆదుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ విధంగా మధ్య రాత్రి మగవాళ్లు లేనపుడు మహిళల మీద దాడి చేయడం సమంజసం కాదు. వెంటనే ఆ సిఐ, ఎస్ఐల మీద యాక్షను తీసుకోవాలి. గతంలో ఏవైతే కేసులున్నాయో, వారిని కూడా అరెస్టు చేసి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, it is a Zero Hour mention. Whatever the Member has told, నేను నోట్ చేసుకున్నాను.

( కాంగ్రెసు పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్, ఈ స్పెసిఫిక్ ఇన్సిడెంట్ కి సంబంధించి, జీరో అవర్లో మీరు చాలాసేపు అలవ్ చేశారు. నా వద్ద ఇన్ఫర్మేషను ఉంది. వారికి ఎలాంటి కేసులలో సంబంధాలున్నాయో ఆ వివరాలన్నీ ఉన్నాయి. మీరు టైము ఇవ్వండి. ఇంకో ఫాంలో వస్తే తప్పనిసరిగా చెబుతాను.

మేడమ్ స్పీకర్ :- (కాంగ్రెసు సభ్యుల నుద్దేశించి) కూర్చోండి. మినిస్టరుగారు చెప్పేది వినండి. మీరు కూర్చుంటే ఆయన చెప్పేది చెబుతారు.

(ఈ దశలో శ్రీమతి కొండా సురేఖ స్పీకరు పోడియం వద్దకు వెళ్లారు. )

శ్రీమతి కొండా సురేఖ :- వాళ్ల మీద కేసులు పెట్టండి. ఇది అన్యాయం.

(గౌ.సభ్యులు శ్రీ ఎస్.విజయరామరాజు, శ్రీ కె.ఆర్.సురేష్‌రెడ్డి, డా.పి. శంకరరావు, డా. జి. చిన్నారెడ్డి, శ్రీ ఎన్. నరసింహయ్య లేచి నిలబడ్డారు.)

(అంతరాయం)

మీరు సమాధానం చెప్పేవరకూ నేను కదలను. మమ్మల్ని వేధిస్తున్నారు. మా మీద కేసు పెట్టారు.

( డా.జి. కుతూహలమ్మ, శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి పోడియం వద్దకు వెళ్లారు.)

జవాబు చెప్పించండి. ముప్పైమంది పోలీసులను పెట్టి ఒక లేడీ ఇంటి మీదకుపోతే గవర్నమెంటు ఏం చేస్తోంది?

శ్రీ నోముల నరసింహయ్య :- శాసన సభ్యుల ఇళ్ల మీదనే దాడి చేస్తున్నారు.

శ్రీ ఆర్. శ్రీనివాస్ (మిర్యాలగూడ) ః- ఆడపడుచు నిండు కొలువులో కన్నీరు పెట్టుకుంది. ఒక మహిళా ఎమ్మెల్యేకే ఈ పరిస్థితి వస్తే సామాన్యుడికి ఏ పరిస్థితి వస్తుంది? జవాబు చెప్పించండి.

( పోడియం వద్దకు వెళ్లిన సభ్యులు తిరిగి తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ ః- మేడమ్ స్పీకర్, ఈ విషయంలో ఏం జరిగిందో సభ్యులందరికీ తెలిస్తే మంచిది. జీరో అవర్లో వారు ప్రస్తావించారు. లీడర్సును అడగండి. మీరు డిబేట్‌కి టైము ఇవ్వండి. గవర్నమెంటు వెర్షన్ కూడా రావాలి. ఎందుకు ఈ విధంగా కేసు పెట్టింది మొదలైన వాస్తవాలు ప్రజలకు తెలియాలి. లేకపోతే, ఆమె ఏడవటం, మేమేదో ఇబ్బంది పెడుతున్న ఇంప్రెషన్ ఇవ్వడం మంచిది కాదు. My request to the Hon'ble Speaker is మీరు టైము ఎలాట్ చేయండి. చేస్తే ఫ్యాక్ట్సు మీ ముందు పెడతాము. Let the Government be allowed. మీరు ఒప్పుకుని డిబేట్‌కు అవకాశం ఇస్తే, I prefer a Debate on this specific issue. ఏ విధంగా వారి బ్యాక్‌గ్రౌండు ఉందో, ఎన్ని మర్డర్లు చేశారో, ఎన్ని ఖూనీలు చేశారో, ఎన్ని కిడ్నాప్ కేసులున్నాయో, అన్నీ చెబుతాము డిబేట్ పెట్టండి. గవర్నమెంటు సైడు నుంచి, we are welcoming any Debate on this specific issue.

మేడమ్ స్పీకర్ ః- రాజశేఖరరెడ్డి గారూ, shall we discuss?

శ్రీమతి కొండా సురేఖ ః- కోడెల శివప్రసాదరావు గారి ఇంట్లో బాంబులు పెడితే వారి మీద కేసులుండవు.

శ్రీ నోముల నరసింహయ్య ః- ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తోంది.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట) ః- అధ్యక్షా, నా పేరు తీశారు. వీరి భర్త గురించి నిజస్వరూపం తెలిస్తే ఇక్కడందరూ అసహ్యించుకుంటారు. నేను చెబుతున్నాను.

శ్రీమతి కొండా సురేఖ ః- నీ ఫోను బిల్లులు కట్టేడు నా భర్త. నా భర్త గురించి మాట్లాడే అధికారం నీకు లేదు. నీకు ఇల్లు కూడా కట్టిచ్చారు. ఆ జాగా నీకు ఎక్కడ నించి వచ్చింది? నీకు తినడానికి తిండి లేదు ఆనాడు. ఈ రోజు ఎక్కడ నుంచి వచ్చింది డబ్బు?

శ్రీ ఇ. దయాకరరావు ః- ఆ.... నువ్విప్పించావు.

( అంతరాయం)

అధ్యక్షా, 1982లో ఈమె భర్త పిడబ్ల్యుజిలోను, ఆర్‌ఎస్‌యూ లోనూ తిరిగాడు. ఈయన ఒక ప్రైవేటు బస్సును పేల్చాడు. ఆ డ్రైవరును చంపడానికి ప్రయత్నం చేశాడు. మేడమ్ స్పీకర్,దయచేసి వినండి, నా గురించి చెప్పినపుడు నేను ఓపిగ్గా వినలేదా? వాస్తవాలు అర్థం చేసుకోవాలి.

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః– షార్టు డిస్‌కషను కావాలంటే I will allow you to discuss.

ఉ.10.00

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి (పులివెందల) ః స్పీకర్‌గారూ, ప్రభుత్వం ఈ విషయంపైన చర్చకు సిద్ధం అన్నారు . మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు . We will go ahead. దీనికి టైం, డేటు ఆవ్వండి . తప్పకుండా డిస్కషన్‌కు ఎలౌ చేయండి . Let things come out. Let the world know. Let the people know. In the mean time, అధ్యక్షా, మంత్రిగారిని సెర్చ్ వారంట్ లేకుండా సురేఖగారి ఇంట్లో సెర్చ్ చేయడం ఏమిటి ? ఇది పద్ధతి కాదు, సర్చ్ చేసే విధానం కాదు . మహిళా పోలీసులు లేకుండా ఆమె ఉన్న ఇంట్లో పోవడం సబబా ? ఈ రెండు విషయాలలో తగినచర్య ఖచ్చితంగా తీసుకోమని చెప్పమనండి . టైం, డేటు ఇవ్వండి, డిస్కషన్ పెట్టండి . దాని ప్రకారం డిస్కషన్ ఏర్పాటు చేసుకుందాము . ఎటువంటి ఇబ్బంది లేదు .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, ఎప్పుడైనా ఇటువంటి సమస్య హౌస్‌లో వస్తే మీరు ప్రత్యేకంగా టైం ఇస్తుంటారు . దాని కొరకు గవర్నమెంట్ నుండి స్టేట్‌మెంట్ ఇప్పించడం, చర్చ చేయడం జరుగుతుంది . ఒక ఎంఎల్‌ఏ గా తమ బాధను ఈ హౌస్‌లో చెప్పారు కాబట్టి వాస్తవాలు తెలుసుకోవలసిన అవసరం హౌస్‌కు ఉంది . దాని కొరకు సెపరేట్‌గా జీరో అవర్ తరువాత ఈరోజు టైం కేటాయించండి . ఆ టైంలో ఇటునుండి మాట్లాడిన తరువాత జవాబు చెబుతారా లేక అటువైపు నుండి జవాబు వచ్చిన తరువాత చర్చకు ఇస్తారా ? మీరు నిర్ణయించండి .

:

Sri ASADUDDIN OWAISI: Madam Speaker, our Hyderabad city is facing the biggest social menace in the form of ex-naxalites. If you allow for discussion, we would like to add the issue of Kattula Sammaiah. We would like to know as to how he was given the pass port. What has happened to the investigation? Why the IPS Officer who had called the Task Force Office and released the pseudo naxalite had not been suspended so far? I request the Chair to please come to the rescue of the Lady Member and let the Hon'ble Home Minister react to it.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, గుండాయిజం ఎవరు చేసినా కర్బ్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . ప్రత్యేకించి హోం డిపార్ట్‌మెంట్ దీనికి కారణం అని వారు చెప్పడం, మంత్రిగారి ముందు పరస్పర విరుద్ధమైన రెండు సమస్యలున్నాయి . ఒకటి ఎవరయితే ఎక్యూజ్డ్ ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద గౌరవ సభ్యురాలు మీద, వారి భర్త మీద కేసు నమోదు చేశారో, అదేవిధంగా అదే ఎక్యూజ్డ్ ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద కూడా రియాక్ట్ కావాలి . రాజశేఖర రెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు . ఇల్లు సెర్చ్ చేసేముందు గౌరవ సభ్యురాలి బంధువులు, తల్లిగారి దగ్గర నుండి సెర్చ్ చేసి వయొలేట్ చేస్తే ఎట్లా అవుతుంది ? ఇదంతా చర్చ చేయడంలో తప్పు లేదు .

శ్రీ కె చంద్రశేఖర రావు ః అధ్యక్షా, ఈ విషయంలో పోలీసులు ద్వంద వైఖరి అవలంబిస్తున్నారని సభ్యురాలు సభకు ఆరోపణ చేశారు . చర్చ జరిగితే మంచిదే . వారు ఆవేదన వ్యక్తం చశారు . మిడ్‌నైట్ ఎటాక్స్, హెరాస్‌మెంట్ చేశారు . విట్‌నెస్ ఉంది . ఎక్యూజ్డ్ ఎక్కడకు పోతారు అధ్యక్షా, ఎక్యూజ్డ్ తప్పించుకుని పోలేరు . కాబట్టి దీనిని చర్చకు పెట్టండి . దీనిపై ప్రభుత్వ ఏమిచర్య తీసుకుంటుందో తీసుకోమనండి .

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the issue has been raised in a zero hour. Madam Speaker, I just want to remind you and through you this august House that on 15-11-1998, the Hon'ble Speaker had issued a Bulletin as to how Zero Hour should be governed.

MADAM SPEAKER: Yes. During Zero Hour, one particular Member has to speak. Other Members should not interfere. I know that. All the Members should know it. We have certain Rules and procedures and we have to follow them. But no Member is following.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, you have reiterated the Bulletin on 22-2-2001. According to Point 5 of that Bulletin, no allegation of a defamatory or incriminatory nature shall be permitted during the Zero Hour either with or without prior notice. Now a personal allegation has been raised by one Member not only on the Government but also on other Members. Now the Government's right of a reply is a different matter. That is in your dominion. The Hon'ble Minister has asked for a fair play. Before we condemn anyone, it is a question of fair play. గౌరవసభ్యులందరికీ మాట్లాడే హక్కు ఈ సభలో ఉంది . మంచి చెడ్డలు గ్రహించే వారి అవగాహన శక్తినిబట్టి వారు రిప్రజెంట్ చేస్తారు . ఒక గౌరవసభ్యుడు, ఇంకొక గౌరవసభ్యునిపై ఆరోపణ చేసేప్పుడు మన రూల్స్‌లో కూడా క్లియర్‌గా ఉంది . point of personal explanation ఉంటుంది .Nobody is hung without a say.దీనిని మనమంతా పాటిస్తే, ఇంకొకవైపు జీరో అవర్లో ఏమి లెవనెత్తాలో, ఏమి లేవనెత్త కూడదో అది గ్రహిస్తే we will be able to complete our agenda. Otherwise, we are throwing the House into a pandemonium and we are not able to bring out the problems of the people here. This is my request to the Chair and through the Chair to this august House including the Leader of the Opposition.

శ్రీ ఇ. దయాకర రావు : 1992 లో ...... నామీద వచ్చింది చెబుతున్నాను . నా వైపు నుండి ఆయన నాకు ఎట్లా పరిచయం అయ్యారు అనేది చెప్పాలి కదా మేడమ్ ?

శ్రీ టి దేవేందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారూ, నేను మళ్లీ మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను . మీరు రేపు చర్చకు పెడితే ఫరవాలేదు . ఇప్పుడే అంటే కొంత సమాచారం తెప్పించుకోవాలి . కొంత టైం ఇచ్చి చర్చ పెట్టండి . వారికి కూడా టైం ఇవ్వండి . Otherwise, it will go as a Debate. మా వెర్షన్ వినాలి . అందులో పొరబాటు ఉంటే సరిచేయడానికి అవకాశం ఉంది . దీనిపైన డిబేట్ ఇవ్వండి . ప్రాపర్ టైం ఇవ్వండి . టైం ఇస్తే గవర్నమెంట్‌కు కూడా జవాబు చెప్పడానికి అవకాశం ఉంటుంది . But facts must come out.

MADAM SPEAKER: I will take a decision.

శ్రీ ఇ. దయాకర రావు : మేడమ్ స్పీకర్, 1983 లో ఈ కొండ మురళి అన్న ....

శ్రీమతి కొండా సురేఖ : మేడమ్ మళ్లీ ఆయనను ఎలౌ చేసున్నారా ?

మేడమ్ స్పీకర్ : మీరు ఆయన పేరు మెన్షన్ చేయకుండా ఉంటే చెప్పేవారు కాదు కదా ? మీరు చెప్పేది మీరు చెప్పారు . ఆయనకు కూడా అవకాశం ఇవ్వాలి కదా .

శ్రీ ఇ. దయాకర రావు : మేడమ్ స్పీకర్, 1983 లో ఈ కొండ మురళి అన్న సత్యం నా దగ్గరకు వచ్చారు . మా తమ్ముడు పి . డబ్ల్యు . జి . లో తిరుగుతున్నారు . అతనిని తీసుకుని వచ్చి గవర్నమెంట్‌కు సరెండర్ చేస్తానని అన్నారు .

ఉ.10.10

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ : ( కాంగ్రెస్ సభ్యులను ఉద్దేశించి) మీరు వివరాలలోకి వెళ్లకుండా వుండి వుంటే బాగుండేది. మీరు పర్సనల్ అలిగేషన్స్ చేసారు. What to do? Do you want to stick to the norms or not? You have mentioned his name. Let him say. She has mentioned his name and he wants to say.

డా.జి.చిన్నా రెడ్డి : మేడమ్, మీరు డిస్కషన్‌కు అవకాశం ఇస్తే సరే. లేకపోతే వారికి అవకాశం ఇస్తే, మాకూ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : నా పేరు తీసారు, నాకు అవకాశం ఇవ్వండని వారు అంటున్నారు. కాదని ఎట్లా అంటాము?

డా. జి.చిన్నారెడ్డి : మీరు జీరో అవర్ అంటున్నారు. మరి జీరో అవర్‌లో వారికి మాత్రం అవకాశం ఎట్లా ఇస్తారు?

మేడమ్ స్పీకర్ : నా పర్మిషన్ లేకుండా మీరు ఎట్లా నేమ్ మెన్షన్ చేసారు? జీరో అవర్ ఎట్లా వుండాలి అనే దాని మీద అందరూ కరెక్ట్‌గా వుంటే స్పీకర్‌కు ప్రాబ్లమ్ రానే రాదు.

డా. జి.చిన్నారెడ్డి : దీనిని స్పెషల్ మెన్షన్ క్రింద ట్రీట్ చేయండి.

మేడమ్ స్పీకర్ : ఇప్పటికిప్పుడు వచ్చి స్పెషల్ మెన్షన్‌కు అవకాశం అడుగుతారా?

డా. జి.చిన్నారెడ్డి : జీరో అవర్‌లో వారికి మాత్రం ఎట్లా పర్మిషన్ ఇస్తారు?

మేడమ్ స్పీకర్ : వారి నేమ్ మీరు ఎందుకు మెన్షన్ చేసారు? నేమ్ మెన్షన్ చేయకపోయి వుంటే వారికి అవకాశం వచ్చి వుండేది కాదు కదా? జీరో అవర్‌లో మెన్షన్ చేసే మెంబర్ కాకుండా అదర్ మెంబర్స్ మాట్లాడ కూడదు. మీరు ఇప్పుడు మాట్లాడారా లేదా?

డా. జి.చిన్నారెడ్డి ఆయన మాట్లాడితే మాకూ అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : డిస్కస్ చేద్దామంటే నాకు అభ్యంతరం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : మా గౌరవ సభ్యురాలు దయాకర రావుగారి మీద స్పెసిఫిక్ అలిగేషన్ ఏమీ చేయలేదు.....

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

మేడమ్ స్పీకర్ : రికార్డులు చూడండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఒకవేళ ఏమైనా మాట్లాడదామని అనుకుంటే, ఆమె మాట్లాడిన మాటకు ప్రాపర్‌గా, స్పెసిఫిక్‌గా జవాబు ఇవ్వమని చెప్పండి. కావాలంటే మీరు రికార్డులను చూడండి.

MADAM SPEAKER: Okay. I will verify the record.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : Please verify the record. ఆయన గారి మీద స్పెసిఫిక్ ఎలిగేషన్ ఏమైనా చేసిందా? చేసి వుంటే, ఆ అలిగేషన్‌కు ఆయన జవాబు చెప్పాలనే విషయాన్ని మీరు చెప్పండి, మాకు ఏమీ అభ్యంతరం లేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, you please adjourn the House and verify the records.

శ్రీమతి కొండా సురేఖ : నేను ఏమీ అలిగేషన్ చేయలేదు. అతని వల్ల మా కుటుంబానికి భయం వుంది, గవర్నమెంట్ నుంచి రక్షణ కావాలని చెప్పాను కాని ఈ విషయంలో ఇంకేమీ చెప్పలేదు నేను.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఇ.దయాకర రావు : నాకు కూడా అవకాశం ఇవ్వండి. 1983లో కొండ మురళి గారి అన్న సత్యం గారు నా దగ్గరకు వచ్చి నా తమ్ముడు చెడు తిరుగుళ్లు తిరుగుతున్నాడు, పోలీసులకు అప్పజెప్పాలని నా దగ్గరకు తమ్ముడ్ని తీసుకువచ్చాడు. నేను పోలీసులకు అప్పజెప్పడం జరిగింది. 1982లో కాంగ్రెస్ గవర్నమెంట్ వున్నపుడే అతని మీద బస్సు తగులబెట్టిన కేసు, బాంబులు వేసిన కేసు వున్నాయి. అతని దగ్గర బాంబులు కూడా దొరకడం జరిగింది. అతను పోలీసులకు సరెండర్ కావడం జరిగింది. నేను అప్పటినుండీ సరిగా వుంటానని అతను చెప్పడం జరిగింది. తరువాత అతను తెలుగుదేశం పార్టీలో పనిచేసాడు. పనిచేస్తూ, తన సొంత గ్రామంలో సారా మెషిన్ నడిపిస్తూ వుంటే, అడిషనల్ ఎస్.పి. మాలకొండయ్య గారు డైరక్ట్‌గా పట్టుకుని అరెస్ట్ చేయడం జరిగింది. తెల్లవారిన తరువాత మేము జిల్లా మీటింగ్ పెట్టి పార్టీ నుంచి బహిష్కరించినట్లు స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచ తీవ్ర అంతరాయం)

అతను నాకు ఎట్లా పరిచయమయ్యిందీ నేను చెప్పాలి కాదా? ఆ రోజు నుంచి మేము మా తెలుగుదేశం పార్టీ నుంచి బహిష్కరించడం జరిగింది.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, is he giving statement or personal explanation?

శ్రీ ఇ.దయాకర రావు : అప్పుడు కాంగ్రెస్ పార్టీలో నరసింహారెడ్డిగారి నాయకత్వంలో చేరడం జరిగింది.

(మైకు కనెక్షన్ తొలగించబడింది)

MADAM SPEAKER: I will not allow.

శ్రీ ఇ.దయాకర రావు ః అతను పెద్ద గూండా, రౌడీ.

శ్రీమతి కొండా సురేఖ ః నువ్వే పెద్ద రౌడీవి. మమ్మల్ని అనే అధికారం నీకు లేదు.

మేడమ్ స్పీకర్ ః ఏమిటండీ ఇదంతా? డిస్కషన్‌కు అలౌ చేసినపుడు మీరు అప్పుడు చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః మేడమ్, మేము ఎంతగా ఘోషించినా మీరు మా వైపు చూడరు. మీరు చర్చకు అలౌ చేస్తే మాకు అభ్యంతరం లేదు. ఇప్పుడే మొదలు పెట్టెయ్యండి, మాకేమీ అభ్యంతరం లేదు. ఆమె చేసిన స్పెసిఫిక్ అలిగేషన్ ఏమిటంటే, నా ప్రాణానికి ముప్పు వుంది, మాకు ఏ విధమైన నష్టం జరిగినా, అది దయాకరరావు వల్లనే జరుగుతుందనే విషయాన్ని ఆమె చెబుతూ, ప్రభుత్వాన్ని రక్షణ కోరింది. దయాకరరావు గారు, కావాలంటే నా వల్ల ఏమీ జరగదని క్లారిఫికేషన్ ఇవ్వమనండి. లేకపోతే చరిత్రలోకి పోదామంటే, డిస్కషన్ చేద్దామంటే, ఆయనకు అవకాశం ఇవ్వండి, ఈమెకూ అవకాశం ఇవ్వండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్ గారు, ఇది జీరో అవర్‌లో వచ్చింది. మీరు కూడా చూసారు. సభ్యురాలు కొన్ని విషయాలపైన తమ ఆవేదనను గురించి చెప్పారు, దయాకరరావుగారి పేరు చెప్పారు. ఆయన ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవాలి కాబట్టి ఆ ప్రయత్నంలో వారు వున్నారు. ఓవరాల్ డిబేట్‌లోకి వెళదామనుకుంటే, My request to the Hon'ble Speaker is that tomorrow we can have a discussion because first-hand information has to be obtained. నేను ఫస్ట్‌హాండ్ ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకోవాలి. నా రిక్వస్ట్ కూడా దయాకర రావు గారికి కూడా రేపు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. డిబేట్‌లోకి వెళ్లే అవకాశం లేకపోతే మాత్రం ఆ సభ్యుడికి తప్పనసరిగా ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే అవకాశం ఇవ్వండి. అదర్‌వైజ్ డిబేట్‌లోకి వెళ్లదలచుకుంటే మీరు టైమ్ ఇవ్వండి. ఆ టైమ్‌లో ఇవన్నీ మాట్లాడుకోడానికి అవకాశం ఇవ్వండి. So that, we can resolve this problem. That is my request.

MADAM SPEAKER: I will decide.

శ్రీ ఇ.దయాకర రావు ః నేను ఈమె గురించి, ఈమె భర్త గురించి చెప్పాలి కదా?

మేడమ్ స్పీకర్ ః డిస్కషన్‌కు అలౌ చేసినపుడు చెప్పండి.

శ్రీ ఎన్.ఆంజనేయులు (ఎల్లారెడ్డి) ః డిస్కషన్‌కు అలౌ చేస్తే చేయండి.

SRI ASADUDDIN OWAISI: The Hon'ble Member's life is under threat. Let the Home Minister give a statement.

SRI P. ASHOK GAJAPATHI RAJU: My submission is that an allegation has been made against another Member. The Hon'ble Home Minister, on behalf of the Government, said that whenever you fix time he will give reply. The Government stand is one angle. Now, the rules are clear. When personal allegation is made against a Member then, in fact, that Member has got right to give reply. Here, what has happened? Personal explanation has to be given. An allegation has been made on a Member and the Hon'ble Leader of the Opposition gets up and says and dictates how the Member should reply. This is not democracy. This is not fair play. The allegation - what type it is? If something happens to somebody the Hon'ble Member is personally responsible. It is a very serious allegation. The Hon'ble Member may be allowed to give personal explanation and let the House decide. Mention during Zero-Hour is in the Member's hand. Regarding what the Member says it is her comprehension. She has

raised it fully knowing the implications. In fair play the other Member should be allowed to rebut in whichever way he likes. What the Hon'ble Member is going to say - I do not know. In fair play he should be allowed to give his personal explanation as per the Rules of the Assembly. Please allow him to give his personal explanation. This is my submission to the Chair.

ఉ 10 . 20

డా వై ఎస్ . రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ఎలిగేషన్ ఒక మెంబర్ మీద చేసినప్పుడు ఆ మెంబర్‌కు దానిపైన రిప్లయి చెప్పుకోడానికి అనుమతి ఇవ్వడం అనేది ఆనవాయితీ . తప్పకుండా ఇవ్వాలి . ఎలిగేషన్ చేసినపుడు ఆ సభ్యుడు తిరిగి కౌంటర్ ఎలిగేషన్ చేయాలని చట్టం లేదు . కౌంటర్ ఎలిగేషన్ చేస్తే చర్చకు అవకాశం ఇవ్వండి . చర్చ జరుగుతుంది . ఇందులో స్పెసిఫిక్ ఎలిగేషన్ ఏమిటంటే తన ప్రాణానికి ఆయన వలన ముప్పు ఉందని చెప్పారు . దానికి ముప్పు ఉందా లేదా అనేది చెప్పమనండి . లేదంటే లేదని చెప్పమనండి నాకు అభ్యంతరం లేదు . నావలన ఏ విధమైన ముప్పు మీకు గాని మీ భర్తకు గానీ లేదని చెప్పమనండి . డిస్కషన్‌కు పోతే వారు అవతల నుండి కౌంటర్ ఎలిగేషన్ చేస్తే ఆ తరువాత ఈ మెంబర్‌కు కూడా అవకాశం ఇవ్వండి .

శ్రీ టి దేవేందర్ గౌడ్ ః మేడమ్ స్పీకర్, గవర్నమెంట్ స్టాండ్ చెప్తాను . సభ్యుడికి మీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్‌కు అవకాశం ఇస్తే చెబుతారు . మీరు ఒకవేళ పర్మిషన్ ఇస్తే Let us limit to that extent. తరువాత మీరు డిసైడ్ చేయండి . Government's stand is very clear on this. మాకు వ్యక్తిగతంగా ఎవరిమీద కక్ష తీసుకోవలసిన అవసరం లేదు . వ్యక్తిగతంగా ఎవరి మీద కక్ష కోసం ప్రయత్నం చేయడంలేదు . ఆ మేరకు జరిగిన ఇన్సిడెంట్‌ను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది . అవసరం ఉందని మీరు భావిస్తే తప్పనిసరిగా ప్రభుత్వం ప్రిపేర్ అయి, ఫ్యాక్ట్స్ మీ ముందు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము . ఇద్దరి మధ్య ఉన్న కక్షలలో దూరాలని లేక ఇంకేదో చేయాలనే ఇంటెన్షన్ ప్రభుత్వానికి లేదు . If it is purely a crime we will deal with it. అదేవిధంగా హ్యాండిల్ చేస్తాము తప్ప ఇంకొకవిధంగా కానే కాదు . ఫర్దర్ డీటెయిల్స్ కావాలని కోరుకుంటే ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . దానికి మినిమం ఒక గంట సమయం ఇవ్వండి . At least you give minimum one hour time to me so that I can collect details and information from our Officers and come back to the House.

శ్రీ ఇ దయాకర రావు ః అధ్యక్షా, 1985 వరకు వీరు మాపార్టీలోనే ఉండేది . మేము బహిష్కరించడం జరిగింది . అప్పటినుండి కొండా మురళి గానీ కొండా సురేఖ గానీ మాపార్టీలో లేరు . వారితో పరిచయం కూడా నాకు లేదు . తరువాత కాంగ్రెస్‌పార్టీలో చేర్చుకోవడం జరిగింది . వారు కాంగ్రెస్‌పార్టీకి పోయిన తరువాత టిడిపి వారిని బహిష్కరించింది . ఆ తరువాత నామీద కక్ష పెట్టుకున్నారు . తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచులను చంపించారు కొమురయ్య, వెంకటయ్య, ప్రతాప్ అనే ముగ్గురు టిడిపి సర్పంచులను చంపారు . అప్పుడు కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో ..... వినండి

మేడమ్ స్పీకర్ ః స్పెసిఫిక్‌గా చెప్పండి

శ్రీ ఇ దయాకర రావు ః నా బాధ చెప్పనివ్వండి . ఆయన వ్యక్తిత్వం గురించి చెప్పనివ్వండి . ఆమె భర్తచేసే దౌర్జన్యాలు చెప్పనివ్వండి . ఆమె ఏడ్చినందుకు సభ్యులు బాధపడుతున్నారు . మొత్తం 16 కేసులు, నక్సలైట్లకు తుపాకులు, డబ్బు సప్లయి చేసినందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికే పట్టుబడ్డారు . అప్పుడు నరసింహా రెడ్డి మంత్రిగా వుండి వీళ్లకు సహాయం చేయడం జరిగింది . కేసులు కూడా బుక్ చేశారు . చాలామంది వ్యాపారస్థులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తుంటే కొంతమంది పిటీషన్లు పెట్టుకున్నారు . పిటీషన్లు కూడా ఉన్నాయి . లా అండ్ ఆర్డరు కేసులు హైదరాబాదులో ఉన్నాయి,

వరంగల్ లో వున్నాయి . ఆమె భర్త చేసిన దౌర్జన్యాలు తెలుసుకోవాలని కోరుతున్నాను . రాష్ట్రప్రభుత్వం సమగ్రంగా విచారించాలని గతంలో చెప్పాను . ఇప్పుడు కూడా చెబుతున్నాను . ప్రజలు వీళ్ల గుండాయిజానికి భయపడి ఎవరూ పిటీషన్ పెట్టరు . ఒక నాయకుడి మీద ఆరోపణ చేస్తే మేము పెద్దవాళ్లం అవుతామని, మేము కూడా పెద్దోళ్ల క్రింది నిరూపించుకోడానికి ఈ విధంగా చేస్తున్నారు . వాళ్లకు ఆ విధంగా కలిసి వచ్చింది . తెలుగుదేశం పార్టీతో తగాదా పడ్డ తరువాత కాంగ్రెస్‌పార్టీ టిక్కట్టు ఇచ్చారు . రెండు వందల మెజారిటీతో గెలిచారు . వీరి భర్త సంగెం మండల జడ్‌పిటిసికి కంటెస్ట్ చేశారు . జిల్లాలో వ్యాపారస్థులను బెదిరించి లక్షలు లక్షలు చందాలు వసూలు చేసి ఖర్చు పెట్టారు . ఎన్నివోట్లు వచ్చాయో అడగండి . టిడిపి చేతిలో చిత్తు చిత్తుగా ఓడిపోయారు . నేను ఒకటి కోరుతున్నాను . కొండా మురళి నుండి మాకు ప్రాణరక్షణ కావాలి . మా కార్యకర్తలకు కావాలి . ఆయన ఎంతమందిని చంపారో పోలీసు రికార్డులు చూడండి . ఎంతమందిని బెదిరించారో, నామీద చాలాసార్లు ఎటాక్ చేశారు . చేసే ప్రయత్నం చేశారు . నేను చాలాసార్లు చెప్పాను . కాంగ్రెస్‌పార్టీ నుండి రాజశేఖర రెడ్డిగారిని గుండెమీద చేయివేసుకుని చెప్పమనండి . ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి ఎవరూ భయపడరు . కొండా మురళి, కొండా సురేఖ అంటే భయపడతారు . జిల్లాలో కంట్రాక్టర్లను బెదిరించి, ఎవరూ కంట్రాక్టర్లు కాకుండా చేస్తున్నారు . దౌర్జన్యం చేసి ఆమెభర్త, అశోక్ రెడ్డి కలిసి చాలా కేసులు చేశారు . వరంగల్ జిల్లాలో కాకుండా హైదరాబాదులో కూడా భూ ఆక్రమణ కేసులు చేశారు . అశోక్ రెడ్డితో కలిసి దోపిడీ చేశారు . నా గురించి ఆమె ఆరోపణలు చేసిన విషయం నాకు తెలియను కూడా తెలియదు . పోలీసుల విషయం నాకు తెలియదు . నాకు సంబంధం లేదు . నాకు పత్రికా విలేఖరులు చెబితే తెలుసుకోవడం జరిగింది . గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నపుడే అతని దగ్గర దొంగ పిస్టలు, దొంగబాంబులు దొరికాయి . తెలుగుదేశం పార్టీ కక్ష కట్టి దొంగకేసులు పెట్టింది అని చెప్పారు . మరి కాంగ్రెస్ పార్టీవారు ఎందుకు పట్టుకున్నారు ? కాంగ్రెస్‌పార్టీలో రెండు మర్డర్లు చేసిన చరిత్ర ఉంది . దొంగ తుపాకిలు అమ్ముతుంటే పట్టుకున్నారు . కేసులు బుక్ అయినాయి . భూఆక్రమణ కేసులు బుక్ అయినాయి . ఇంతచేసిన వ్యక్తిని ఈమె వచ్చి మళ్లీ నా భర్త బుద్ధిమంతుడు అని చెబుతోంది . ఈమె భర్త చంపిన కుటుంబాలు నాశనం అయినాయి . బిసి వర్గాల కొమురయ్య భార్య కూలికి వెళుతున్నది . పిల్లలు రోడ్డున పడ్డారు . ప్రతాప గౌడ్ అనే అతని తలకాయ నరికి గ్రామంలో వేలాడదీశాడు . కానీ ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పేవాళ్లు లేరు . గ్రామాలలో ఆయన గురించి తెలుసుకుంటే, ఎంపిటిసికి నామినేషన్ వాళ్లకు వ్యతిరేకంగా వేసే పరిస్థితి లేదు . సర్పంచిగా నామినేషన్ వేసే పరిస్థితి లేదు . అటువంటి వాడిని ఇంద్రుడు, చంద్రుడు అంటూ ఏడిస్తే ఈ సభ అయ్యో పాపం అనే పరిస్థితి వస్తే ఆయన నుంచి మాకు ప్రాణభయం ఉంది . ఎప్పుడు నరుకుతాడో, ఎవరిని చంపుతాడో, కొండా మురళి దౌర్జన్యం జిల్లా ప్రజలను అడిగితే చెబుతారు . నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను, ఆమెభర్త నుండి మాకు రక్షణ కావాలి . ఈ గూండాయిజం తగదు, ఇప్పుడైనా ఆపమని చెప్పండి . సురేఖ, మురళిలను ఇప్పుడైనా ఆపండి . ఎంఎల్ఏ కాకముందు చేశారు . ఎంఎల్ఏ అయిన తరువాత కేసులు బంద్ చేయాలని చెబుతున్నాను .

ఉ.10.30

నాకేదో భూమి ఇప్పించినట్లు, బిల్స్ కట్టినట్లు ఆమె చెపుతున్నారు. ఆ పరిస్థితికి నేను దిగజారలేదు. నేనూ, భూస్వామినే. మా తాతలు భూస్వాములే. మేము, భూములు అమ్ముకొనే బ్రతుకుతున్నాము తప్ప, వారి పైసలు తీసుకొనే పరిస్థితికి దిగజారలేదు. వాళ్లని చూసి నేడు కాంగ్రేస్ కార్యకర్తలు భయపడుతున్నారు. అక్కడ, ఆమె భర్తని అరస్టు చేస్తారని తెలిసి, జిల్లా బంద్‌ని ప్రకటించింది. కాంగ్రేస్ కార్యకర్తలుభయముతో కొద్ది కొద్దిగా బంద్ పాటిస్తున్నారు. నువ్వు చేసే తప్పులకు బంద్ చేస్తే, పార్టీ పరువు పోతుందని జిల్లా కాంగ్రేస్ కమిటి వారు ఆమెతో చెప్పారు. కాంగ్రేస్ కార్యకర్తలు అసహ్యించుకొంటున్నారు. ఈ సమయంలో రాజశేఖరరెడ్డి గారు, కాంగ్రేస్ పార్టీ ఎమ్.ఎల్.ఏ.లు ఇప్పుడు ఎందుకు సపోర్టు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇటువంటి కార్యకర్తలను మీరు పెట్టుకొంటే మీ పార్టీకి పుట్టగతులు ఉండవని తెలియజేస్తున్నాను. ఈ విషయమై ఆలోచించండి. వీరి దౌర్జన్యాలను ఇప్పటికైనా ఆపుచేయించాలని నేను హోం శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఆమె హై కోర్టు నుండి స్టే తెప్పించుకొని గన్‌మెన్‌లను కొనసాగించుకొంటోంది. ఆ గన్‌మెన్‌లను అడ్డు పెట్టుకొని అనేక కార్యక్రమాలు చేస్తున్నది. గత

కాంగ్రేస్ ప్రభుత్వమే, ఆమె భర్తను రౌడీషీటరుగా గుర్తించి, పోలీసు స్టేషన్స్‌లో ఫోటోలు పెట్టింది. అటువంటి వ్యక్తికి కోర్టు స్టే ఆధారంగా గన్‌మెన్‌లను ఇచ్చారు. నాలుగు సంవత్సరాలు గడిచినా, స్టే వెకేట్ చేయించలేక పోయారు. నా ప్రాణానికి రక్షణ కల్పించాల్సినదిగా కోరుతున్నాను. నా వల్ల వారి ప్రాణానికి ముప్పు లేదు. వారిని ఎవరూ చంపరు. దౌర్జన్యాలు చేసే గుండాలు, రౌడిలు వారి వెంట ఉన్నారు. వారి జోలికి ఎవరూ వెళ్లరు. నా ప్రాణానికి, నా కార్యకర్తల ప్రాణానికి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ప్రాణానికి రక్షణ కల్పించాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి కొండా సురేఖ :- మేడమ్ స్పీకర్, పాపం, ఎంతో శ్రమపడి, హోం మంత్రి గారి దగ్గర కూడా లేని సమాచారాన్ని 'విప్ గారు' తీసుకు వచ్చారు. ఆయన మొన్న మంత్రి పదవి కోసం చాలా ప్రయత్నం చేశారు. ఒకవేళ వారికి మంత్రి పదవి ఇచ్చి ఉంటే ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని, ముఖ్యంగా వరంగల్ జిల్లాని వదిలిపెట్టి, మా ఫ్యామిలి వెంటపడేవారు. వారికి ముఖ్యమంత్రిగారు మంత్రి పదవి ఇవ్వనందుకు వారికి కృతజ్ఞత తెలుపుతున్నాను. ఎన్నో కేసుల గురించి చెప్పారు. ఇప్పటి వరకు ఒక్క కేసు కూడా కోర్టులో ప్రూవ్ కాలేదు. వీరు పెట్టిన కేసులు ఉన్నాయి. గతంలో పెట్టిన కేసుల్లో, అరెస్టు చేసిన వారితో చెప్పించి, మళ్లీ ఈ రోజు పెట్టిన కేసులే అవని చెపుతున్నాను. వీటిల్లో నా భర్త లేడు. అక్యూజ్డ్ 2, అక్యూజ్డ్ 3 గా పెట్టారు.

(అంతరాయం )

ఇప్పుడు ఆయనపై పెట్టిన కేసులన్ని తప్పుడు కేసులే అని తెలియజేస్తున్నాను.

SRI K. VIDYADHARA RAO : Madam Speaker, our rules are very clear on this issue. First of all, as per the bulletin, in Zero Hour a Member is not supposed to make an allegation. But somehow, the Chair has given permission for her to speak. In this connection, I will quote Rule-284, which says that there is no discussion permissible on a personal explanation that is taking place.

(Interruptions from Opposition Benches)

Madam Speaker, I do not understand under what rule, she has been given permission to speak. Rule-284, clearly says that there would be no counter explanation, because, the counter explanation again invites an explanation from the other side, which ultimately ends up in a lengthy debate or a discussion. Therefore, tomorrow, when the subject is being discussed, she may be allowed to speak whatever she wants to, and the Government would also respond to that. But, at this juncture, allowing her to present her counter argument is not correct, because our rules are very very clear on this count. Madam, we would like to have your ruling on this. We would like to hear a clear ruling on this issue.

(Inturruptions from Oposition Benches)

Madam, if allegations are being allowed like that by way of personal explanations , it may lead to a lengthy discussion.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు దయాకరరావుగారు మాట్లాడే ముందే మేము చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. మా గౌరవ సభ్యురాలు మాట్లాడుతూ, ఆమె ప్రాణానికి, దయాకరరావు గారివల్ల ముప్పు ఉందని, స్పెసిఫిక్ అలిగేషన్ చేసింది. ఆ మేరకు ఆయన పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇస్తే డిబేట్ అక్కర లేదు. కాని, దయాకర రావు గారు చరిత్రలోకి

వెళితే, మాకు అవకాశం ఇవ్వాలని మేము ముందే చెప్పాము. వారు మాట్లాడడానికి మీరు పూర్తిగా అవకాశం ఇచ్చారు. కాబట్టి, మా సభ్యురాలు మాట్లాడడానికి నూటికి నూరు పాళ్లూ అవకాశం ఇవ్వాలి.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు, అది పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కాదు. PRELUDE దానికి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ క్రింద రూల్ 284 క్రింద దయాకరరావు గారు సమాధానము చెప్పుకొన్నారు. తిరిగి, వారు కోరిన విధానానికి సంబంధం లేదు. డీటేల్స్ అన్ని చెప్పారు. కేసు హిస్టరీ చెప్పారు. కాబట్టి దాని కౌన్టరుగా వారంతా చెప్పడానికి.... under Rule 284, a counter argument was never allowed. Since, the Hon'ble Chair was pleased to agree to allow a discussion on the subject, she can present her case at the time of that discussion. She can very rightfully present her case during that time. Let the Hon'ble Leader of the Opposition may also support her case. But, right now, under Rule-284, a counter explanation can not be allowed. If you allow the Member to make a personal explanation, another Member may also ask the Hon'ble Chair to accord him permission to make his personal explation and the debate will go on like that. Therefore, I would request the Hon'ble Chair to close this discussion.

DR. Y.S. RAJASEKHAR REDDY : Madam, I feel absolutely sorry for the way in which the Rule-284 was interpreted by the Minister. Through you, I would ask him to go through the rule once again. It says that " A Member may with the permission of the Speaker, make a personal explanation, although there is no question before the House, but in this case no debatable matter may be brought forward and no debate shall arise."

మేము స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. ఆమె చేసిన అలిగేషన్స్‌కి స్పెసిఫిక్‌గా రిప్లయి ఇవ్వమన్నాము. ఆమె ప్రాణానికి, ఆమె భర్త ప్రాణానికి అపాయం ఉందంటే, అది లేదని ఆయన చెపితే సరిపోయేది. కానీ please see the last point, which says " no debatable matter may be brought forward and no debate shall arise. " అందుకని, ఇటువంటి పరిస్థితి వస్తుందనే ఉద్దేశ్యముతో, మేము చాలాక్లియర్‌గా రిక్వెస్ట్ చేయడంజరిగింది. వారు(దయాకరరావు) చరిత్రలోకి వెళితే, అలిగేషన్స్‌కి కౌంటర్ అలిగేషన్స్‌కి అవకాశం ఇస్తే, వీరికి (కె.సురేఖ) అవకాశం ఇవ్వాల్సి ఉంటుంది. మాకు అభ్యంతరం లేదు. అటు ప్రక్క అవకాశం ఇచ్చినప్పుడు, మాకు ఫేర్ ప్లేకి ఇవ్వాల్సిన అవసరం ఉంది. Our only request is, the Chair has to allow a fair play.
ఉ.10.40

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Since the Leader of the Opposition has already read Rule-284, I do not want quote it again.

I am referring to Page-412 of Kaul and Shakdhar, which says "when a Member is present in the House at the time, when the allegations are made, he is normally permitted to make a statement, by way of personal explanation. " Then Madam, I would like to draw your attention to page 923, which says " no Member can speak more than once on any motion." Even in Zero Hour, he or she can not do that. Even, if he/she wanted to move a new amendment, it can not be done.

Madam, the idea is that nobody can get a chance for a second time to speak, even if he/she wanted to say something new. Keeping these two points together, there has to be a fair play. She made an allegation that he is endangering her life and in turn, he made an allegation that she is endangering his life. Now, both these allegations are endangering our time. This is the practical problem.

First of all, Zero Hour mention explicitly require a Member not to raise personal allegations. Having exercised it, now , the question of fair play has been raised. It is not only a question of fair play to both the Members, but also to all of us.

మేడమ్ స్పీకర్ :- రూల్సు అన్నీ స్పెసిఫిక్‌గా ఉన్నాయి. వారికి అవకాశం ఇస్తే, మళ్లీ ఆమెకు ఇవ్వాలని అడుగుతున్నారు. షార్ట్ డిస్‌కషను అలవ్ చేస్తాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- రూల్ 284 మీ కళ్ల ముందే ఫ్లోట్ అవుతోంది. నేను స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. నేను చెప్పినదానికి గౌరవ మంత్రి అశోక్‌గజపతి రాజు గారు ఎక్స్‌ప్లనేషను ఇస్తున్నారు, వక్రభాష్యం ఇస్తున్నారు. ఒక సబ్జెక్టు పైన ఆయన రెండవసారి మాట్లాడకూడదని అంటున్నారు. అంటే, నేనేదైనా అడిగితే మళ్లీ క్లారిఫికేషను చెప్పకూడ దంటే, ఒకసారి ఇష్యూ గురించి మాట్లాడి కూర్చున్న తర్వాత రెండవసారి అవకాశం రావడం లేదా? వక్రభాష్యం వద్దు. దయాకరరావు గారికి మీరెందుకిచ్చారు? అదే విధంగా కొండా సురేఖ గారికి నూటికి నూరు పాళ్లూ అవకాశం ఉంది. రూల్ 284 సురేఖ గారికి తప్పనిసరిగా అప్లయి అవుతుంది.

శ్రీ పి. అశోకగజపతి రాజు :- మన రూల్సులో కూడా క్లియరుగా ఉంది. I am quoting Rule-285 (2), which says Except in the exercise of right of reply or as otherwise, provided by these rules no Member, shall speak more than once on any motion except with the permission of the Speaker." This is in the order of speeches and right of reply.

మేడమ్ స్పీకర్ :- రాజశేఖరరెడ్డి గారూ, నేను పర్మిట్ చేయడం జరిగింది. మళ్లీ చెబితే ఎలిగేషను, కౌంటర్ ఎలిగేషను కంటే డిస్‌కషనుకు నేను ఎలవ్ చేస్తాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఆయనకు మీరు పర్మిట్ చేశారు. దానితో మీరు ఆమెను ఎలవ్ చేశారు. ఆమె మాట్లాడుతున్నది. మధ్యలో ఆయనెవరండీ ఇంటరప్ట్ చేయడానికి? మీరు పర్మిషను ఇచ్చారు. ఆ మేరకు ఆమె మాట్లాడుతున్నపుడు ఆయన ఇంటరప్ట్ చేయడం తప్పు. Kindly allow Mrs. Surekha to speak.

మేడమ్ స్పీకర్ :- మీరు చెప్పేది కరక్టే. ఎలిగ్‌షన్సు, కౌంటర్ ఎలిగ్‌షన్సుతో మనకు టైమయిపోతుంది. Ok. I will allow her to speak. నేను టైమిస్తాను. మీరు చెప్పారు, ఆయన చెబుతానంటారు. ఎలాగ? ఇలాగే కంటిన్యూ అవుదామా?

శ్రీమతి కొండా సురేఖ :- మేడమ్ స్పీకర్, ఈరోజు ఎన్నో కేసులు పెట్టడం జరిగిందని చెప్పారు. అందులో ఇంతవరకూ ఒక్క కేసులో కూడా ప్రూవ్ కాలేదు. గతంలో ఇదే అసెంబ్లీలో గొడవ అయినపుడు ఉన్న కేసులన్నీ సిబిసిఐడికి అప్పజెప్పారు. అదే విధంగా నా భర్త జడ్‌పిటిసి గా నిలబడి, చిత్తు చిత్తుగా ఓడిపోయారని చెబుతున్నారు. నా భర్తను ఓడించడానికి వారు రూ.50 లక్షలు ఖర్చు పెట్టారు. అలా ఖర్చుపెట్టి నా భర్తను ఓడించడం జరిగింది. మరి ఆ రూ.50 లక్షలు ఖర్చుపెట్టే కెపాసిటీ వారికి ఎక్కడ నుంచి వచ్చింది? అది కూడా ఈ సభకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. మరి ఈరోజు నాకు ఎవరి దగ్గరాడబ్బులు తీసుకోవాల్సిన గతి, అవసరం లేదంటున్నారు. వారు రాజకీయాల్లోకి రాకముందు వారి ఆస్తి ఎంత ఉందో, మా ఆస్తి ఎంత ఉందో సభ ముందు పెడదాము. అదే ఈరోజు ఆయన ఆస్తి, మా ఆస్తి ఎంత వుందో లెక్కబెడదాము. ఎక్కువ వచ్చిన ఆస్తిని ఆయన వదులుకోవాలి. మరి మేము వదులుకోడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ ఛాలెంజ్ ఫేస్ చేయమని చెప్పండి.

అదే విధంగా ఎమ్ఎల్ఏగా కేవలం రెండు వందల ఓట్లతో గెలిచానని ఆయన చెప్పారు. నా నియోజక వర్గంలో బిజెపి ఎలయన్స్‌తో వారు సీటు యిస్తే, అక్కడ బిజెపి, డిడిపి ఓట్లు మొత్తం కలిపితే మా కాంగ్రెసు ఓట్లతో నేను 600 ఓట్ల మెజారిటీతో గెలవడం జరిగింది. మరి అక్కడ కూడా మేము భయభ్రాంతులను చేసి గెలుపు సాధించడం జరిగిందని వారు చెప్పడం చాలా హాస్యాస్పదం . మా మీద అభిమానంతో ఈ రోజు కూడా ' ధర్నాలు, రాస్తారోకో ' కార్యక్రమాలు ప్రజలు చేస్తూ వుంటే , దానిని

ప్రజలు భయభ్రాంతులతో చేస్తున్నారని చెప్పడం చాలా బాధాకరమైన విషయం . అధికార పార్టీలో వుండి మావల్ల వారికి ప్రాణ భయం వుందని చెపుతున్నారు. మేము ఎన్నో కేసులలో వున్నామని చెపుతున్నారు. మరి వాటిని ఎందుకు ప్రూవ్ చేయలేకపోతున్నారు? అది మీ గవర్నమెంటు అసమర్థతా? లేకపోతే ఇవన్నీ తప్పుడు కేసులా అని , అది చెప్పవలసిన బాధ్యత వారి మీద వుందని తెలియజేస్తున్నాను.

ఇక గన్‌మెన్‌ల గురించి చెపుతున్నారు. ఈ గవర్నమెంట్ రాగానే నా భర్తకు గల గన్‌మెన్‌లను ఏదో పద్ధతిలో విత్ డ్రా చేయించారు. ఆయనను చంపాలనే ఉద్దేశ్యంతోనే మా గన్‌మెన్‌లను క్యాన్సిల్ ఈ ప్రభుత్వం వారు చేశారు. గన్‌మెన్‌ల విషయమై ఈ రోజు మీరు వరంగల్ జిల్లాలో వెరిఫై చేసినట్లయితే ఏ పదవీ లేని అనామకులయిన వారికి కూడా గన్‌మెన్‌లను యిచ్చారన్నది స్పష్టంగా తెలుస్తుంది. ఒక ఎమ్ఎల్ఏ భర్తకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా? ఈ రోజు రూ. లక్షా 60 వేలు, 70 వేలు సంవత్సరానికి పేమెంట్ చేసి గన్‌మెన్‌లను పెట్టుకోవలసిన అవసరం మాకు ఎందుకు వచ్చింది? అలాంటి స్థితిని ఈ ప్రభుత్వం మాకు కల్పించిందని సభ ద్వారా మీ దృష్టికి తెస్తున్నాను.

ఈ రోజు వారి చరిత్ర గూర్చి.., అలా అంటే మీరు మళ్లీ ఎలిగేషన్ , డిబేట్ అంటారు. వారి ఫ్లాష్ బ్యాక్ వరంగల్ జిల్లా ప్రజలందరికీ తెలుసు. డిబేట్‌లో పూర్తిగా వారి చరిత్ర, మా చరిత్ర సభ ముందు ఉంచడానికి నేను సిద్ధంగా వున్నాను. ఆస్తుల విషయంలో మాత్రం వారు కట్టుబడి వుండాలి . ఆస్తులు సభముందు పెట్టవలసిన అవసరం వుందని కూడా నేను మనవి చేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ ఇ. దయాకర రావు :- మేడమ్ స్పీకర్, నాకు రాజకీయాలలోకి రాక ముందు , నా ప్రాపర్టీ ఎంత వుంది, రాజకీయాలలోకి వచ్చిన తరువాత ఎంత వుంది అనే దానిని నేను ఈ అసెంబ్లీ ముందు పెట్టడానికి సిద్ధంగా వున్నాను. అందులో ఏ కొద్దిగా తేడా వున్నా కూడా మీరు తెలుసుకోవచ్చు. వాళ్ల ఆస్తిని కూడా సభ ముందు పెట్టమనండి. ఈ విషయమై నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

★★*

(అంతరాయం )

ఉ. 10.50

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: ఐయామ్ యాబ్సల్యూట్‌లీ సారీ . ఈ విధంగా గవర్నమెంటు విప్ మాట్లాడడంవల్ల హౌస్ స్టాండర్డ్సు తగ్గిపోయాయి. ఇది డిగ్రేడిషన్ ఆఫ్ ఎవ్విరి వన్ ఆఫ్ అజ్. ముఖ్యంగా ఒక మహిళా సభ్యురాలని గురించి ఈ విధంగా మాట్లాడడం అసలు నాకు అయితే అర్థం కావడంలేదు. మై హంబుల్ సబ్‌మిషన్ ప్లీజ్ , అది విత్‌డ్రా చేసుకోమనండి రికార్డ్సు నుంచి తొలగించండి . ఇది ఏదో ఒకటి చేయించాలి, చేయకపోతే మర్యాదగా లేదా, ప్లీజ్.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చెప్పినట్టు దయకరరావు చెప్పినది రికార్డ్సు నుంచి ఎక్స్‌పంజ్ చేయండి. ఇప్పటికే దీని మీద చాలా సమయం అయినది. నేను మిమ్ములను కోరేది అడ్మిట్ చేయండి, మనం శాసన

* Expunged as ordered by the Chair

సభ్యులుగా వుండి మన కుటుంబ సభ్యులు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయడం కరెక్టు కాదు. వాస్తవాలు అన్నీ బయటకు వస్తాయి . వాస్తవాలు తెలుసుకున్న తరువాత ఏ విధంగా యాక్షన్ తీసుకోవాలో తీసుకోవచ్చు ఇంతటితో స్టాప్ చేస్తే మంచిది.

MADAM SPEAKER: I am expunging it from the records.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, నా నియోజకవర్గంలోని హయత్‌నగర్ మండలం, ఎల్.బి.నగర్ మున్సిపాలిటిలో ఆటోనగర్ వున్నది. ఆటోనగర్లో గత 10, 15 సంవత్సరాలనుంచి హైద్రాబాదులో ఉన్నటువంటి చెత్తను తీసుకొచ్చి అక్కడ వేస్తున్నారు. ఇంతకు ముందు కూడా అనేక సార్లు మాట్లాడడం జరిగింది. ఆటోనగర్‌లో హైద్రాబాదులో ఉన్నటువంటి చెత్తే కాకుండా ముురిగి పోయినటువంటి పదార్థాలు, చచ్చిపోయిన జంతువులను తీసుకురావడం, వాటిని ఉడకబెట్టడం కొవ్వు తీయడం, అదే రకంగా అక్కడ ఉండే జంతువుల నుండి బొక్కలు, డెక్కలు తీయడం, చచ్చిపోయిన వాటి మాంసం కొంత తీసుకొచ్చి అమ్మడం ఇది అంతా కూడా చేస్తున్నారు. ఈ విషయం అనేక సార్లు ఉద్యమం చేపట్టడం జరిగింది. ఇప్పుడు కూడా అన్నీ పార్టీల వాళ్లు కలసి ఇది ఎత్తి వేయాలని చెప్పడం జరిగింది. గత సమావేశంలో నేను క్వొశ్చన్ వేసినప్పుడు మంత్రి ఫరూక్‌గారు ఇక్కడ నుంచి తీసివేసి వేరే దగ్గర షిఫ్టు చేస్తామని చెప్పారు. గంధంగుడా, కార్వాన్ దగ్గర ఇంతకు ముుందు చెత్తను డంపింగ్ చేసే వాళ్లు అక్కడ మానివేసి రోజుకు 400, 500 లారీల చెత్తను ఆటోనగర్‌కు తీసుకొని వస్తున్నారు. ఏ రకంగా వున్నది అంటే మనకు కరెంటు కావాలి ట్రాన్సుఫారం మన దగ్గర వద్దు, పబ్లిక్ ట్యాప్ కావాలి మన ఇంటి ముుందు వద్దు, పబ్లిక్ యూరినల్స్, బోర్‌వెల్సు కావాలి మన ఇంటి ముుందు వద్దు ఆ పరిస్థితి వున్నది. హైద్రాబాదులో ఉన్నటువంటి వారు మంచిగా హైజనిక్ కండిషన్సులో ఉండాలి కాని చెత్త అంతా తీసుకొని వెళ్లి మా ఆటోనగర్‌లో వేయాలి అనేటటువంటి పద్ధతి వున్నది. హైద్రాబాదులో స్థలం లేకపోతే డిఫరెంటు ప్లేసెస్ ఐడింటిఫై చేసి 15, 20 లారిలు ఒక్కొక్క ప్లేస్‌లో వేయవచ్చు కాని మొత్తం చెత్త తీసుకొచ్చి అక్కడ వేయడం, వేయడమే కాకుండా తగలపెట్టి వాతావరణాన్ని పొల్యూట్ చేయడం జరుగుతోంది. ఈ పొల్యూషన్ వల్ల అక్కడ ఉన్నటువంటి కాలేజీలు షిఫ్టు అయిపోతున్నాయి, కాలనీలు షిఫ్టు అయిపోతున్నాయి. ప్రక్కనే ఉన్నటువంటి హరిణవనస్థలిలో వుండేటటువంటి వన్యమృగాలు చనిపోతున్నాయి. మన ప్రభుత్వం ఏ రకమైన చర్య తీసుకోలేదు. ఇంతకుముందే మంత్రిగారు మీటింగ్ పెడతామన్నారు చర్య తీసుకుంటామని హౌస్‌లో హామీ ఇచ్చారు. దానిని ఇంప్లిమెంటు చేయడం లేదు. కాబట్టి వెంటనే ఈయొక్క ఆటోనగర్‌లో ఉండే చెత్తను తొలగించాలి. అక్కడ ఉండేటటువంటి ఆర్ అండ్ బి రోడ్డు, జిల్లా పరిషత్తు రోడ్డు, కబ్జా చేశారు ఆ రోడ్లను క్లియర్ చేయాలని చెప్పి మనవిచేస్తున్నాను. ఇప్పుడు వేసే చెత్తను వెంటనే ఆపుచేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గత సమావేశంలో ఇచ్చిన హామిని ఎందుకు నిలబెట్టుకోలేదు, కనీసం ఇప్పుడైనా చెత్త వేయడం ఆపుచేస్తారా లేదా, మంత్రిగారిని పర్సనల్‌గా తీసుకొనివెళ్లి చూపెట్టాను, వారు ఆ చెత్త దగ్గరకు పోలేక, వారితో వచ్చిన ఐఎఎస్ అధికారులు వామ్టింగ్ చేసినటువంటి సందర్భం ఆయకు గుర్తు వుందా? లేదా? ఒకవేళ గుర్తు వున్నట్లయితే ఇప్పుడు ఏరకమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలి, కనీసం ఇప్పటికైనా ఆపుచేయాలి, ఎప్పటిలోపల చేస్తారు చెప్పాలని చెప్పి నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్.ఎం .డి. ఫరూఖ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు చెప్పిన మూడు విషయాలు నోట్ చేసుకోవడం జరిగింది. వారికి సమాచారం కూడా పంపడం జరుగుతుంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, అక్కడ ఉన్న పరిస్థితులు చాలా గంభీరంగా ఉన్నాయి. అక్కడ ఉన్న పశువులు చనిపోతున్నాయి. తెలుగుదేశం పార్టీ, బిజెపి, కాంగ్రెస్ పార్టీ, అందరు కలసి గత వారం రోజులుగా యాజిటేషన్ చేస్తున్నారు. బండ్లుఆపినారు వాళ్ల మీద కేసులు పెట్టారు. మంత్రిగారు విజిట్ చేసిన తరువాత దానికి యాక్షన్ తీసుకోవాలి, లేకపోతే ఎట్లా చెప్పండి.

శ్రీ ఎన్.ఎం .డి. ఫరూఖ్: అధ్యక్షా, వారు జీరో అవర్లో మాట్లాడారు. దానికి రిప్లయి ఉన్నదా? గౌరవ సభ్యులు చాలా సీనియర్ సభ్యులు, ఫ్లోర్ లీడర్గా ఉన్నారు , ఇంకా చెప్పవలసిన అవసరం ఉన్నదా? ఈ అసెంబ్లీ సమావేశాల లోపల రంగారెడ్డి జిల్లా కలెక్టరుతోను, రంగారెడ్డి, హైద్రాబాదు జిల్లాలకు చెందిన మంత్రులతోను ఎం ఎల్ఎలతోను ఒక మీటింగ్ పెడతాను. నేను పర్సనల్గా చూడడం జరిగింది, ఇది అత్యవసరం కాబట్టి అసెంబ్లీ సమావేశాలు అయ్యే లోపల ఒక మీటింగ్ పెడతాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఈ 26 తారీఖను మీటింగ్ పెడతారా? ఊరికే డైలాగులు చెబుతారా?

మేడమ్ స్పీకర్: ఈ సమావేశాలు అయ్యేలోపల మీటింగ్ కాల్ఫర్ చేస్తారు.

శ్రీ ఎన్.ఎం డి .ఫరూక్: అధ్యక్షా, నేను ఏమి డైలాగులు చెప్పడం లేదు, వాస్తవాలు చెబుతున్నాను. నేను ఏమి సినిమా యాక్టర్ను కాదు డైలాగులు చెప్పడానికి

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, ఎప్పుడు మీటింగ్ పెడతారో డేట్ చెప్పమనండి.

శ్రీ ఎన్.ఎం డి.ఫరూక్: అధ్యక్షా, ఈ నెల 27 వ తారీఖను మీటింగ్ పెడతాను.

ఉ.11.00

**SRI ASADUDDIN OWAISI:** Madam Speaker, I have raised this issue through an adjournment motion, but you have disallowed it. The Government has acted in an illegal manner in this particular matter. According Section 14 of the Central Wakf Act, 1995 the Wakf Board is an elected body. Section 13 says that it is an independent corporation. Section 32 of 1995 Act, which was passed in Parliament says that general superintendence, control and administration of all the wakf properties is vested with the Wakf Board. Section 18 of of the Act says that Wakf Board only has the right to form the Committee and the Government cannot impose any Committee on the board.

Recently, i.e., on 22nd December, the Government has issued a G.O., viz., G.O.Ms.No.595, through which the Government has formed a Haj House Development Committee. This is clearly ultra vires Sections, 13, 14 and 18 of the Wakf Act. How can the Government act ultra vires of the Act? When the Government has no power to impose a Committee, in what way the Government can impose a Committee on wakf property? The Razaack Manzil is the wakf property and the Government cannot control it by forming a Committee by way of issuing a G.O. The Government is coming through back door and trying to control the wakf property, which they have no right. I request the Hon'ble Minister to immediately cancel the G.O.Ms.595, dated 23rd December, 2001. When the Government itself violates the Wakf Act, how can it expect other people to follow it? Let the House know it. Let the Minister respond because the Government has committed an illegal act.

**SRI N. MD. FAROOQ**: I will examine it.

**SRI ASADUDDIN OWAISI:** They have formed a Committee, which is ultra vires Section 18 Central Wakf Act. The Wakf Board is empowered to form the Committee. How can the Government form the Committee? It is an illegal act.

**MADAM SPEAKER:** The Minister has noted down. Still if you want to have more information, please come in another form. I will allow you to discuss it.

**SRI ASADUDDIN OWAISI:** The Committee constituted by the Government is going to control the Haj House. How can the Government form a Committee on wakf property? They have no right to form the Committee. Section 18 of the Central Wakf Act is very clear. Under what rule the Government has formed the Committee?

**MADAM SPEAKER:** If you want to discuss it in the House, you come in another form.

**SRI ASADUDDIN OWAISI:** I will abide by your decision but that Committee is trying to control the wakf property. We have an elected body for the wakf board, how can the Government form the Committee for a wakf property?

**MADAM SPEAKER:** You have raised the issue during zero hour. Still if you want to discuss it, come in another form. I will allow you to discuss.

**SRI ASADUDDIN OWAISI:** The Government has no right to form the Committee. Under what rule they have formed the Committee? The Government is trying to occupy the precious property of the Wakf Board. As per the Wakf Act, the wakf property belongs to the wakf board but not to the Government. Let the Government cancel that G.O., because they have violated the provisions of Central Wakf Act.

**MADAM SPEAKER:** Please come in another form, I will allow you to discuss it.

**SRI ASADUDDIN OWAISI:** The property is having crores of rupees value. The Chairman of the Wakf Board belongs to Telugudesam Party, let the Wakf Board form the Committee but the Government cannot form the Committee. How can the Government issue a G.O.? How can the Minister become Chairman?

(Interruptions from Sri K.R.Suresh Reddy)

**MADAM SPEAKER:** How is it possible Mr.Suresh Reddy Garu?

**SRI ASADUDDIN OWAISI:** The Minister himself became the Chairman of the wakf property. It is the Wakf Board, which has the powers to constitute the Committee. You have your own Chairman and you can ask him to form the Committee. How can the Government act high-handedly?

**MADAM SPEAKER:** This is zero hour. How can you expect the Minister to reply because he may not have information.

**SRI ASADUDDIN OWAISI:** Please come to our rescue. I am quoting the sections. Let the Minister stand up and rebut. The Muthavally can control the wakf property but the Minister cannot become Chairman. The property does not belong to Government just because the Government has given some financial assistance.

మేడమ్ స్పీకర్: జీరో అవర్‌లో మెన్షన్ చేశారు, వారు నోట్ చేసుకున్నారు. మీరు దీనిని డిస్కషన్‌కు అన్నట్లు తీసుకుంటే ఎట్లా?

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, సభ్యుడు ఒక ప్రత్యేక చట్టాన్ని వయొలేట్ చేశారని చెప్పటం జరిగింది. కాదని చెప్పమనండి. యాక్ట్ వయొలేట్ చేయలేదన మీకు ఖచ్చితంగా తెలిస్తే వయొలేట్ చేయలేదని చెప్పమనండి.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: నేను నోట్ చేసుకున్నాను. జీరో అవర్ కనుక నేను ఆన్సర్ చెప్పలేను. నేను నోట్ చేసుకున్నాను.

**SRI ASADUDDIN OWAISI:** Madam Speaker, I was expecting the Minister to enlighten us the Wakf Rules. Unfortunately, he seems to be not wellversed with the Wakf Act. Sections 13, 14, 18 and 32 clearly say that it is the Wakf Board, which has the powers to form the Committee on wakf property.

The Razzack Manzil belongs to Wakf Board. The Government has given monetary assistance but this does not change ownership rights. The Government has acted illegally in nominating the Haj House Development Committee. As the Minister has failed to respond properly, my party is staging a walk out in protest.

(The Hon'ble Members belonging to M.I.M. Party staged a walk out)

ఉ 11.10

శ్రీ సున్నం రాజయ్యః మేడమ్ స్పీకర్, నా భద్రాచలం నియోజకవర్గంలో గల రహదార్లు, బ్రిడ్జీలకు సంబంధించిన విషయం ఇది. భద్రాచలం నియోజక వర్గంలో గల తాలిపేరు నది.. . ..

శ్రీ ఎన్.ఎండి.ఫరూఖ్ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఓవైసీగారు మాట్లాడుతూ నాకు వక్ఫ్ బోర్డు రూల్స్ తెలియవని అలిగేషన్ చేశారు. హజ్ హౌస్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు కట్టింది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు చెందిన డబ్బులతో దాన్ని కట్టాం, అక్కడ ఎఫెక్టివ్ మేనేజ్‌మెంటు వుంది. అలాంటపుడు వక్ఫ్ బోర్డుకు నేను వైస్ ఛైర్మన్‌గా వుండడం తప్పా? నాకు రూల్స్ తెలియవంటే ఎలా?

మేడమ్ స్పీకర్ః మీరు చెప్పేదేదో ఓవైసీగారు వున్నప్పుడే చెబితే సరిపోయేది కదా?

శ్రీ సున్నం రాజయ్యః మేడమ్ స్పీకర్, నా భద్రాచలం నియోజకవర్గంలో గల రహదార్లు, బ్రిడ్జీలకు సంబంధించిన విషయం ఇది. ఇక్కడ రహదార్లు చాలా అధ్వాన్నంగా వున్నాయి, బ్రిడ్జీలు లేని పరిస్థితి వుంది. తాలిపేరు నది చెర్ల, వెంకటాపురం, వాజేడు అనే మూడు మండలాలకు ఆటంకంగా వుంది. గత సంవత్సరం జూలై 11 వ తేదీన పటాపురంకు చెందిన 23 మంది ప్రయాణీకులు చనిపోయారు. తరచూ వచ్చే వర్షాలకు, వరదలకు అక్కడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కావున వెంటనే ఈ నదిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మించేలా ఆర్ అండ్ బి డిపార్టుమెంట్‌ను ఆదేశించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా లక్ష్మీపురం రోడ్డుకు సంబంధించి గత రెండు సంవత్సరాల నుంచి ఎటువంటి నిర్మాణ చర్యలు తీసుకోలేదు. దానికి సంబంధించి రూ.6కోట్ల ప్రతిపాదనలు వున్నట్లు మాకు తెలిసింది. వెంటనే టెండర్స్ పిలిచి లక్ష్మీపురం రోడ్డును చేపట్టినట్లయితే మారుమూల ప్రాంతాలలో వుండే గిరిజన ప్రజలకు మేలు జరుగుతుంది. కావున తక్షణమే ఆ పనులు చేపట్టాలని కోరుతున్నాను.

అదేవిధంగా చందాపూర్ టు వి.ఆర్.పురం కు 1992లో బి.టి. రోడ్డు వేశారు. అయితే గత పది సంవత్సరాల నుంచి ఎటువంటి రిపేర్లు, నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఈ రెండు మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున సోకిలేరు – చీకటి వాగు పై హైలెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. అలాగే మన గౌరవ ముఖ్యమంత్రిగారు శబరి బ్రిడ్జికి 1998 డిసెంబరు 20 వ తారీఖున శంఖుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణ చర్యలు చేపట్టలేదు. కాబట్టి దాని పనులు తక్షణమే చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా చెప్పారు, అవన్నీ నాకు తెలుసు. వాటిని మేము అటెండ్ చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, తెలంగాణా ప్రాంతంలో వున్నటువంటి పరిశ్రమలన్నింటినీ కూడా ఒక్కొక్క దాన్నే వరుసగా ప్రభుత్వం మూసి వేస్తున్న విషయం మనకందరికీ తెలుసు . ఆల్విన్ పోయింది, ఎ.పి. స్కూటర్స్ పోయింది, సర్‌సిల్క్

పోయింది, అంతర్గావ్ మిల్లు పోయింది, అజంజాహీ మిల్లు పోయింది. ఈవిధంగా అన్ని పరిశ్రమలు మూత పడుతుంటే కార్మిక వర్గాలు రోడ్డున పడుతున్నాయి. నిరుద్యోగ యువత నిరంతర నిరాశకు గురవుతోంది. ఇక తెలంగాణాలో మిగిలిన ఏకైక ఉద్యోగ, ఆర్థిక వనరు సింగరేణి కాలరీస్ కంపెనీ. 112 సంవత్సరాల చరిత్ర వున్న ఈ సింగరేణి కాలరీస్ గత నాలుగు సంవత్సరాలుగా వరుసగా రూ.960కోట్ల లాభాలతో నడుస్తోంది. అక్కడ తెలంగాణా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు పుష్కలంగా కల్పించే అవకాశం వుంది. అయినప్పటికీ ప్రభుత్వం సింగరేణి కాలరీస్‌ను ప్రైవేటీకరించడానికి ఇటీవల శ్రీకారం చుట్టడం జరిగింది.

తెలంగాణా ప్రాంతానికి చెందిన రైతాంగం, ప్రజలు ఎన్ని రకాలుగా అభ్యంతరాలు తెలియజేసినప్పటికీ మొండి వైఖరితో ప్రభుత్వం ఈ మధ్యనే నిజాం షుగర్ ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టిన విషయం మనకందరికీ తెలుసు . సింగరేణి కాలరీస్‌లో ఉద్యోగులు విఆర్ఎస్ తీసుకుంటే వారి పిల్లలకు ఎప్లాయిమెంటు కార్డులు ఇచ్చారు. ఆవిధంగా విఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగుల పిల్లలకు ఇచ్చిన ఎంప్లాయిమెంటు కార్డులను యాజమాన్యం వారు సీజ్ చేసి గత మూడు సంవత్సరాల నుంచి వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. తెలంగాణా నిరుద్యోగ యువతను ఆదుకోవాలనే చిత్తశుద్ధి నిజంగా ప్రభుత్వానికి వుంటే సింగరేణి కాలరీస్ లో వారికి ఉద్యోగాలు ఇవ్వాలి. తెలంగాణా కొంగు బంగారు ఈ సింగరేణి కాలరీస్ . గత నాలుగు సంవత్సరాల నుంచి ఈ సింగరేణి కాలరీస్ లాభాల్లో నడుస్తోందని ప్రభుత్వ లెక్కలే తెలియజేస్తున్నప్పటికీ, దాన్ని ప్రైవేటీకరించాలని పూనుకోవడమన్నది పూర్తిగా తెలంగాణా ప్రజలకు వ్యతిరేకమైన చర్య . కావున ప్రభుత్వం వెంటనే ఈ సింగరేణి కాలరీస్ కంపెనీని ప్రైవేటీకరించే చర్యలు మానుకోవాలని, అదే విధంగా విఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగుల పిల్లలకు – ఎంప్లాయిమెంటు కార్డులు తీసుకున్న వారికి వెంటనే ఉద్యోగాలు ఇచ్చి వారికి న్యాయం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. పార్థసారథి రెడ్డి (కదిరి) ః అధ్యక్షా, మన ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం హిందువులకు గాని, ముస్లింలకు గాని దేవాలయాలు నిర్మించుకోవడానికి, మసీదులు, ఈద్గాలు కట్టుకోవడానికి, వాటి మరమ్మత్తులకు నిధులు ఇస్తోంది. కాని మైనారిటీస్‌లో భాగమైన క్రిస్టియన్స్‌కు గాని, ఎస్.సి. లకు గాని చర్చీలు నిర్మించుకోవడానికి, వాటి మరమ్మత్తులకు గాని ఎందుకు నిధులు ఇవ్వకూడదు? వీరికి కూడా ఎంత లోపు నిధులు ఇస్తారా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎండి . ఫరూఖ్ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం, దీన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

డా.పి. సుభద్ర (అసీఫాబాద్) ః అధ్యక్షా, ఇది పవర్ మినిస్టర్‌కు సంబంధించిన అంశం . నా అసీఫాబాదు నియోజకవర్గంలో సింగరేణి కాలరీస్‌కు సంబంధించిన పవర్ ప్లాంటు ఒకటి వుంది. దీన్ని 1933లో స్టార్ట్ చేయడం జరిగింది. ఆ తర్వాత 1962లో దీనికి సంబంధించి రెనోవేషన్ కూడా చేయడం జరిగింది. ఈ ప్లాంటులో చాలా మంది ఎక్స్‌పర్ట్స్, కొంతమంది కార్మికులు పని చేస్తున్నారు. ఈ ప్లాంటు ద్వారా రోజుకు 60వేల యూనిట్ల పవర్ ప్రొడక్షన్ జరుగుతోంది. ఇలాంటి పవర్ ప్లాంటును సింగరేణి కాలరీస్ వారు మూసేయాలనే ఉద్దేశ్యంతో వున్నారని , దీనికి సంబంధించిన రిపోర్టులు కూడా సిఎండి గారికి వెళ్లాయని, డైరెక్టర్స్ దీన్ని త్వరలోనే మూసేయాలని చర్చలు చేస్తున్నారని చెప్పి కొంతమంది వర్కర్స్ నన్ను అప్రోచ్ కావడం జరిగింది. ఈ ప్లాంటు ద్వారా కార్మికులకు డొమెస్టిక్ పర్పస్ కోసం, అదే విధంగా మైన్స్ బ్రేక్ డౌన్ అయినపుడు పవర్‌ను సప్లై చేయడం జరుగుతోంది. ఈ ప్లాంటును మూసేస్తే కార్మికులకు, మైన్స్‌కు ఇబ్బంది కలిగే పరిస్థితి వస్తుంది. అలాంటపుడు ఈ ప్లాంటును మూసేయాలనే ఆలోచన ఎందుకు వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. ఈ ప్లాంటుకు కోల్, నీటి సరఫరా

ఉచితంగానే వస్తోంది. ఎక్కువ ఖర్చు చేయనవసరం లేదు. ఈ ప్లాంటుకు సంబంధించి బాయిలర్ ఇన్‌స్పెక్టర్స్ కూడా అభ్యంతరం చెప్పడం లేదు. ఉన్నటువంటి నాలుగు బాయిలర్స్‌లో రెండు మాత్రమే పని చేస్తున్నాయి. ఒక బాయిలర్‌కు ఆల్‌రెడీ ట్యూబ్స్ వచ్చాయి, వాటిని ఫిక్స్ చేస్తే సరిపోతుంది. మరొక దానికి రూ.50లక్షలు ఖర్చు చేస్తే మరో పది సంవత్సరాలు ప్లాంటుకు లైఫ్ వుంటుందని కొంతమంది ఇంజినీర్స్, వర్కర్స్ చెబుతున్నారు. మినిమమ్ ఎమౌంట్ స్పెండ్ చేసినట్లయితే ప్లాంటు ఇంకా పది సంవత్సరాలు పని చేసే అవకాశం వుంటుంది. ఈ ప్లాంటుతోబాటు కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన ప్లాంటుకు మాత్రం రూ.10కోట్లు ఖర్చు పెట్టి బాగు చేసి నడిపిస్తున్నారు.
మ.11.20

అదేవిధంగా ఈ ప్లాంట్‌కు రూ.50 లక్షలు ఖర్చుపెడితే సుమారు 10 సంవత్సరాలు పనిచేసే అవకాశం ఉన్నది. ఇప్పుడు పవర్ ప్రాబ్లం చాలా ఎక్కువగా ఉన్న విషయం మనందరకు తెలుసు. ఈవిధంగా మంచి రన్నింగ్ పొజిషన్‌లో ఉన్న ఈ పవర్ ప్లాంట్ మూసివేయకుండా మినిష్టర్‌గారు సింగరేణి యాజమాన్యంతో సంప్రదించి న్యాయంచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సుభద్రగారు, చంద్రశేఖర్‌గారు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ప్రభుత్వం కార్మికుల విషయంలో నిర్దిష్టమైన విధానంతో ఉందని నేను ఖచ్చితంగా తెలియచేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : రైతులకు అగ్రికల్చురల్ కనక్షన్స్‌కు ఇవ్వటానికి రూ.5547 డి.డి. రూపంలో తీసుకోవటం జరిగింది. కాని వారికి కనెక్షన్స్ ఇవ్వటంలేదు.......

మేడమ్ స్పీకర్: పిటిషన్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

శ్రీ వి. వరద రామారావు (తెర్లాం) : నా నియోజకవర్గంలోని తెర్లాం మండలం, నందపల్లి మరియు కృష్ణపల్లి గ్రామాల్లో గ్యాస్ట్రోఎంట్రైటిస్ వచ్చి 9 మంది చనిపోయారు. తెర్లాం పి.హెచ్.సి.లో మందులు లేవంటున్నారు. జిల్లా అధికారులకు టెలిగ్రామ్ ఇచ్చినప్పటికీ స్పందన లేదు. ఇమ్మీడియెట్‌గా మందులు పంపించి వారిని ఆదుకోవాలి. ఆరుగురు అస్వస్థతకు గురయ్యారు.

మేడమ్ స్పీకర్: పిటిషన్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

శ్రీ ఆర్. శ్రీనివాసు: నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద ఉన్న రైతుల సమస్యకు సంబంధించిన పిటిషన్ ఇది. నీరు ఆలస్యంగా విడుదల చేయటంవల్ల వారు సాగుచేసుకోవటంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మేడమ్ స్పీకర్: పిటిషన్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

శ్రీ సున్నం రాజయ్య: సెంట్రల్ జైలులో ఖైదు చేస్తున్న పి. వెంకటేశ్వర్లు 5 సంవత్సరాల కాలం పూర్తిచేయటం జరిగింది. జనవరికి అతనికి క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ ఈ పిటిషన్ సమర్పిస్తున్నాను.

మేడమ్ స్పీకర్: పిటిషన్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

శ్రీ ఆర్. వెంకటరెడ్డి (సుజతానగర్) : దేవాదాయశాఖామాత్యులు ఈ విషయం వినాలి. ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్‌లో గణేష్ టెంపుల్ ఉన్నది. ఏడాది క్రితం దానిని కట్టడం జరిగింది. ఆ టెంపుల్‌ను ఇప్పుడు లాక్‌చేయటం జరిగింది.

మేడమ్ స్పీకర్: పిటిషన్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

శ్రీ అయ్యాజీ వేమ మానేపల్లి: శ్రీకాకుళం జిల్లా కొరచపాడు హాస్పటల్‌లో బేవరాజు శేఖర్, 12 సంవత్సరాల విద్యార్థి, గిరిజన ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన పిటిషన్ ఇది.

మేడమ్ స్పీకర్: పిటిషన్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

శ్రీ నోముల నర్సింహయ్య: ఎ.పి. ఫుడ్స్ కంపెనీకి సంబంధించిన ఎమ్.డి. లక్షలాది రూపాయల దుర్వినియోగానికి సంబంధించిన పిటిషన్ ఇది.

మేడమ్ స్పీకర్: పిటిషన్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

SRI YOUNIS SULTAN: I have got an order from the High Court. It is a serious matter.

MADAM SPEAKER: Yes, send it.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

డా. జి. చిన్నారెడ్డి: మేడమ్ నావద్ద 25 పిటిషన్స్ ఉన్నాయి. గతంలో చాలా పిటిషన్స్ పంపాను. వాటికి సమాధానం రాలేదు. 15 రోజుల లోపు సమాధానం పంపాలని మీరు గతంలో రూలింగ్ ఇచ్చారు.

మేడమ్ స్పీకర్: మీరు ఇచ్చిన పిటిషన్స్ పిటిషన్స్ కమిటీకి వెళతాయి, ఇక్కడ రిప్లై రాదు. మీరు మీ పిటిషన్స్ పంపించండి.

(మేడమ్ స్పీకర్‌కు పిటిషన్‌ను సమర్పించారు )

MADAM SPEAKER: Now tea break for 10 minutes.

( Then the House adjourned at 11.24 a.m. for tea )

**(The House re-assembled at 11.43 AM)**
**(Sri M.V.Krishna Rao in the Chair)**

CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

A copy in each of the following Notifications declaring M/s Patancheru Enviro Tech Ltd., as an essential service and prohibition of strikes for 6 months in the said plant issued under A.P. Essential Services Maintenance Act, 1971, as required under Section 2(1) of the said Act:

i) G.O.Rt.No.280, Environment, Forests, Science and Technology dt. 21.8.2001.

ii) G.O.Rt.No.281, Environment, Forests, Science and Technology, dt. 21.8.2001.

## ప్రభుత్వ బిల్లు
## 2001, ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేటు ఏయిడెడ్ విద్యా సిబ్బంది (వేతన క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు

SRI MANDAVA VENKATESWARA RAO : I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Aided Educational Staff (Regulation of Pay) (Amendment) Bill, 2001."

CHAIRMAN: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Private Aided Educational Staff (Regulation of Pay) (Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## అత్యవసర ప్రజాప్రాముఖ్యము గల విషయములు

## 1. ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని సిరివెల్ల గ్రామంలో నాగుళ్ల చెరువుకు మరమ్మత్తు గురించి

*SRI K.E.PRABHAKAR: Government have accorded administrative approval for the work of diversion of water to feed the irrigation tank known as Nagula Cheruvu of Sirevella village, Kurnool district. This is proposed to be done by constructing an anicut across local stream near Isukapally village. The original administrative approval given in 1998 amounted to Rs. 38.67 lakhs.

Subsequently, the estimate for this work has been recast in June, 2001. The value of the estimate at current SSRs is Rs. 53.12 lakhs. An extent of 233 acres of land is proposed to be irrigated. The scheme has been posed to NABARD for assistance under RIDF VII on 18.12.2001. The scheme is proposed to be grounded as soon as NABARD sanctions the loan assistance.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డిః అధ్యక్షా, ఇది నా నియోజకవర్గంలోని సైరవెల్ల గ్రామంలో ఉన్నటువంటి ఇసుకపల్లి డైవర్షన్ స్కీమ్ వద్ద నాగుల చెరువు ఉంది. దీని ఆయకట్టు ప్రస్తుతానికి 232 ఎకరాలుంది. వాగు నీటిని చెరువులోకి నింపడానికి 1986లో రు.10లక్షలతో ఎస్టిమేషన్ వేస్తే , 1989లో అదే ఎస్టిమేషన్ రు.15లక్షలకు వేశారు. 1998లో రు.32లక్షలు వేస్తే ఇప్పుడు దానిని రు.52 లక్షలు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. దీని గురించి ఆయకట్టులో 232 ఎకరాలు ఉండవచ్చు. కాని ఆయకట్టు కాకుండా వెయ్యి ఎకరాల పైన రైతులకు ఈ చెరువు ఉపయోగపడుతుంది. ఈ విషయమై ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా ఎస్టిమేషన్సు వేయడం జరుగుతుంది, కాని చర్యలు తీసుకోవడం మాత్రం జరగడం లేదు. గతంలో గోపాలకృష్ణా రెడ్డిగారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పటి నుండి ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాము. గతంలో నీరు-మీరు కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు ఈ గ్రామానికి వచ్చినప్పుడు అక్కడి రైతులు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళతామంటే, మంత్రిగారు ఆ రోజున దీనిని ఆర్ఐడిఎఫ్- 6లో పెట్టాము. ఇది ఒక నెలకు వస్తుందని అన్నారు. వారు చెప్పి ఇప్పటికి సంవత్సరం అయిపోయింది. మరల ఇప్పుడు నాబార్డు ఆర్ఐడిఎఫ్-7 లో పెట్టామంటున్నారు. రాయలసీమలో కొన్ని వేల చెరువులు ఇటువంటివి మైనర్ ఇరిగేషన్ క్రింద ఉన్నాయి. రాయలసీమలో కరువును అరికట్టాలంటే ఈ చెరువులను ఇరిగేషన్‌లో పెంచుకోవడం తప్ప వేరే మార్గం లేదు. ఈ చెరువు ఎప్పటిలోగా శాంక్షన్ చేస్తారు? ఆర్ఐడిఎఫ్-7 సంవత్సరం పడుతుంది, మరల దీని ఎస్టిమేషన్ రు.70లక్షలకు వెళుతుంది తప్ప ఉపయోగం లేదు. కాబట్టి దీనిని ఎప్పటి లోగా చేస్తారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

*శ్రీ కె.ఇ.ప్రభాకర్ః అధ్యక్షా, శాసనసభ్యురాలు చెప్పినట్లుగా 233 ఎకరాలు సాగులోకి వస్తుంది. ఈ చెరువు క్రింద కొత్త ఆయకట్టు స్థిరీకరించడానికి 153 ఎకరాలు తీసుకురావడానికి ఈ ప్రపోజల్సు తెచ్చిన మాట వాస్తవము. 1998లో ఈ ప్రపోజలు మొత్తం తీసుకురావడానికి రు.38.70 లక్షలకు అడ్మినిస్ట్రేషన్ అప్రూవల్ కూడా ఇవ్వడం జరిగింది. అప్పుడు టెక్నికల్ శాంక్షన్ విధానాల వల్ల కొత్త రేట్లతో ఇప్పుడు ఆర్ఐడిఎఫ్-7 కి గాను రు.53లక్షలతో నాబార్డుకు పంపించడం జరిగింది. ఈ సంవత్సరం ఆర్ఐడిఎఫ్-7 ప్రపోజల్ వచ్చిన వెంటనే మూడు సంవత్సరాల లోపల చేయడానికి వీలౌతుంది.

ఉ. 11 . 50

## కాకినాడఓడరేవు ప్రైవేటీకరణ గురించిః

* An Asterisc mark beofe the Name indicates confirmation by Member

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : ఎడిపి ఆర్థిక సహాయంతో 9 .5 మిటర్ల డ్రాఫ్టుతో 20000 నుంచి 30000 డిడబ్ల్యుటి గల షిప్పులను నిర్వహించడానికై ఇతర మౌళిక సదుపాయాలను కల్పించడంతోపాటుగా, మూడు డీప్ వాటర్ పోర్టు బెర్తులను పూర్తి చేయడం జరిగింది . ఎ.బి రుణం యా . 242 కోట్లు, కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా రు . 51 కోట్లు మొత్తం వ్యయం రు . 203 కోట్లు, 1996 నవంబరు నుండి షిప్పింగు కార్యకలాపాలు ప్రారంభించడం జరిగింది .

రుణంతో పూర్తి మౌలిక సదుపాయాలను సమకూర్చని కారణంగా, పోర్టు కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం కోసం రు . 200 కోట్లు తదుపరి పెట్టుబడి కావలసి వుంటుంది . మాస్టర్‌ప్లాను మరో 15 బెర్తుల నిర్మాణానికి ఉద్దేశిస్తున్నది . దీనికి కనీసం రు . 1500 కోట్లు అవసంమవుతుంది . అత్యంత సామర్థం వున్న దృష్ట్యా కాకినాడ పోర్టును ప్రయివేటు రంగంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది .

పోటీ బిడ్డింగును నిర్వహించడం ద్వారా మెసర్స్ ఇంటర్నేషనల్ సీ పోర్ట్స్ లిమిటెడ్ సింగపూరు వారిని ఎంపిక చేయడం జరిగింది . వారితో 19-3-1999 తేదీన ఒప్పందంపై సంతకం చేయడమయిరిది . 1 - 4 - 1999 నుండి వారు పోర్టు పనులను ప్రారంభించారు . కనీసం గ్యారంటి మొత్తాలను లేదా స్థూల రాబడిలో 20 శాతం వాటాను ఏది ఎక్కువ అయితే ఆ మొత్తాన్ని చెల్లించాలని ఇఒప్పందం ఉద్దేశిస్తున్నది . నికర రాబడి సిరిపడినంతగా లేనందున వారు మొదటి సంవత్సరానికి గాను రు . 11 కోట ్ల ఎంజిఎ ను చెలిపంచారు . గత నాలుగు సంవత్సరాలలో డీప్ వాటర్ పోర్టు కార్యకలాపాలకు సంబంధించి కార్గో, రాబడి వివరాలను క్రింది పట్టికలో చూపించడం జరిగింది .

డీప్ వాటర్ పోర్టు నిర్వహణ

| వరుససంఖ్య అంశం | 1998-99 ప్రభుత్వం | 1999 - 2000 కెఎస్‌పిఎల్ | 2000 - 2001 కెఎస్‌పిఎల్ | 2001 - 2002 (15 .12.2001) వరకు |
|---|---|---|---|---|
| 1. లక్షల టన్నులలో కార్గో నిర్వహణ | 11.00 | 15.2 | 18.2 | 16.5 |
| 2. నిర్వహించిన ఓడల సంఖ్య | 131 | 262 | 316 | 401 |
| 3 . నిర్వహణ ఆదాయం (రూ . కోట్లలో ) | 8,42 | 13.2 | 15.3 | 16.0 |

క్రింది కారణాల వల్ల ఓడరేవుల నిర్వహణ నిండి తమ ఆదాయం పెరగలేదని వారు పేంప్కొన్నారు .

1. వారి వేలంపాట, దాని లభ్యతలోపలే వున్నప్పటికీ, రాయితీ ఒప్పందం ద్వారా వ్యవసాయ కార్గొలను నిర్వహించడానికి

వారిని అనుమతింపలేదు .

2 . నేచురల్ గ్యాస్ నుండి పవర్ ప్లాంటుకు విధానం మార్పు వల్ల నాఫ్తా దిగుమతి తగ్గడం .
3 . డ్యూటీల పెరుగుదల వల్ల వంట నూనెల దిగుమతి తగ్గుదల .

అందుచేత, మెస్సర్స్ కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ (కఎస్‌పిఎల్) ఈ క్రింది విధంగా తెలియచేసింది . వారు ఎంజిఎ (కనీస హమీ మొత్తం)ను చెల్లించే స్థితిలో లేమని, మొత్తం ఆదాయంలో 20 శాతాన్ని చెల్లించడానికి అంగీకరించవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించింది . ప్రభుత్వం పై అంశాన్ని మౌలిక సదుపాయాలపై ఏర్పాటు అయిన కేబినెట్ సబ్‌కమిటికి నిర్దేశించింది . కమిటి అనేకసార్లు చర్చలను జరిపింది . కెబినెట్ సబ్ కమిటి సిఫార్సులు అందాల్సి వుంది .

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి ః అధ్యక్షా, గవర్నమెంటు ఇచ్చిన నోట్‌లో it conceals much more than what it reveals. అధ్యక్షా, దీంట్లో చాలాచాలా విషయాలు చెప్పారు . ఒక పెద్ద టేబుల్ ఇచ్చారు . 1998 – 99లో పోర్టు హాండిల్ చేసేటప్పుడు చాలా తక్కువ చేయాల్సింది . 1999 – 2000లో పెరిగింది . 2000లో ఇంకా కొంచె పెరిగింది . తరువాత ఇంకా పెరిగింది . మన గవర్నమెంటు కూడా సపోర్టు చేస్తే బాగా వుంది . నడిపించే ప్రయత్నం జరిగింది . కాని, దాని గురించి ఏమీ చెప్పలేదు ఇక్కడ . మినిమం గ్యారంటి ఎమౌంటు 1999 – 2000 వరకు ఇచ్చారు . 2000 – 2001 కి మినిమమ్ గ్యారంటి మటుకు 16 కోట్లు ఇవ్వాల్సి వుంటె, ముడున్నర కోట్లు ఇచ్చారు . 2001 – 2002 సంవత్సరానికి ఇవ్వాలని నోటులో ఎక్కడా లేదు . కొంత వెనుకబడి పోయే ఆలోచన చేస్తే ఇది గ్లోబల్ కాంపిటెషన్ బిడ్ అన్నారు . శంకర గురుస్వామి అని కాంపిటెంటు ఆఫీసర్ వారిని అసిస్ట్ చేయమంటే , వారు, ఫస్టు ర్యాంకింగు కెపిపి కన్‌స్ట్రక్షన్స్‌కు ఇచ్చారు . రెండవ ర్యాంకింగు ఐఎస్‌పికి ఇచ్చారు . వారు చేసిన ఎసెస్‌మెంటు స్ట్రెంథ్ ఆఫ్ కన్‌సార్టియమ్, ఫైనాన్షియల్ ఏస్పెక్టు, వారి పాస్టు ఎక్స్‌పీరియెన్స్, తరువాత వారు ఫ్యూచర్‌లో నెక్స్టు 20 ఇయర్స్‌లో చేసిన ప్రొజెక్షన్స్ రియలిస్టిక్ ఆర్ నాట్ చూసి ఫస్టు ర్యాంకింగు కెపిపికి, సెకండు ర్యాంకింగు ఐఎస్‌పికి ఇచ్చారు . ఐఎస్‌పిలో ఎల్ అండ్ టి. భాగస్వామి . దానికీ మన ప్రభుత్వానికి వున్న సంబంధాలు చెప్పనవసరం లేదు . మీ వారు ఇచ్చిన ర్యాంకింగు గవర్నమెంటులో ఇక్కడ అధికారంలో వున్న వారికి ఇబ్బంధికరంగా వుందండి . కాబట్టి వారి ఎసెస్‌మెంటుపై మళ్లీ ఒక స్టేట్ టాస్కుఫోర్సును ఏర్పాటు చేశారు . ఇది ముందు లేదు,. అది క్రియేట్ చేయలేదు . వారి పరిధిలోనే లేదు . కొత్తగా క్రియేట్ చేసి దానికి ఈ ప్రభుత్వానికి సంబంధించి అధికారులను అందులో, స్టేట్ టాస్కుఫోర్సులో తీసుకుని ఫస్టు ర్యాంకింగ్ కె పిపి. కి కాకుండా ఐఎస్‌పికి ఇచ్చారు . ఐఎస్‌పి ఇచ్చిన కండిషన్స్ బెటర్ ని సెకండ్ ర్యాంకింగును ఫస్టు ర్యాంకింగ్‌గా, ఫస్టు ర్యాంకింగును సెకండ్ ర్యాంకింగుగా చేశారు . కారణం ఏమి చెప్పారంటె, ఐఎస్‌పి టర్నోవర్ చాలా ఎక్కువగా చూపిస్తున్నది, ఒక 20 సంవత్సరాలలో లెక్క వేసుకుంటె, కెపిపి చేసినదానికంటె ఇంకా ఎక్కువ వస్తుంది అన్నారు . అప్పుడు, ఇక్కడ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఇదే హౌసులో చాలా గట్టిగా మాట్లాడి, 20 శాతం ఐఎస్‌పి ఇస్తున్నది అంటె , కెపిపి 22 శాతం ఇస్తున్నదని, 22 శాతం కంటె ఎక్కువ ఆదాయం వస్తుందని, కనీసం– మినిమం గ్యారంటి ఎమౌంటు అయినా ఏర్పాటు చేయాల్సిందేనని చాలా గట్టిగా కాంగ్రెస్ అడిగితే, మూడు నాలుగు సంవత్సరాలు తరువాత 945 కోట్లు డిసైడ్ చేశారు . ఐఎస్‌పి మొత్తం 18 మాసాల్లో ఈ పోర్టు ఫర్‌దర్ అభివృద్ధి కోసం 288 కోట్లు ఖర్చు పెట్టాలని కండిషన్ వుంది . మళ్లి ఈ ప్రభుత్వం ఏ లెవెల్‌లో గాని, వేవ్ చేసి 200 కోట్లు చాలు అన్నది . ఆ 200 కోట్లు కూడా ఇప్పటికీ ఖర్చు చేయలేదు . 18 మాసాల్లో 288 కోట్లు ఖర్చు పెట్టాల్సింది– ఖర్చు పెట్టాల్సిన దాంట్లో ఇప్పటిదాకా వారు ఖర్చు చేసింది కేవలం 30 కోట్లు మాత్రమే . ఇంతకు ముందు చెప్పినట్లుగా 11 కోట్లు ఇవ్వాల్సి వస్తే, అది కూడా వచ్చింది రెండు వేల సంవత్సరానికి . 16 కోట్లు రావలసి వస్తే మూడున్నర కోట్లు వచ్చింది . ఈ సంవత్సరం ఇంతవరకు ఏమీ రాలేదు . ఇప్పుడు మళ్లీ ఈ ఒరిజినల్‌గా ఐఎస్‌పి కంపెని స్పెసిఫిక్‌గా పర్‌ఫామెన్సు కోసమని సిపిసిఎల్ కు మార్చుకున్నది. It seems they have given a warning to the Government. మీరు మినిమమ్ గ్యారంటి

ఎమౌంటు తీసేయండి, అది పెడితే మాకు బ్యాంకు లోనురాదు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి అప్పులు రావు కాబట్టి, మినిమమ్ గ్యారంటి ఎమౌంటును తీసేయండని అన్నారు . మరొక ఇంపార్టెంటు ఏస్పెక్టు ఏమిటంటె, గవర్నమెంటు ఇచ్చిన నోటు ద్వారా అర్థం అయింది ఏమిటంటె, The concessionaire represented that their income from the port operations was not increasing due to the following facts:

1) They were not allowed to handle the agricultural cargos by the concession agreement although their Bid factored in its availability.
2) Naptha imports reduced due to change of policy to the Natural Gas to the Power Plant.
3) Reduction in imports of edible oils.

అంటె, బిడ్‌లో, క్వొటేషన్‌లో , మాకుఎగ్రికల్చరు కార్గో కూడా కావాలని అడుగుతున్నారు . గవర్నమెంటు చేసుకునే ఎగ్రిమెంటులో ఎగ్రికల్చరు కార్గో ఇన్‌క్లూడ్ చేశారా అంటె, ఎగ్రికల్చరు కార్గోను ఇన్‌క్లూడ్ చేస్తేనే మేము వుంటాము, అది ఇన్‌క్లూడ్ చేయలేదు కాబట్టి మాకు అనుకున్న ఆదాయం రావడం లేదు . ఇప్పుడు తగ్గింది . లేదా ఇంటర్‌నేషనల్ కాజుతో, ఎలక్రిసిటి ప్రాజెక్ట్సు పెడుతున్నారు . అది నాఫ్తా ఇంపోర్టు చేసుకుంటున్నారని అప్పుడు అనుకున్నాము . ఇప్పుడు నాఫ్తా ఇంపోర్టు చేసుకోవడం లేదు . కాబట్టి కాకినాడ పోర్టును నడపలేము. కాబట్టి, మినిమిమ్ గ్యారంటి ఎమౌంటును చెల్లించలేకపోతున్నాము . ఇంపోర్ట్సు ఎడిబుల్ ఆయిల్ ఇంతకు ముందు చాలా చాలా ఎక్కువగా వచ్చేది . ఈ దేశానికి సంబంధించిన వేరుశనగ రైతులు ఎడ్రసు లేకుండా పోతారు అని అనుకున్నారు . ఇంకా కొనఊపిరితో, ప్రాణాలతో వున్నారు కాబట్టి, వారు పూర్తిగా ప్రాణాలు పోతే తప్ప బాగుపడము అని అనుకుంటున్నారు .

మ. 12.00

In the meantime, ఈ ఎం.జి.ఎ ఏమిటిది, దీనిని తీసివేయాలి అని అంటే, ఒకసారి అగ్రిమెంట్ ఎంటర్ అయిన తరువాత, దానికి నిలబడే అవసరం ప్రభుత్వానికి ఉందా, లేదా? అవతలి పార్టీ వారు నిలబడకపోతే ఫైనాన్షియల్ క్లాజెస్ పెట్టి, బ్యాంకు గ్యారంటీని ఎందుకు రివోక్ చేయలేదు? గ్లోబల్ కాంపిటీషన్‌లో బిడ్ ఇవాల్యుయేషన్ తప్పుగా ఉంటే కూడా, కనీసం ఎం.జి.ఎలైనా చూసుకుంటారు అని సంతోషపడితే, అది కూడా తీసివేయడానికి సిద్ధపడ్డారు. రు. 16 కోట్లు ఇవ్వవలసింది, కేవలం రు. 3 కోట్లు మాత్రమే సంవత్సరానికి ఒప్పుకునే పరిస్థితి ఉంది. వచ్చే 20 సంవత్సరాలలో రు. 948 కోట్లు వస్తాయని, కనుక తీసుకున్న అప్పు, వడ్డీ కట్టేసి ఇంకా మిగులుతుంది అంటారు. ఎక్కడ మిగులుతుంది? అన్యాయాలు జరుగుతున్నాయి. సోకాల్డ్ క్యాబినెట్ సబ్‌కమిటీ కూర్చోబోతోంది. దానిలోఎవరున్నరో మనకు తెలుసు. క్యాబినెట్ మంత్రుల సం గతి మనకు తెలియనిదా ఏమిటి?ముఖ్యమంత్రిగారు ఏం చెబితే వారు అది చెయ్యడానికి సిద్ధంగా ఉంటారు. ముఖ్యమంత్రిగారు వారికి చెప్పారు. ఈ రోజో, రేపో, ఎల్లుండో ఎం.జి.ఎలు క్యాన్సిల్ చేసే పరిస్థితి ఉంది. ఆ ప్రయత్నం జరుగుతోంది. అది జరగరాదని మనవి చేస్తున్నాను. కోటాను కోట్ల రూపాయల రాబడి ప్రభుత్వానికి రాకుండా పోతుంది. ప్రభుత్వం దీనిపై స్పందించాలి. కేటగారికల్‌గా చెప్పాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాలుగా డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ గురించి విపులంగా చర్చించడం జరిగింది. దాని తరువాత జరిగిన పరిణామలలో గత సంవత్సరం ఎం.జి.ఎ కట్టవలసిన పరిస్థితులలో ఆ యొ్క పోర్ట్ అథారిటీ ఈ ఈ కారణాల వల్ల మేము చెయ్యలేకపోతున్నాము కనుక దయచేసి ప్రభుత్వం పరిశీలించాలని కోరింది. ఈ పరిస్థితులను సమీక్షించేందుకు వేసిన సబ్‌కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి రావాలి. ఎట్టి పరిస్థితులలోను ఎం.జి.ఎ కానీ, లేక వారు కండిషన్స్ ఫుల్‌ఫిల్ చెయ్యకపోతే తీసుకునే చర్యలు రిపోర్టు రాగానే తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః అధ్యక్షా, రిఫార్మ్స్ పేరుతోప్రభుత్వ ఆస్థులను ధారాదత్తం చేస్తున్న అంశం. మీరు మా రెస్క్యూకి రావాలి. కాల్ అటెన్షన్ మోషన్ కనుక మీరు కొంత టైం ఎక్కువ ఇవ్వాలి. ఇందులో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి. దయతో నాకు 5 నిమిషాలు టైం ఇవ్వాలి.

ప్రభుత్వం రు. 197 కోట్లు ఎ.డి.బి లోన్ తెచ్చి కాకినాడ పోర్ట్ మీద ఖర్చు చేసి, రుణం, వడ్డీ చెల్లించాలి అని ఐ.ఎస్.పికి కాంట్రాక్ట్ ఇచ్చే ముందు చెప్పారు. గత సమావేశంలో 304 అంశం మీద రిప్లయ్ ఇస్తూ చెప్పారు. చదివి వినిపిస్తాను. ముఖ్యమంత్రిగారు ఆ రోజున సమాధానం ఇస్తూ '' ప్రతి సంవత్సరం సుమారు రు. 33 కోట్లు వడ్డీ రూపేణా కానీ రీపేమెంట్ రూపంగా కానీ కట్టాల్సి వస్తుంది. ఈ డబ్బులు ఇంట్లోనుంచి తెచ్చి కట్టేది కాదు, గవర్నమెంటు డబ్బు'' అన్నారు. చాలా సంతోషం, ఒప్పుకుంటాను. కానీ రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం చేసిన నిర్వాకం ఏమిటి? రిప్లయ్‌లోనే ఇచ్చారు. షెడ్యూల్ ఆఫ్ పేమెంట్ గురించి చెప్పారు. మనకు 1998-99లో ప్రభుత్వం నిర్విహిస్తున్నప్పుడు రు. 8 కోట్ల 42 లక్షల ఆదాయం వచ్చింది. ప్రైవెటైజ్ చేసిన తరువాత 1999-2000లో రు. 13 కోట్ల20 లక్షల ఆధాయం వచ్చిందని అన్నారు. దానిలో20 శాతం తీసుకుంటే రు. 3 కోట్లు అప్పుడు చెల్లించారు. 2000-01లో రు. 15 కోట్ల 30 లక్షల ఆదాయం వచ్చింది. దానిలో దాదాపు రు. 3 కోట్లు వస్తుంది. 2001-02లో రు. 16 కోట్లు అంటే సుమారుగా రు. 3 కోట్లు వస్తుంది. రు. 8 కోట్లు ఆదాయం వచ్చే పోర్ట్‌ను తీసుకుపోయి, మనకు సుమారు రు. 33 కోట్లు ఆదాయం వస్తుందని వారికి హ్యాండోవర్ చేశారు. ఈ రెండు సంవత్సరాలలో మినిమం రు. 11 కోట్లు పే చేశారు. 2 సంవత్సరాల నుంచీ ఇంత వరకూ పే చెయ్యలేదు. అంటే ఇదంతా ప్రభుత్వానికి నష్టమే కదా? ఆ నాడు కూడా 304 అంశం క్రింద చెప్పారు. అసెంబ్లీ ఇచ్చిన రికార్డ్‌ను కోట్ చేస్తున్నాను.'' ఐ. ఎస్.పి మరియు ఎల్ అండ్ టి మనకు ఉంది కనుక, ఎల్ అండ్ టికి కట్టబెట్టారని మాట్లాడుతున్నారు, ఆల్ పార్టీస్ ఒప్పుకుంటే, నేను కె.పి.పికే ఇస్తాను, డిఫరెన్స్ ఏదయితే ఉందో దానిని కాంగ్రెస్ పార్టీ భరాయిస్తుంది అంటే నాకు అభ్యంతరం లేదు'' అన్నారు.ప్రైవెటైజేషన్ తరువాత రు. 11 కోట్లు మాత్రమే ఎం.జి.ఎ పే చేశారు. 2 సంవత్సరాలది ఉంది. మూడు నెలలకు ఒకసారి అగ్రిమెంట్ ప్రకారం క్వార్టర్లీ పేమెంట్ క్రింద చెయ్యాలి. రు. 11 లక్షలు మాత్రమే చెల్లించారు. మిగతా మొత్తం రాలేదు. నేను మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. బ్యాంక్ గ్యారంటీ ఉందా? క్వార్టర్లీ పేమెంట్ చెయ్యనందుకు బ్యాంక్ గ్యారంటీని ఇన్‌వోక్ చేశారా? చెయ్యకపోతే, అగ్రిమెంట్ ఇంప్లిమెంట్ చేయించవలసిన డిపార్ట్‌మెంట్ మీద యాక్షన్ తీసుకున్నారా, లేదా? నష్టం వస్తే కాంగ్రెస్ పార్టీ వారు భరిస్తారా అని ఆ నాడు ముఖ్యమంత్రిగారు అన్నట్లు, ఇప్పుడు నేను సూటిగా అడుగుతున్నాను, ఈ నష్టం తెలుగుదేశం పార్టీ వారు భరిస్తారా? దీనికి కూడా ఆన్సర్ ఇవ్వాలి.

మరొకటి. వారి సమాధానంలోనే మరొక క్లాజ్ ఉంది. అగ్రిమెంట్ ప్రకారం 18 నెలలలో రు. 287 కోట్లు పెట్టుబడి పెట్టాలి. కాకినాడ పోర్ట్‌ను ఎవరికి ఇచ్చారో వారు రు. 287 కోట్లు పెట్టబడి పెట్టి దానిని 18 మాసాలలో ఖర్చు చేసి, పోర్ట్‌ను అభివృద్ధి చేసి, రెవెన్యూను పెంచి, దాని మీద 20 శాతం అంటే రు. 1636 కోట్లు ఇవ్వాలి. రు. 287 కోట్లను 18 నెలలలో ఖర్చు చెయ్యాలి. మూడు సంవత్సరాలు అవుతోంది. ఎన్ని కోట్లు ఖర్చు చేశారు? అగ్రిమెంట్ పాటించనందుకు దానిని క్యాన్సిల్ చేస్తారా? చెయ్యకపోతే ఏం చర్యలు తీసుకుంటారు? రు. 287 కోట్లు పెట్టుబడి పెట్టి, పోర్ట్‌ను అభివృద్ధి చెయ్యనందుకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుంది?

(బెల్)

అధ్యక్షా, బెల్ కొట్టవద్దు. ఇది చాలా సీరియెస్ ఇష్యూ. రిఫార్మ్స్‌కు సంబంధించినది. రాష్ట్రప్రజల భవిష్యత్తుకు సంబంధించినది. ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. 5 నిమిషాలు లేటయినా నష్టం లేదు. ఎంతో సమయం ఏదో రకంగా వృధా అవుతోంది. మీరు మా రెస్క్యూకి రావాలి. దాని గురించి అడుగుతున్నాను. 50 పైసలు కూడా ఖర్చు చెయ్యకుండా కొందరు వ్యక్తులు ప్రభుత్వ ఆస్థులు దోస్తున్నారు. రు. 287 కోట్లు పెట్టుబడి పెడతాము అన్నారు. అగ్రిమెంట్ ఎంటర్ అయి, ప్రాజెక్ట్ తీసుకున్న తరువాత, ఏదో చేసి,

సివిల్ వర్క్స్‌లో డబ్బు పెంచి, 50 పైసలు కూడా ఖర్చు చెయ్యకుండా రు. 287 కోట్లు పెట్టామని చూపి, 20 సంవత్సరాల పోర్ట్‌ను నడపడానికి వేసిన ఎత్తు.

సు 12.10

కేవలం బయట నుంచి ఇన్వెస్ట్‌మెంట్ చేసి ఈ పోర్ట్‌ని అభివృద్ధి చేయడానికి పూర్తిగా వీలు లేదన్న సత్యం చెప్పడానికి ఈ ఉదాహరణ చెబుతున్నాను. రు.287 కోట్లలో ఎంత ఖర్చు పెట్టారు? 18 నెలల్లో ఖర్చు పెట్టాలి. ఇప్పటి వరకు ఎంత ఖర్చు పెట్టారు? అది కూడా క్లారిఫై చేయమనండి. అలాగే 304 నిబంధనకు ఆరోజు రిప్లయ్ ఇస్తూ ఈ సభలో రిటెన్ ఆన్సర్ పెట్టారు. ప్రభుత్వంలో ఉన్నారు కాబట్టి ఒక్కసారి మంత్రి గారిని చూసుకోమని చెబుతున్నాను. ఆ దినం మా లీడర్ గారు రెయిజ్ చేసి ఈ మార్పులు ఏ విధంగా ఇచ్చారో ఆయన చెప్పారు. ఈ శాసన సభలోనే ఈ ప్రభుత్వమే రిటెన్ రిప్లయ్ ఇచ్చారు. అందులో చెప్పారు. ఎందుకు ఈ కంపెనీకి ఇవ్వవలసి వచ్చింది అని చెప్పినప్పుడు This happened because of much higher gross revenue to the Government to the extent of Rs.1636 crores. ఈ రు.1636 కోట్లు indicated by ISP compared to Rs.363 crores only indicated by KPV and giving credit for total investment offered by both the parties without any moderation. In other words selecting KPV would have meant selecting a party which indicated Rs.1,272 croress less revenue than the indication of the ISP. The revision in ranking also resulted in attracting higher investment of Rs.119 crores vis-a-vis Rs.287.4 crores ISP vis-a-vis Rs.168.4 crores by KPV. అంటే రు.287 కోట్ల పెట్టుబడిని తెచ్చి కాకినాడ పోర్టును అభివృద్ధి చేస్తారని కాబట్టి ఐఎస్‌పి కి ఇస్తామని ఆ దినం రిప్లయ్‌లో ఇచ్చారు. కాబట్టి ఈ రు.287 కోట్లు అభివృద్ధికి ఖర్చు పెట్టారా? ప్రభుత్వం కేవలం ఏడిబి లోన్ తీసుకు వచ్చి ఆ తెచ్చిన దానితో కాకినాడ పోర్టును అభివృద్ధి చేశారు. ఆ బెర్త్‌లను ఉపయోగించుకుని వ్యాపారం చేసుకుంటున్నారు కానీ ఏ అభివృద్ధి చేయలేదు. అందుకని ఈ అగ్రిమెంట్‌ను క్యాన్సిల్ చేస్తారా, లేదా? టాస్క్‌ఫోర్సు వారు మార్పులు అడిగారు. అలాగే ఎందుకు వీరికి ఇవ్వవలసి వచ్చింది అని అడిగినప్పుడు 304 రిప్లయ్‌లో చెప్పారు. అలాగే హిందూ పేపర్లో వచ్చింది. నేను ఎక్కడి నుంచో తీసుకు రావడం లేదు. రెండు రోజుల క్రితం హిందూ పేపర్లో వచ్చిన దానిని మీకు కూడా పంపిస్తున్నాను. మీరు స్పీకర్ గారికి ఇవ్వండి.

(పేపర్లను చైర్మన్ గారికి అందజేశారు)

హిందూ పేపర్లో రెండు రోజుల క్రిందట కాల్ అటెన్షన్ వచ్చిన తరువాత వారి సిఓఇ గారు చెప్పారు. None other than the Kakinada's Sea Port Case. 'As per the Memorandum of Understanding KSPL would have paid the Government at the end of 20 years Rs.947 crores on the basis of an annual 8 per cent escalation in the wholesale price index. But, with the WPI escalation having slided to 4 per cent now the total amount would, also, be reduced to Rs.462 crores. We have indicated to the Government that if the payment mode is changed to revenue sharing arrangement that is 20 per cent of the annual gross revenue. The total amount payable would touch Rs.560 crores at the end of 20 years.' By Kamesam, C.E.O.

అంటే ప్రభుత్వానికి రివైజ్డ్ ప్రపోజల్ ఇచ్చారు. ఈ రివైజ్డ్ ప్రపోజల్ ప్రకారం రు.560 కోట్లు పే చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే రెండు కన్సెషనైర్స్ పోయాయి ఈ కండిషన్స్ రాలేదు అని చెప్పి ఈ కాల్ అటెన్షన్‌లో రిప్లయ్ చెబుతూ చెప్పారు. మరి ఆ దినం ఒక మారు చూడండి.

CHAIRMAN: Mysoora Reddy garu, I have given sufficient time. Please conclude.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:– మీరు ఆరోజు బిజెపి వారిని, సిపిఐ, సిపిఎమ్ వారిని తిట్టారు. ఇన్ని జరిగాయి. టోటల్ టర్నోవర్‌లో 22 శాతం ఇవ్వాలని క్లియర్‌గా ఇచ్చారు. టోటల్ టర్నోవర్‌లో 22 శాతం అంటే ప్రభుత్వానికి ఎంతో ఉపయోగకరమైనదని 22 శాతం గ్రాస్‌లో అనేది సింపిల్ అర్థమెటిక్ ప్రభుత్వానికి ఉపయోగకరమైనది. అలాగే ముఖ్యమంత్రి గారు

కూడా చెబుతూ ఈ దినం కేంద్రం నుంచి ఇస్తే ఇనెఫిషియంట్‌గా రన్ చేయవలసి ఉంటుంది మనకు ఒక్క పైసా ఆదాయం రాదు, ఆ ప్రాంతం అభివృద్ధి కాదు. సేల్స్ టాక్స్, ఇండస్ట్రీస్ మొదలగు వాటి ద్వారా రు.40 వేల కోట్లు ఆ ప్రాంతానికి వచ్చే అవకాశం ఉంది. ఇనెఫిషియంట్‌గా రన్ అయితే రాదు. ఈనాడు మనం చేసిన డీల్ వల్ల ట్రన్సోవర్ రేషియో ప్రకారం గ్యారంటీ ఇచ్చారు. 21.5 శాతం చూస్తే రు.800 కోట్లు అంటే రు.296 కోట్లకు ఎడిబి రుణం పెట్టి రు.800 కోట్లు ఫారిన్ ఎక్స్ఛేంజ్ ఫ్లక్చువేషన్ కలిపితే ఇంటరెస్టు పే చేయాలి. అంటే వారు.1600 కోట్లు ఇస్తున్నారు. 20 సంవత్సరాలలో రాష్ట్రానికి రు.800 కోట్లు ఇచ్చి ఆ కంపెనీ చేసే ఈ మూడు బెర్త్‌ల మీద ఇంత ఆదాయం వస్తుంది. 15 బెర్త్‌ల మీద ఎంత ఆదాయం వస్తుంది అని ఇంటరెస్టు పే చేసినా ప్రభుత్వానికి రు.200 కోట్లు ఆదాయం వస్తుంది అని చెప్పి ఆరోజు అన్నారు. ఈ దినం ఆ డబ్బులు ఇవ్వకుండా రు.565 కోట్లు ఇస్తాము అని అంటూ ఇంకొకటి కూడా చెప్పారు. అది కూడా చెబుతున్నా ను. వీళ్లు ఆర్ అండ్ బి కి ఇచ్చిన ప్రపోజల్స్ కూడా నా దగ్గర ఉన్నాయి. సి ఎస్ టాస్క్ ఫోర్స్ రికమెండ్ చేసినవన్నీ కాగితాలు నా దగ్గర ఉన్నాయి. అవి మంత్రి గారి దగ్గర కూడా ఉంటాయి లెండి. పేపర్లు చూసి చదువుతున్నారు అంటారని నేను చెబుతున్నాను. నా దగ్గర ఆ జిరాక్స్ కాపీలు ఉన్నాయి. 4 వ తేదీన టాస్క్‌ఫోర్స్ సమావేశమై దాని పైన చర్చించి జూన్‌లో 14 వ తేదీన 8 పేజీల నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించింది. ఒప్పందం మార్పు చేయాలన్న సిపిసిఎల్ ప్రతిపాదనలపైన రోడ్లు భవనాల శాఖ వ్యక్తం చేసిన అభిప్రాయాలు సమంజసమైనవి అని పేర్కొంది. దీర్ఘకాలిక ప్రయోజనాలను దష్టిలో పెట్టుకుని ఒప్పందం సవరించవచ్చు అని సూచించింది. ఈ విధంగా ప్రైవేటు సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందాలను మార్పు చేయడం సర్వసాధారణం ఏమీ కాదని టెలికామ్ ప్రైవేటీకరణ కేంద్ర కమ్యూనికేషన్స్‌శాఖ ప్రైవేటు సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను ఆ సంస్థల ఒప్పందాల మేరకు సవరించింది అని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిటాస్క్‌ఫోర్సు కూడా రికమెండ్ చేశారు. ఎందుకు అంటున్నాను అంటే ఆ దినం –

CHAIRMAN: Please co-operate with the Chair. Please conclude. You have taken sufficient time.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:– ఇది చాలా కాంప్లికేటెడ్ ఉంది. నేను ఇర్రెలెవెంట్‌గా చెప్పడం లేదు. ఔటాఫ్ సబ్జెక్టు పోవడం లేదు. ఏదైతే ఇచ్చారో దాని మీద చెబుతున్నాను. మీరు ఎమ్‌జీవీ మార్చడానికి ప్రతిపాదనలు యిస్తూ, మీరే క్యాబినెట్ సబ్ కమిటీ కూర్చున్నారు. మీరు బేసిక్ గా క్యాబినెట్ సబ్ కమిటీలో ప్రపోజల్స్ ఉన్నాయని చెప్పి క్లారిఫికేషన్‌లో ఇచ్చారు. వారు ఇచ్చిన ప్రతిపాదనలు పరిశీలిస్తాము అన్నారు. కాల్ అటెన్షన్ క్రింద ఇచ్చినప్పుడు క్యాబినెట్ సబ్‌కమిటీలో ఉందని చెప్పారు. ఏ హక్కుతో ఆ దినం ప్రభుత్వం రు.947 కోట్లు ఆదాయం వస్తుంది అని చెప్పి ఆ కంపెనీకి కట్టబట్టి ఈ రోజు రు.565 కోట్లు మాత్రమే షేర్ చేసుకుంటామని ప్రపోజల్ ఇస్తే ఎందుకు క్యాబినెట్ సబ్‌కమిటీకి పరిశీలనకు పంపింది? టోటల్‌గా రిజెక్టు చేయవలసింది పోయి ఎంటర్‌టెయిన్ చేస్తూ ఆ కంపెనీకి ప్రభుత్వం వత్తాసు పలుకుతున్నదా, లేదా అని సూటిగా అడుగుతున్నాను. మనం ఏవైతే మూడు బెర్త్‌లు డెవలప్ చేశామో అవి ప్రభుత్వమే నడుపుకుంటే రు. 9 కోట్లో, రు . 10 కోట్లో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. రు.287 కోట్లు పెడుతున్నప్పుడు కొత్త బెర్త్‌లు ఇంప్రూవ్ చేసుకుని ఆ బెర్త్‌లు ప్రైవేటీకరణ చేసి ఉంటే బాగుండేది. ఇలాంటి పరిస్థితి దేశంలో ఎక్కడైనా జరిగిందా? ఒక్కటే పార్టీకి సంబంధించి మూడు బెర్త్‌లు ప్రభుత్వం ఏడిబి రుణం తీసుకువచ్చి వడ్డీ కడుతూ మూడు బెర్త్‌లు డెవలప్ చేసి ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి రు.20, 30 కోట్లు పెడుతున్నామని అంకెల గారడీ చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. దీనిలో ఈ మూడు బెర్త్‌లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం? ఎక్కడైనా జరిగిందా? ఇలాంటి మోనాపలి క్రియేట్ చేయడం ఎక్కడైనా జరిగిందా? మూడు బెర్త్‌లు ముగ్గురికీ ఇస్తే బాగుండేది. మేము ఇది కూడా ఆరోజు చెప్పడం జరిగింది. మా పార్టీ సలహా ఇచ్చింది. ఏదైనా కానీ వారికి ఇచ్చేది ఇచ్చేదే అన్నారు. ఇన్వెస్ట్‌మెంట్ రావాలి, ప్రైవేటీకరణ జరగాలని గదమాయించి ఇచ్చారు. ఈ నష్టం ఎవరు భర్తీ చేస్తున్నారు?

(బెల్)

లాస్ట్ క్లారిఫికేషన్. ఎక్కడో ఇరిగేషన్‌లోనో, ఆర్ అండ్ బి శాఖలోనో ఇతర శాఖలలోనో టెండర్స్ షెడ్యూల్స్ ఎవరికి రాకపోయినా కానీ కొందరు వ్యక్తులు ఆ కంపెనీల వ్యక్తుల దగ్గరకు పోయి షెడ్యూల్ తెచ్చుకుని టెండర్స్ పోయి రింగ్ అయ్యి ప్రభుత్వ ఆదాయం కోట్లు గడించేస్తున్నారని చెప్పి పత్రికలు ఘోషిస్తున్నాయి అని ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది. మంచిదే.
మ.12.20

ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది, మంచిదే. నేను అడుగుతున్నాను, కెపిపి ఐయస్‌పి కన్సార్టియం వల్ల ఒరిగింది ఏమిటి? ఐయస్‌పిలో యల్ అండ్ టి వుంది. కెపిపిలో మలేషియా కంపెనీ వుంది. 304 క్రింద వీరికి వచ్చిన మార్కులు యిచ్చారు. కెపిపికి, ఐయస్‌పికి వరుసగా 99 మార్కులు, 50 మార్కులు మొదట యిచ్చారు. తరువాత సమానంగా వచ్చినట్లుగా యిచ్చారు. మొదట ఐయస్‌పికి తక్కువ మార్కులు యిచ్చారు. టాస్క్ ఫోర్స్ వచ్చేవరకు మార్కులు మారాయి. ఇవన్నీ రికార్డుపూర్వకంగా వున్నాయి.

చైర్మన్: మైసూరారెడ్డిగారూ, త్వరగా ముగించండి. ఇప్పటికే చాలా సమయం తీసుకున్నారు.

డా. యం .వి. మైసూరారెడ్డి: ఇది కోట్లాది రూపాయల ప్రభుత్వ ఆస్థి. నేను క్లారిఫికేషన్ కొరకు ఒక్క ఐదు నిముషాలు మాత్రమే ఎక్కువ తీసుకున్నాను.

చైర్మన్: త్వరగా క్లోజ్‌చేయండి.

డా. యం. వి. మైసూరారెడ్డి: కెపిపి, ఐయస్‌పి లకు సంబంధించి రు. 947 కోట్లు, రు. 287 కోట్లు యిస్తున్నారని టాస్క్ ఫోర్స్ వారు సెలెక్ట్ చేసి మార్క్స్ ఎక్కువ యిచ్చారు. కెపిపి పనికిరాదన్నారు. కన్సార్టియంలో ఐయస్‌పి, కెపిపి కలిసి రింగ్ ఫార్మ్ చేయడం అనేది సిండికేట్ కాదా? అర్థ రూపాయి పెట్టుబడి కూడా పెట్టకుండా కన్సార్టియం ఏర్పాటు చేస్తే ఒప్పుకొని ప్రభుత్వ ఆస్థులు యివ్వడం దగా కాదా అని అడుగుతున్నాను. పేర్లు చూస్తే చాలా పెద్దగా వున్నాయి. చూడడానికి ఫారెన్ పేర్ల మాదిరిగా వున్నాయి. యల్ అండ్ టి ప్రొఫెషనల్ కంపెనీ అనుకుందాము. అందులో రామకృష్ణ వున్నారు. ఐయస్‌పి పెద్ద కంపెనీ, మలేషియా కంపెనీ అన్నారు. దాని డైరెక్టర్ మన శ్రీనివాస్. బిఎసియస్, అందులో నాగేశ్వరరావు వున్నారు. మధుకాన్, అందులో కూడా మన నాగేశ్వరరావు గారే వున్నారు. పేర్లు ఫారెన్ పేర్లు వున్నాయి. అక్కడ వుండేవారు మాత్రం మన రాజ బంధువులే. ఈ టాస్క్‌ఫోర్స్ చైర్మన్ ఎవరయ్యా అంటే ఛీఫ్ సెక్రటరీ గారే. ఛీఫ్ సెక్రటరీగారి ఇంట్లో ఈ టాస్క్‌ఫోర్స్ ఆఫీస్ వున్నమాట నిజమా, కాదా అని అడుగుతున్నాను. ఛీఫ్ సెక్రటరీ గారు టాస్క్ ఫోర్స్ అధిపతిగా వుండి , రాష్ట్ర రహదార్ల శాఖ రికమండ్ చేయకపోయినా, ఆ రికమండేషన్లను తారుమారు చేశారు. ఇంతకు ముందున్న రైట్స్ తారుమారు చేశారు. ఆర్ అండ్ బి ఒప్పుకోకపోయినా , అగ్రిమెంట్ కాంట్రవర్సీ అవుతుందని వున్నా , ఈదినం టాస్క్‌ఫోర్స్ చైర్మన్‌గా వుండి, వారి యిల్లు టాస్క్‌ఫోర్స్ వారికి అద్దెకు యిచ్చినందుకుగాను, వారికి ఫేవరబుల్‌గా చేశారు. టాస్క్ ఫోర్స్ మీద ఏమి చర్యలు తీసుకుంటారు? 304లో ప్రభుత్వం ఐయస్‌పికి కట్టబెట్టడానికి గాను రకరకాల వాదనలు శాసనసభలో చేసి చేసింది. రెండు కంపెనీలు ఒకటిగా రింగ్ అయినాయి. ఏ కంపెనీకి వచ్చినా ఒకటే. ఆ కంపెనీలలో రాజకీయ పెద్దలు భాగస్వాములు కాబట్టి వారికి కట్టబెట్టడం జరిగింది. ప్రైవెటైజేషన్ పేరుతో, కన్సార్టియం పేరుతో వాటిని కట్టబెట్టారు. ఈ ఫైల్స్ తమ దగ్గర పెట్టి వీటిలోని అవకతవకలు తేల్చవలసిన అవసరం వుంది. ఆ ఫైల్స్ తమ దగ్గర పెడతారా అని మంత్రిగారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, దీనియొక్క ఎగ్రిమెంట్‌కు సంబంధించి గత అసెంబ్లీలో కూడా డిస్కస్ చేయడం జరిగింది. డిస్కస్ చేసిన తరువాతనే వచ్చిన మార్క్స్ బట్టి, ఎఫిషియెన్సీని బట్టి, మనం ఏదయితే యిచ్చామో, దానికి కట్టుబడి

యిప్పటివరకు ప్రభుత్వం ప్రయత్నాలను కొనసాగిస్తూ వుంది. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎన్‌క్యాష్ చేయడానికి అవకాశం వుంది. రు. 30 కోట్లు ఏ రోజయినా ఎన్‌క్యాష్ చేసుకునే అవకాశం వుంది. రు. 30 కోట్లు యిప్పటివరకు దాని మీద ఖర్చు చేశాము. ప్రభుత్వం, వారు యిచ్చిన ఏ ప్రపోజల్‌ను కూడా ఒప్పుకోవడం జరగలేదు. సబ్ కమిటీ రిపోర్టు రాగానే ఎట్టి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వానికి రావలసిన రాబడిని రాబట్టుకోవడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆ రకంగా ప్రైవెటీకరణ కోసం మొట్టమొదటిసారిగా 1994 జూలైలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు ఈ పోర్టును ప్రైవెటీకరించడం కోసం ఆనాడు బిడ్స్ పిలిచారు. దానికి సబ్‌సీక్వెంట్‌గా ప్రపంచీకరణ, గ్లోబలైజేషన్, ప్రైవెటీకరణలో భాగంగా మనం మన పోర్టును అభివృద్ధి చేయాలని, ఆ రకంగా ఈ యొక్క పోర్టులన్నింటికి సంబంధించి ప్రైవెటీకరణకు పోవడానికి అవకాశం వుంటే చేయాలని ప్రయత్నం చేసిన మాట నిజం . ఎప్పుడూ ఏ పోర్ట్‌కు మన ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేయలేదు. అక్రమంగా అన్యాక్రాంతం చేయాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన కాదు. ప్రపోజల్స్‌ను సబ్ కమిటీ థరోగా పరిశీలన చేస్తోంది. సబ్ కమిటీ రిపోర్టును ప్రభుత్వం పరిశీలించి , ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా , ప్రభుత్వ అభివృద్ధి కుంటుపడకుండా చర్యలు తీసుకుంటామని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ధారాదత్తం చేసే వుద్దేశం ప్రభుత్వానికి లేదని అన్నారు. ఇది ధారాదత్తం కాక ఏమిటి అధ్యక్షా? నూటికి నూరు పాళ్లు ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేస్తున్నారు. ప్రైవెటైజేషన్ పేరుతో దోపిడీ జరుగుతోంది. ఒక్క రూపాయి రిటన్ కూడా తీసుకోకుండా ప్రభుత్వానికి సంబంధించిన రు. 300 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, డెవలప్ చేసిన పోర్ట్‌ను, సంవత్సరానికి రు. 8 కోట్ల నుండి రు. 10 కోట్ల దాకా లాభం చేకూరుస్తున్న ప్రభుత్వ పోర్టును , ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రైవెటైజ్ చేయడానికి కారణం ఏమిటి? ఇది ధారాదత్తం చేయడం కాదా? మొదటి సంవత్సరం మినిమం గ్యారంటీ క్రింద రు. 11 కోట్లు యిచ్చినట్లుగా చెబుతున్నారు. రెండవ సంవత్సరం మినిమం గ్యారంటీ ఎంత యివ్వాలి? అది యిచ్చారా? ఇవ్వకపోతే ప్రతి మూడు మాసాలకు బ్యాంక్ గ్యారంటీ మీరు ఎందుకు యిన్‌వోక్ చేయలేదు? బ్యాంక్ గ్యారంటీ రు. 30 కోట్లు అంటున్నారు. రెండు, మూడు సంవత్సరాల్లో ఎంత యివ్వాలి? ఎంత యిచ్చారు? మిగతా డబ్బుకు మీ దగ్గర వున్న బ్యాంక్ గ్యారంటీని రివోక్ చేయకపోవడానికి కారణం ఏమిటి? దాన్ని రివోక్ చేయాలి. ఫర్దర్‌గా యిచ్చే పరిస్థితిలో లేకపోతే క్యాన్సిల్ చేయాలి. 1994లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు ప్రైవెటైజేషన్ మొదలుపెట్టాము. ప్రైవెటైజేషన్ మంచిదే. ప్రైవెటైజేషన్ పేరుతో ఈ రకంగా దోచుకు తినండని అనలేదు. Why did the Government take the initiative in combining all this? ఎందుకు కాన్‌సిక్వెంట్‌గా టాస్క్ ఫోర్స్ ద్వారా రైట్ చేసి, చేయవలసి వచ్చింది? కోట్లాది రూపాయలు గవర్నమెంట్‌కు ఆదాయం రావలసి వుండగా ఎందుకు మినిమం గ్యారంటీ ఎమవుంట్ కూడా రాలేదు? ఇది కూడా అంత సులభంగా కాలేదు. ఆనాడు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఎంతో గట్టిగా అడుగుతే , ప్రతిపక్ష పార్టీలన్నీ చాలా గట్టిగా అడిగితే ఆయొక్క మినిమం గ్యారంటీ ఎమవుంట్‌ను ఏర్పాటు చేశారు. మినిమం గ్యారంటీ ఎమవుంట్‌ను తీసివేయాలని మరలా క్యాబినెట్ సబ్ కమిటీ వేశారు. క్యాబినెట్ సబ్ కమిటీ వేయవలసిన అవసరం ఏమిటి? కోట్లాది రూపాయల గవర్నమెంట్ ఆస్థికి సంబంధించిన అంశం కనుక ప్రతి దానికి తప్పక జవాబు చెప్పవలసిన అవసరం వుంది. అన్నిటికంటే ముఖ్యంగా ఎట్టి పరిస్థితుల్లో కూడా యంజిఎ క్యాన్సిల్ చేయకూడదు. దీనికి సంబంధించిన ఫైల్స్ స్పీకర్ ముందు పెట్టడానికి సిద్ధంగా వున్నారా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు: అధ్యక్షా, ఆయొక్క కెపిపి ప్రైవెటైజేషన్‌కు పోయేముందు ఫైనాన్షియల్ క్లోజర్ కావలసిన అవసరం వుంది. ఫైనాన్షియల్ క్లోజర్ కావడానికి కొన్ని క్లాజులు మాకు అభ్యంతరకరంగా వున్నాయి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఈ నిధులను యివ్వడానికి ఈ క్లాజుల వల్ల అభ్యంతరం వుంది. డబ్బు వస్తే రు. 197 కోట్లు ఖర్చు చేయడానికి కానీ, మనం అనుకున్న అగ్రిమెంట్ ఫుల్‌ఫిల్ చేయడానికి కాని అవకాశం వుంది. క్లాజులను పరిశీలించండని, డ్యూ టు వేరియస్ రీజన్స్ నోట్‌లో చెప్పిన విధంగా చేయలేము అని వారు ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడు , ప్రభుత్వం దానికి ఒప్పుకోకుండా, సబ్ కమిటీని పర్స్యూ చేయండని, డిటెయిల్డ్‌గా వెళ్లండని చెప్పడం జరిగింది. సబ్ కమిటీ అధీనంలో కార్యక్రమం

కొనసాగుతోంది. సబ్ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి రాగానే, ప్రభుత్వ ఆస్థులను రక్షించుకునే విషయంలో, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకునే విషయంలో గాని ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఇప్పుడున్న మినిమం గ్యారంటీ ఎమవుంట్ తగ్గించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఉన్న డబ్బు కానీయండి, ఖర్చు చేసిన డబ్బు కానీయండి, ప్రభుత్వానికి రావలసిన డబ్బు కానీయండి, ప్రభుత్వ అధీనంలో వున్నాయని మనవి చేస్తున్నాను.
మ.12.30

డా.ఎం.వి.మైసూరారెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ప్రభుత్వం యొక్క ఆస్థుల్ని రక్షించుకోవడంలో మేము వెనకడుగు వేయబోమని అంటున్నారు. నేను అడుగుతున్నాను, ఇప్పటి వరకు వాళ్లు 13 కోట్ల రూ.లు పే చేశారు. ఈ మూడు సంవత్సరాలకు గాను వారు ఇంకా ఎంత పే చేయాలి? అది క్వార్టర్లీ పేమంటా? అయితే, ఇంతవరకు బ్యాంక్ గ్యారంటీని ఎందుకు ఇన్‌వోక్ చేయలేదు? అసలు బ్యాంక్ గ్యారంటీ ఇన్‌వోక్ ఉందా, లేదా? మరో వైపున మంత్రిగారు చెపుతున్నారు ఎం.జి.ఎ. గాని, ప్రభుత్వ ఆదాయం గాని కోల్పోవడానికి మేము ఏ మాత్రం ఒప్పుకోము అంటున్నారు. అటువంటప్పుడు క్యాబినెట్ సబ్ కమిటీ ఎందుకు? ఆ ప్రపోజల్ ఎందుకు? వాళ్ల రిప్లయ్‌లోనే ఇచ్చారు– '......వారి వేలం పాట, దాని లభ్యత లోపలే వున్నప్పటికీ, రాయితీ ఒప్పందం ద్వారా వ్యవసాయ కార్గోలను నిర్వహించడానికి వారిని అనుమతించ లేదు. నేచరల్ గ్యాస్ నుండి పవర్ ప్లాంట్‌కు విధానం మార్పు వల్ల నాఫ్తా దిగుమతి తగ్గదు. డ్యూటీల పెరుగుదల వల్ల వంట నూనెల దిగుమతి తగ్గుదల. అందుచేత , మెస్సర్స్ కాకినాడ సీ పోర్టు లిమిటెడ్ ఈ క్రింది విధంగా తెలియచేసింది. వారు ఎంజిఎ చెల్లించే స్థితిలో లేమని , మొత్తం ఆదాయంలో 20 శాతాన్ని చెల్లించడానికి అంగీకరించవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించింది. ప్రభుత్వం పై అంశాన్ని మౌలిక సదుపాయాలపై ఏర్పాటయిన కేబినెట్ సబ్ కమిటీకి నిర్దేశించింది. కమిటీ అనేకసార్లు చర్చలను జరిపింది.' ఎందుకు అన్నిసార్లు చర్చలు జరిపాలి సార్? ప్రభుత్వ ఆస్థుల్ని రక్షిస్తామని అంటున్నప్పుడు క్యాబినెట్ సబ్ కమిటీ ఎందుకు చర్చించాలి ఈ విషయాన్ని? వారి బుక్స్‌లోనే ఉన్నాయి. .....

CHAIRMAN : I do not know from where you are quoting this information.

డా.ఎం.వి.మైసూరారెడ్డి : ప్రభుత్వం ఇచ్చిన పేపర్స్ లోనిదే కోట్ చేస్తున్నాను సార్ . క్యాబినెట్ సబ్ కమిటీలో ఒక ప్రపోజల్ ఉంది...

CHAIRMAN : No, No, I am not allowing.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : ఇది ప్రభుత్వ ం ఇచ్చిన రిప్లయ్‌లోనే ఉంది సార్. పోనీ ఫైల్స్ మీ ముందు పెట్టమనండి. బండారం బయటపడుతుంది. మీ ట్రాన్స్‌పరెన్సీ తెలుస్తుంది. ప్రజలందరూ తెలుసుకోవలసిన అవసరం ఉంది.

ఛైర్మన్ : రిప్లయ్‌లో ఏది ఉందో దాని గురించే చెప్పండి.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : సార్, క్యాబినెట్ సబ్ కమిటీలో ఒక ప్రపోజల్ మూవ్ అయింది, which says... the total amout is Rs.570 crores, against an agreement value of Rs.949 crores. Also less han suggested amount of Rs.759 crores..... అంటే ఒక ప్రపోజల్‌ను క్యాబినెట్ సబ్ కమిటీ ముందు పెట్టారు. వాళ్ల కాగితాల్లోనే ఉంది. అందుకని ఇందులో చాలా గోల్‌మాల్ జరుగుతున్నది. ఆ రికార్డుల్ని, ఫైల్స్‌ను మీరు తెప్పించుకోండి. మీరు స్పీకర్‌గా ఉన్నత స్థానంలో కూర్చొన్నారు కాబట్టి నిష్పక్షపాతంగా మీరు ఫైల్స్‌ను మీ దగ్గరకు తెప్పించుకోండి. నా దగ్గర కొన్ని కాగితాలున్నాయి. లేకపోతే నేనే పెడతాను మీరు అంగీకరిస్తే. లేదా మీరు ఫైల్స్ తెప్పించుకొని, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి వాటిని చూపించండి, ఏమి

లేకపోతే, మేమే ప్రజలకు చెపుతాం అయ్యా, ఇందులో ఎటువంటి లొసుగులు లేవు అని మీకు వత్తాసు పలుకుతాం . లేదూ అంటే లేదని చెపుతాం, ఉంటే ఉందని చెపుతాం .మీరు సమున్నత స్థానంలో ఉన్నారు, మీ దగ్గరకు ఫైల్స్‌ను తెప్పించుకోండి. నేనేమైనా వాటిని ఎత్తుకుపోతానా? ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా ఉండాలంటే అది చేయండి.

CHAIRMAN : Anyhow, the Government is going to take action. Let us see what action are they going to take.

డా.ఎం .వి.మైసూరారెడ్డి :ఈ రికార్డులన్నీ వారివే సార్. వారిచ్చినవే. ప్రభుత్వ రికార్డుల్లోనే డీవియేషన్ కనపడుతున్నది.

SRI ASADUDDIN OWAISI : Sir, what about Shamshabad Air-port. They even threatened to withdraw for that.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : క్యాబినెట్ సబ్ కమిటీకి ఎందుకు వెళ్లాలి సార్. ఫైల్స్ మీ ముందు పెట్టమనండి క్లియర్ అయిపోతుంది. ఈ రాష్ట్రం చాల నాశనం అయిపోతున్నది సార్.

CHAIRMAN : Any how, the Cabinet Sub-Committee is going to take some action.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : క్యాబినెట్ సబ్ కమిటీ ఎందుకు పరిశీలించాలి? మన ప్రభుత్వ ఆస్థిని రక్షించుకొనేటప్పుడు .... why there should be a Cabinet Sub-Committee. There is no need for that. The Minister categorically stated that he is not going to reduce the MGA. That itself is an indication and there should no need to have a Cabinet Sub-Committee to look into that.

ఛైర్మన్ : హీ ఈజ్ గోయింగ్ ...

డా.ఎం .వి.మైసూరారెడ్డి : వాళ్ల ఇచ్చిన ఆన్సర్‌లోనే ఉంది సార్, ప్రభుత్వానికి నష్టం వస్తున్నదని. బ్యాంక్ గ్యారంటీ ఎందుకు ఇన్‌వోక్ చేయలేదు? టాస్క్‌ఫోర్స్ సీరియస్ అలిగేషన్స్ చేసింది వాళ్ల ఇంట్లో ఆఫీసు పెట్టారని. ఐ హేవ్ మేడ్ ఏ సీరియస్ అలిగేషన్. కాబట్టి మీరు ఫైల్స్ తెప్పించుకోండి. టాస్క్‌ఫోర్స్, క్యాబినెట్ సబ్ కమిటీకి ఏమి రికమెండ్ చేసిందో చెప్పమనండి. వారి పారదర్శకతను నిరూపించుకోమనండి.

SRI ASADUDDIN OWAISI: Sir, the Chair can order for such a thing.

డా.ఎం .వి.మైసూరారెడ్డి: గ్లోబలైజేషన్ పేరుతో ఎన్నో కంపెనీలు పోతున్నాయి. మీరు ఫైల్స్ తెప్పించమనండి మాకు నమ్మకం కుదురుతుంది. ప్రజలకు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం మాకు కల్గుతుంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : నేను ఇంతకు ముందే చెప్పాను అధ్యక్షా,క్యాబినెట్ సబ్ కమిటీ చర్చిస్తున్నది. ఆ రిపోర్టు రాగానే బ్యాంక్ గ్యారంటీని ఎన్‌క్యాష్ చేస్తాం . ఎటువంటి పరిస్థితిలోనూ మనం అనుకొన్నట్లుగా, జరుగుతున్నటువంటి మార్పులు చేర్పుల వల్ల ఏమి జరిగిందో క్యాబినెట్ సబ్ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నది. కాబట్టి, దాని యొక్క రిపోర్టు ప్రభుత్వానికి రాగానే బ్యాంక్ గ్యారంటీని ఎన్‌క్యాష్ చేయడం జరుగుతుంది.

డా.ఎం.వి. మైసూరారెడ్డి : క్యాబినెట్ సబ్ కమిటీ నాలుగుసార్లు చర్చించవలసిన పని ఏముంది? కేవలం సమస్యను తాత్సారం చేసేందుకే క్యాబినెట్ సబ్ కమిటీ. ఈ సమస్యను నీరుగార్చేందుకే క్యాబినెట్ సబ్ కమిటీ. గత రెండు సంవత్సరాలుగా

ప్రభుత్వానికి ఆదాయం రాకుండా ఉంది. క్యాబినెట్ సబ్ కమిటీ ఎన్ని రోజులు కూర్చుంటుంది? అంత అవసరం ఏముంది? ఇందులో పెద్ద సమస్య ఏమి లేదే? ఇన్ని సార్లు చర్చించవలసిన అవసరం లేదు.

CHAIRMAN:First, let the Cabinet Sub-Commitee submit its report.

డా.ఎం .వి. మైసూరారెడ్డి: ఏమి అవసరం? వైట్ పేపర్ పబ్లిష్ చేశారు. తరువాత 304 క్రింద రిప్లయ్ ఇచ్చారు. ఇవన్నీ ప్రభుత్వ రికార్డులు కావా? సి.ఇ.ఓ.గారే చెప్పారు. 506 కోట్లు రూ.లు అన్నారు. మాకు చాల అనుమానాలు ఉన్నాయి. వాళ్లకు తగ్గించి ఇచ్చే దానికే క్యాబినెట్ సబ్ కమిటీ వేశారా, లేదా? టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్ చెప్పమనండి. ఫైల్ మీ దగ్గర పెట్టమనండి. మేమేమి ఎత్తుకుపోము కదా సార్! ఇది కేవలం ప్రజల్ని మభ్య పెట్టే దాని కోసమే క్యాబినెట్ సబ్ కమిటీ. ఆ కంపెనీ పే చేయవలసిన కిస్తులు పే చేయకుండా ఉండేందుకే వేశారు. ఏదైన డిస్‌ప్యూట్ ఉంటేనే కదా క్యాబినెట్ సబ్ కమిటీ అవసరం . మేము మాకు రావలసిన రెవెన్యూ తగ్గించుకోము, మినిమమ్ గ్యారంటీ అమౌంట్ తగ్గించుకోమని ప్రభుత్వం చెపుతున్నప్పుడు సబ్ కమిటీ అవసరం ఏముంది? టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్‌ను మీ దగ్గర పెట్టమనండి.

CHAIRMAN: The Minister stated that the issue is under the consideration of Cabinet Sub-Committee and let the Committee submit its report.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : పోనీ నన్ను టేబుల్ మీద పేపర్స్ పెట్టమంటారా?

ఛైర్మన్ : పెట్టండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు : నేను చెప్పాను అధ్యక్షా, వాళ్లు అడిగిన అంశాల్ని క్యాబినెట్ సబ్ కమిటీ పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక పంపగానే , అవసరమయితే అన్ని పార్టీల నాయకుల్ని పిలిపించి, చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇందులో దాచవలసిన పని లేదు, దొంగతనం చేసేటటువంటి అవసరం లేదు.

డా.ఎం .వి.మైసూరారెడ్డి : టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్‌ను మా ముందు పెట్టమని చెప్పండి.

CHAIRMAN: Please, let us go into the discussion.

డా.ఎం.వి.మైసూరారెడ్డి : మీరు ఫైల్స్ తెప్పించుకుంటారా?

మ.12.40

టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు చేసినవి నేను చూస్తాను అని మీరంటే నేను కూర్చుంటాను. మనకు చూసే హక్కు ఉంది సార్. శాసనసభకు హక్కు ఉంది. వాళ్లు క్యాబినెట్ సబ్ కమిటీ అయినంతమాత్రాన.... it is not that they are not accountable to us. They are accountable to the Legislature.

CHAIRMAN : The Minister told that all the Floor Leaders should be invited before taking a decision. You can demand the Government for anything. But it is for the Government to accept or not to accept for a particular thing. Kindly resume your seat.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- మనకు హక్కు ఉంది సార్. నేను అడిగేది టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు. ప్రజలకు న్యాయం జరగడానికి, ప్రజల డబ్బు దుర్వినియోగం కాకుండా ఉండటానికి మీకు చూపిస్తే సంతృప్తికరంగా నిద్రపోతాం మేము.

CHAIRMAN : I will refer the matter to the Hon'ble Speaker

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- అన్యాయం అయిపోతుంది. మీకు చూపిస్తే మాకు సంతృప్తికరంగా ఉంటుంది. రికమెండేషన్సు తారుమారు చేశారు. మాకు ఫైల్సు చూపిస్తే మేము థేంక్స్ చెబుతాం. ఫైలు తెప్పించండి, 5 నిమిషాలు చూస్తాం.

CHAIRMAN : Government have that option. You can not question the procedure of the Government.

Dr. M.V. Mysoora Reddy :- Sir, it is not contrary to the policy of the Government. ఇక్కడ ఎయిడ్స్ వచ్చింది. కాకినాడ పోర్టుకి ఎయిడ్స్ వచ్చింది. మీకు ఫైల్ తెప్పించి చూపడానికి ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, సమస్యల్లా గడచిన 2 సంవత్సరాలుగా ఈ కాకినాడ పోర్టు ప్రభుత్వానికి కట్టవలసిన డబ్బు, పోయిన సంవత్సరం రూ.16 కోట్లు అయితే, రూ.3 న్నర కోట్లు కట్టారని అంటున్నారు. కట్టేరో లేదో క్లారిఫికేషను మంత్రి గారు ఇవ్వలేదు.

CHAIRMAN : You can just ask the Government and it is for the Government to accept or not to accept your proposal.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- సంవత్సరాల తరబడి రూ.16 కోట్లు గవర్నమెంటుకు రావలసిన డబ్బు రాకపోతే నిద్రపోతోందా ప్రభుత్వం? చెప్పండి. ఈ సంవత్సరానికి కట్టాల్సిన రూ.18 కోట్లులో ఒక్క రూపాయి కట్టలేదు. రూ.16 కోట్లు, రూ.18 కోట్లు కలిపితే రూ.34 కోట్లు ఈ సంవత్సరం వాళ్లు కట్టాల్సి ఉంది. ఈరోజుకు కూడా అది వసూలు చేసే కార్యక్రమం లేకపోతే మీ వద్ద ఉన్న బ్యాంక్ గ్యారంటీ మొత్తం రూ.30 కోట్లు ఉంది. ఇప్పటికి వాళ్లు కట్టాల్సింది రూ.34 కోట్లు. ఆ బ్యాంక్ గ్యారంటీ కూడా చాలదు. అది ఇమీడియెట్‌గా గవర్నమెంటు టేకోవర్ చేయాల్సిన అవసరం ఉంది. క్యాబినెట్ సబ్‌కమిటీ రిపోర్టు అని టైము వేస్టు చేయడానికి వీలు లేదు.

చెప్పండి అధ్యక్షా, ఇప్పటికి 2 సంవత్సరాల నుంచి ఎందుకు బ్యాంక్ గ్యారంటీ ఇన్‌వోక్ చేయలేదు? రెండు సంవత్సరాలనుంచి రావలసిన డబ్బు క్వార్టరు క్వార్టరుకు వచ్చి వుంటే వడ్డీ ఎంత అయి వుండేది? ప్రభుత్వం వేలాది కోట్లు అప్పులు తెస్తోంది. రూ.10 వేల కోట్లు అప్పులు కడుతోంది. మనకు రావలసిన డబ్బు వసూలు చేయడానికి బ్యాంక్ గ్యారంటీ మీ వద్ద ఉన్నా ఎందుకు ఇన్‌వోక్ చేయలేదు? ఇప్పటికే మనకు రావలసినది రూ.34 కోట్లు వుంటే, బ్యాంకు గ్యారంటీ రూ.30 కోట్లు ఉంటే ఆలస్యం అయితే ఇంకా ఎక్కువ డబ్బు మునిగిపోడానికి అవకాశం ఉంది.

ఛైర్మన్ :- మినిస్టరు గారూ, బ్యాంక్ గ్యారంటీ సీజ్ చేస్తున్నారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, బ్యాంక్ గ్యారంటీ ఉంది. వాళ్లు ఖర్చు చేసిన రూ.35 కోట్లు ఉంది. ఈ ప్రైవేటైజేషనులో ఎట్టి పరిస్థితులలో మనం అనుకున్న విధానికి అనుగుణంగా చేయాలనే ఉద్దేశంతో క్యాబినెట్ సబ్ కమిటీకి రిఫర్ చేశారు. సబ్‌కమిటీ రిపోర్టు రాగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. గ్యారంటీ మనీ ఉంది. వాళ్లు ఖర్చు చేసిన మనీ ఉంది. ఇప్పటివరకూ వాళ్లకు ఇవ్వవలసిన మనీ ప్రభుత్వం వద్ద ఉంది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? సంవత్సరం 9 నెలల నుంచి రావలసిన డబ్బు ఎందుకు రాలేదు? Is it not the responsibility of the Government to collect that amount ?

CHAIRMAN : Let me tell you one thing. Can we immediately commit the Government on this issue ?

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– నో. ఇదేమిటి? ఇమీడియెట్‌గా బ్యాంక్ గ్యారంటీ ఇన్‌వోక్ చేయాలి. ఇప్పుడు చెప్పాలి. ఇమీడియెట్‌గా చేయాలి. ఇప్పటికే సంవత్సరం 9 నెలలు నుంచి రూ.34 కోట్లు రాకపోతే ప్రభుత్వం ఎందుకు వసూలు చేయలేదు? బ్యాంక్ గ్యారంటీ ఎందుకు ఇన్‌వోక్ చేయలేదు? వాళ్లకు వీళ్లకు ఏమిటి సంబంధం?

CHAIRMAN : Government told that they would act on that. First, let them act on that.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– ప్రైవేటైజేషను పేరుతో, లిబరలైజేషను పేరుతో ప్రభుత్వ ఆస్తులను దోపిడీ చేస్తున్నారు. They are plunderers, looters and robbers. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. The file has to be seen by all of us. బ్యాంక్‌గ్యారంటీ ఇన్‌వోక్ చేయండి. మీ వద్ద ఫైలు పెట్టండి. టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సుకి సంబంధించి ఫైలు మీ వద్దకు తీసుకురండి. దయచేసి కానివ్వండి.

శ్రీ నోముల నరసింహయ్య :– తప్పేముంది రికమెండేషన్సు తెప్పించుకోడంలో?

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

డా.ఎం.వి. మైసూరారెడ్డి :– అమ్మా, నాకు అవకాశం ఇచ్చారు. ఎంజివి రూపంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు 3 మాసాల కొకసారి చెల్లించాలి. అటువంటిది 2 సంవత్సరాలైనా రూ.11 కోట్లు మాత్రమే చెల్లించి, మిగతాది పే చేయలేదు. మేము అడిగేది, 3 నెలలకు ఒకసారి పే చేయాలి కాబట్టి, 2 సంవత్సరాలవుతుంది కాబట్టి బ్యాంక్ గ్యారంటీ ఇన్‌వోక్ చేయమని అంటున్నాం. రెండవది, టాస్క్‌ఫోర్సు రూ.947 కోట్లు ఎంజివి ఉంటే, టెలికాంలో చేసిన మాదిరి మినిమం గ్యారంటీని తగ్గించడానికి రికమెండు చేశారని వుంది. ఫైల్సు మీ వద్దకు తెప్పిస్తే మేము చూస్తాము. అడిగే హక్కు మాకుంది. ప్రభుత్వానికి ఎకౌంటబిలిటీ ఉంది. శాసనసభకు చెప్పాల్సిన అవసరం ఉంది. టేబుల్ మీదనైనా పెట్టాలి. లేదా మీ వద్దకు ఫైలు తీసుకురావాలి. టాస్క్‌ఫోర్సు రికమెండేషను లేకపోతే మేము ఏమీ అనము. బ్యాంక్ గ్యారంటీ 3 , 3 కలిపి 6 నెలలు అయిపోయాయి. అయినప్పటికీ ఎందుకు ఇన్‌వోక్ చేయలేకపోతున్నారు? ఈ రెండు క్లారిఫికేషన్సే అడుగుతున్నాము. ఇది చాలా అన్యాయం, అసమంజసం. ప్రభుత్వంలో ట్రాన్స్‌పరెన్సీ ఉంటే ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, అనంతపురంలో రైతుల బాధలు భయంకరంగా ఉన్నాయి. రూ.500 బకాయి వుంటే మోటార్లు, స్టార్టర్లు తీసుకుపోతున్నారు. ఒక బి.సి.కి సంబంధించిన సోదరుడు ఆత్మహత్య చేసుకున్నాడు అవమానం భరించలేక. కేవలం రూ.500 కొరకు.

అధ్యక్షా, దయచేసి ఆలోచించండి. ఇక్కడ మొదటి సంవత్సరం రూ.11 కోట్లు కట్టమంటే కట్టారు. 2వ సంవత్సరం రూ.16 కోట్లు, 3 వ సంవత్సరం రూ.18 కోట్లు కట్టాలి. ఇప్పటికి సంవత్సరం 9 నెలలు అయిపోయింది. అంటే రూ.34 కోట్లు కట్టాల్సి వుంటే ఈ 2 సంవత్సరాలలో వాళ్ల వద్ద ఉన్న బ్యాంక్ గ్యారంటీ ఇన్‌వోక్ చేయలేదు. అది కూడా కేవలం రూ.30 కోట్లు

కూడా లేదు. ఆలస్యం అయితే ఆ బ్యాంక్ గ్యారంటీ కూడా చెల్లదు. అసలు 3 నెలల్లో వసూలు చేయాల్సింది ఎందుకుచేయలేదు? ఆ బ్యాంకు గ్యారంటీ ఎక్స్‌పెయిరీ ఎప్పుడు? దానికి వయబిలిటీ ఉందా? చాలా చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. సంవత్సరానికి రూ.16 కోట్లు, 18కోట్లు అయితే 3 నెలలకు రూ.4 కోట్లు అవుతుంది. ఈ 2 సంవత్సరాలలో ప్రతి 3 నెలలకు నాలుగేసి కోట్ల చొప్పున కట్టాల్సి వస్తే ఎందుకు వసూలు చేయకుండా వున్నారో ఎక్స్‌ప్లనేషను కావాలి. బ్యాంక్ గ్యారంటీకి ఇప్పటికీ వయబిలిటీ వుందా? దీనికి సంబంధించి ఎక్స్‌పెయిరీ కాకుండా ఇంకా లైఫ్ ఉందా? చెప్పాలి.
మ . 12 . 50

దయచేసి ఇది రు 500, రు 50 ల బకాయికి కూడా ఇష్టం వచ్చినట్లు బిహేవ్ చేసి చిన్న చిన్నవాళ్ల ఆత్మహత్యలకు కారణం అవుతున్నారు . వాళ్లకు ఒక న్యాయం, వీళ్లకు ఒకన్యాయం, వెనుకబడిన వర్గాల వారికి ఒకన్యాయం సోకాల్డ్ మల్టీ నేషనల్ కంపెనీలకు ఒక న్యాయం జరుగుతోంది . దయచేసి గమనించండి . He is flouting the agreement for which he is responsible.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : రెవిన్యూ షేర్ ప్రతి మూడు నెలలకు కట్టాలి . ఆ విధంగా ప్రతి మూడు నెలలకు తీసుకుంటున్నాము . రెవిన్యూ షేర్‌కు ఎంజిఏ కు తేడా వస్తే బ్యాంకు గ్యారంటీ ఎన్‌ఫ్యాన్స్ చేసుకోవాలి . మనం ఎంజిఏ బ్యాంకు గ్యారంటీని ఎన్‌ఫ్యాన్స్ చేస్తాము . గ్యాప్ ఎంత బ్యాంకు గ్యారంటీ ఎంత ఎన్‌ఫ్యాన్స్ చేయాలనే డిస్కషన్ ప్రపోజల్ ప్రభుత్వం ముందుకు వస్తుంది . దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది . నిర్ణయం తీసుకునేప్పుడు అందరినీ సంప్రదించి తీసుకుంటాము . ఇందులో దాపరికం లేదు .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఎంజిఏ ఖచ్చితంగా ఎగ్రిమెంట్ ప్రకారం ప్రతి మూడు నెలలకు వసూలు చేయాలి . వారు సభను మిస్‌లీడ్ చేస్తున్నారు . రెవిన్యూ షేర్ ఇస్తుంటే ఎగ్రిమెంట్ లేదా ? ఈ దోపిడీలో మీ భాగం ఎంత పెద్ద పెద్ద వాళ్ల భాగం ఎంతో మంత్రిగారు చెప్పాలి .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : భాగం అనే మాట లేకుండా రెడ్డిగారు మాట్లాడలేరు . భాగం ఎవరెవరికి ఎంత వస్తాయో, ఎప్పుడు వస్తాయో తెలుసుకుందాము . మన రాష్ట్రం మొట్టమొదటిసారిగా పోర్ట్ ప్రైవేటైజేషన్ చేసేప్పుడు మినిమం గ్యారంటీ ఎమౌంట్ లేదు . రెవిన్యూ షేర్ లాస్ వస్తే మాకు ఇంత కంపల్సరీ కావాలని ఎంజిఏ ఎమౌంట్ పెట్టాము . రెవిన్యూ షేర్ రాకపోతే మినిమం గ్యారంటీ కోరుతూ మార్చ్‌కి ఎన్‌ఫ్యాన్స్ చేస్తాము . మార్చి వరకు రు 13 కోట్లు ఇచ్చారు . రెండవది ఈ కారణాల వలన చేయలేదని చెప్పారు . ఎంజిఏ ఎంత డబ్బు కావాలో అంతా కూడా ప్రభుత్వ ఆధీనంలో ఉంది . డిస్కషన్స్ జరుగుతున్నాయి . రెవిన్యూ షేర్ ప్రతి మూడు నెలలకు ప్రభుత్వానికి వస్తున్నది . గ్యాప్ ఏదైనా ఉంటే బ్యాంక్ ఎమౌంట్ నుండి ఎన్‌ఫ్యాన్స్ చేస్తాము .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ ఆస్థులను అన్యాక్రాంతం చేయడం తప్ప మరొకటి కానేకాదు . ఇది చాలా అన్యాయమంటే అన్యాయం . దీనికి సంబంధించి పోయిన సంవత్సరం వారు ఈ ఎగ్రిమెంట్ ప్రకారం రు 16 కోట్లు ఇవ్వాలి . ఇందులో 2, 3 కోట్ల కంటే ఎక్కువ ఇచ్చినట్లు కనిపించడంలేదు . మిగిలినదానికి బ్యాంకు గ్యారంటి ఇన్‌వోక్ చేయాల్సిన అవసరం లేదని వీళ్లు చేయలేదు . టాస్క్‌ఫోర్స్ రికమండేషన్లు మీ ముందు పెట్టమని అడుగుతున్నాము . వీటి రికమండేషన్స్ ఏమిటి ? ఈరోజు క్యాబినెట్ సబ్ కమిటీని అపాయింట్ చేయాల్సిన అవసరం ఏమిటి ? ఎగ్రిమెంట్ ప్రకారం గవర్నమెంట్ ఇంటెన్షన్ ఏదయితే ఎట్టి పరిస్థితులలోను మినిమం గ్యారంటీ తీసివేయము అనే ఉద్దేశ్యం ఉంటే కానిస్టిట్యూట్ చెయాల్సిన అవసరం ఉందా ? చెప్పాలి అధ్యక్షా . ఇది కుదరదు .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః  జరిగిన దానిమీద ప్రభుత్వానికి  కన్సిడరేషన్‌కు వచ్చారు .  సబ్ కమిటీ  రిపోర్టు ప్రభుత్వానికి వస్తే రెవిన్యూ షేర్‌కు రెడ్డిగారు చెప్పినట్లు మూడు నెలలకు ఒకసారి ఇస్తున్నారు . ఎంజిఎ, రెవిన్యూ షేరు గ్యాప్ ఉంటేనే బ్యాంకు ఎన్‌హ్యాన్స్ చేయాల్సిన అవసరం ఉంది . 20 శాతం రు 11 కోట్లు మనకు వస్తుంది . రు 6 కోట్లు ఎన్‌క్యాష్ చేయాలి .  ఈ సంవత్సరానికి సంబంధించి చర్చ చేయాలి . అది కాగానే నిర్ణయం తీసుకుంటాము అని అనేక సందర్భాలలో చెప్పాము .

డా ఎం వి మైసూరా రెడ్డి ః  మంత్రిగారు సెకండ్‌పార్ట్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు . వారి సమాధానంలోనే నికర రాబడి సరిపడినంత లేనందున మొదటి సంవత్సరానికి గాను రు 11 కోట్లు ఎంజిఎ చెల్లించారు . గత నాలుగు సంవత్సరాలు చెల్లించారు . ఈ సంవత్సరాలకు పే చేయలేదు . ఆదాయం పే చేయలేదు . రెవిన్యూ రాబడి పే చేయలేదు . ప్రభుత్వానికి ఈ కార్పొరేషన్ మీద ఎందుకు వల్లమాలిన ప్రేమ ? బ్యాంకు గ్యారంటీ ఉందా లేదా ? ఉంటే ఎందుకు రీవోక్ చేయలేదు ? డిపాజిట్ ఉంది కాబట్టి ఎప్పుడైనా రాబట్టుకుంటాము అంటున్నారు . మేము అడిగేది ఎగ్రిమెంట్ కండిషన్స్ ప్రకారం మొదటి సంవత్సరం రు 11 కోట్లు పే చేశారని చెబుతున్నారు . మిగతా రెండు సంవత్సరాలది బ్యాంకు గ్యారంటీ ఇన్వోక్ చేయాలి . స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను .  బ్యాంకు గ్యారంటీ ఉందా ? ఉంటే డిపాజిట్ ఎంత ?  ఉంటే ఉందని చెప్పండి లేకపోతె లేదని చెప్పండి . ఉంటే ఎందుకు ఇన్వోక్ చేయలేదు ? ఇన్వోక్ చేయకపోతే ఎందుకు అంత వల్లమాలిన ప్రేమ ? సబ్ కమిటీ టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్ మీ దగ్గరకు పంపమని చెబితే అది చెప్పకుండా మంత్రిగారు సమయం దాటవేసి మేము సమయ వృధా చేశామంటే మేము ఏమి చేస్తాము . మేము సమయం ఎందుకు వృధా చేస్తాము ?  ఆ ఫైలు, టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్ మీదగ్గరకు పంపమనండి . ఫ్లోర్ లీడర్లందరికీ చూపమనండి .  మీ దగ్గర బ్యాంకు గ్యారంటీ ఉందా ? ఉంటే ఎందుకు ఇన్వోక్ చేయలేదు . సబ్ కమిటీ పరిశీలించిన రికమండేషన్స్ అడుగుతున్నాము . రెండవది బ్యాంకు గ్యారంటీ . సబ్ కమిటీ ముందు ఉంది కాబట్టి బ్యాంకు గ్యారంటి చేయము, మా దగ్గర డబ్బు ఉంది కాబట్టి కండిషన్స్ ప్రకారం 3 మాసాలు అయితే బ్యాంకు గ్యారంటీ రీవోక్ చేయాలి .  టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్ తెప్పించమనండి . రెండు నిముషాల సమాధానం .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః నేను చెప్పాను అధ్యక్షా, మొదట బ్యాంకు గ్యారంటీ రు 11 కోట్లు ఎంజిఎ ఇచ్చారు . రెండవదానికి ఈ కారణాల వలన  ఇవ్వలేకపోతున్నామని రీ కన్సిడరేషన్‌కు వచ్చింది .    రెవిన్యూ షేర్ తీసుకుంటున్నాము . గ్యాప్ ఎంజిఎ కలక్ట్ చేసే అవకాశం ఉంది . డబ్బు పూర్తి ఆధీనంలో ఉంది .  సబకమిటీ రిపోర్టు ప్రకారం నిర్ణయం తీసుకుంటాము . దానిని మీ అందరికీ తెలియజేస్తాము .

డా ఎం వి మైసూరా రెడ్డి ః బ్యాంకు గ్యారంటీ గురించి పల్లెత్తు మాట్లాడరు .  ఉందా లేదా అని అడిగాను . టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్ ఫైల్ మీ దగ్గరకు పంపమని అంటున్నాము .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః బ్యాంకు గ్యారంటీ ఉంది . ఇష్యూ ఫైనలైజ్ కాగానే బ్యాంకు గ్యారంటి వసూలు చేస్తాము .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః ఇప్పటికీ ఎన్‌క్యాష్ చేయకపోవడం తప్పు .  బ్యాంకు గ్యారంటీ ఎప్పటికి ఎక్స్‌పైర్ అవుతుంది ? చెప్పండి . కనీసం ఇప్పుడయినా ఎన్‌క్యాష్ చేస్తారా ? క్యాబినెట్ సబ్ కమిటకి సంబంధించిన రిపోర్టు, ఇంతకుముందు తుమ్మల నాగేశ్వర రావుగారు మద్యానికి సంబంధించిన అమ్మకం వచ్చినపుడు ఆ ఫైల్స్‌కు కూడా టేబుల్ మీద

పెట్టమన్నపుడు అనవసరంగా రెండురోజుల హౌస్ సమయం వృధాచేశారు . రెండు రోజుల తరువాత ఒప్పుకున్నారు . ఇప్పుడు కూడా అడిగేది అదే . దయచేసి టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్ ఏదయితే ఉన్నాయో మీ ముందు ఉంచమనండి . అది ఒక డిమాండు . దానికి సంబంధించిన బ్యాంకు గ్యారంటీ ఈ రోజయినా ఫోర్స్‌లో ఉంటే రు 30 కోట్లు ఇప్పటివరకు ప్రభుత్వానికి రావలసిన రాబడి రోజుకు 30 కోట్లకు వడ్డీ ఎంత అవుతుందో లెక్కవేద్దాము . పెద్దగా వడ్డీ లెక్కలు రావుగానీ, ఈ వడ్డీ ఎందుకు వసూలు చేయలేదు ? ఇప్పటికి సంవత్సరం 9 మాసాలు అయింది . సంవత్సరం 9 మాసాలకు 30 కోట్లకు వడ్డీ ఎంత ? వడ్డీతో కలిసి బ్యాంకు గ్యారంటి ఇన్వోక్ చేయాల్సిన అవసరం ఉంది . ఎందుకు చేయడం లేదు ? రెండవది ఫైల్సు స్పీకర్‌గారి దగ్గర పెడతారా ? ఇది ఖచ్చితంగా పెట్టాలి, ఇది ప్రజలకు సంబంధించిన డబ్బు . రు 500 కరంటు బిల్లు కట్టకపోతే అన్యాయం చేస్తున్నారు . నాశనం చేస్తున్నారు, ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి చేస్తున్నారు . ఇక్కడ మీకు సంబంధించిన వాళ్లు, ప్రభుత్వానికి సంబంధించిన వాళ్లు మల్టీ నేషనల్స్ కోట్లు దోచుకుంటున్నా మీరు మాట్లాడరు .

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : మొదటి సంవత్సరం 2001 వరకు పే చేశారు . తరువాత తీసుకోవలసిన ఎమౌంట్, రెవిన్యూ షేర్ మూడు మాసాలకు ఒకసారి 20 శాతం వస్తుంది . కట్టలేమని చెబుతున్నారు . దీనిని సబ్ కమిటీ చర్చిస్తున్నది . ఒకవేళ సబ్ కమిటీ రిపోర్టుకు, ఎంజిఏ కు తేడా ఉంటే రు 16 కోట్లు కూడా ఎన్‌క్యాష్ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంది . మార్చి వరకు ఎన్‌ఫోర్స్‌లో ఉంది . ప్రభుత్వానికి ఏ విధమైన ఇబ్బంది లేదు .

మ.1.00

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, రు.16.00 కోట్లు ఈ మార్చికి సంబంధించింది కాదు. 2001 మార్చి నాటికి రు.16.00 కోట్లు ఇవ్వాల్సి వుంటే, 2002 మార్చి నాటికి మరొక రు.18.00 కోట్లు ఇవ్వాల్సి వుంది. ఎందుకండీ అన్యాయంగా సభను తప్పుదోవ పట్టిస్తారు? నో, దీసీజ్ నాట్ కరెక్ట్. మొత్తం రెండు సంవత్సరాలకూ కలిపి రు.34.00 కోట్లు అవుతుంది. మీ దగ్గర బ్యాంకు గ్యారంటీ వుంటే ఎందుకు ఎన్‌క్యాష్ చేయలేదో దయచేసి చెప్పవలసిన అవసరం వుంది. ఫైల్స్‌ను మీ ముందర పెట్టడానికి ఆయనగారు ఒప్పుకోలేదు. ఫైల్స్ మీ ముందర పెడితే అసలు అందులో ఏమేమి వున్నాయో మాకు తెలుస్తుంది కదా? నిజంగా అవి పారదర్శకంగా జరిగి వుంటే మాకు తెలుస్తాయి కదా?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : ప్రభుత్వం ఏదైనా కొత్త నిర్ణయం తీసుకునే అవకాశం వుంటే పెడతానని అన్నాను. ఇంతవరకూ ప్రభుత్వం ఏ నిర్ణయమూ తీసుకోలేదు. We are acting as per the agreement. దాని మీద కట్టలేమని వారు వచ్చారు. ఎందుకు కట్టలేకపోతున్నారనేది ఎగ్జామిన్ చేయమని చెప్పాము. ఎగ్జామిన్ చేసిన తరువాత ప్రభుత్వానికి నివేదిక వస్తే, దాని మీద క్షుణ్ణంగా చర్చించే అవకాశం తీసుకుంటాము.

**DR. Y.S. RAJASEKHAR REDDY:** This is totally double talk. డబుల్ టాక్ కాకపోతే మరేమిటి? ఇంతకంటె అన్యాయమైన విషయం మరొకటి వుండదు. అధ్యక్షా, మీరు కావాలంటే రికార్డ్స్ చూడండి. మాకు ఎం.జి.ఎ. తీసివేసే ఉద్దేశ్యమే లేదని అంటారు. అటువంటి ఉద్దేశ్యం లేకపోతే ఎందుకు ఈ విధంగా క్యాబినెట్ సబ్ కమిటీ ముందుకు పంపించవలసిన అవసరం ఏముంది? సరే, క్యాబినెట్ సబ్ కమిటీకి పంపించారే అనుకోండి. ఆ క్యాబినెట్ సబ్ కమిటీ మీకు బ్యాంకు గ్యారంటీ ఇన్‌వోక్ చేయవద్దని స్టే ఆర్డర్ ఇచ్చిందా? వారు స్టే ఆర్డర్ ఇవ్వకపోతే, మీకు అసలు ఎం.జి.ఎ. తీసివేసే ఉద్దేశ్యమే లేకపోతే ఎందుకు

ఇంతవరకు బ్యాంక్ గ్యారంటీని ఇన్‌వోక్ చేయలేదు? దీనికి స్పెసిఫిక్‌గా జవాబు రావాలి. క్యాబినెట్ సబ్ కమిటీకి పంపించామని అంటున్నారు, మేము డిసైడ్ చేసే వరకు ఈ బ్యాంక్ గ్యారంటీని ఇన్‌వోక్ చేయవద్దని అన్నారా? అసలు ఎందుకు చేయలేదు?

న్యాయంగా ఎవరైతే గవర్నమెంటుకు రావలసిన డబ్బును వసూలు చేయలేదో వారిపైన ఖచ్చితంగా చర్య తీసుకోవాలి. హు ఈజ్ రెస్పాన్సిబుల్ ఫర్ దిస్? దీనికి ఒక పద్ధతంటూ వుండవలసిన అవసరం లేదా? ఎవరైతే వసూలు చేయాలో, వారు ఇంతవరకూ వసూలు చేయనందుకు చర్య తీసుకోవాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : ఈ ఎం.జి.ఎ. మీదనే వారు ప్రభుత్వం ముందుకు వచ్చారు. దాని మీద నిర్ణయం తీసుకోమని క్యాబినెట్ సబ్ కమిటీకి ఈ ఇష్యూను రిఫర్ చేసాము. ఆ నిర్ణయం వచ్చేదాకా ప్రభుత్వానికి రావలసిన అమౌంట్ ప్రభుత్వ ఆధీనంలోనే వుంటుంది, ఎప్పుడైనా ఎన్‌క్యాష్ చేసుకోవచ్చు. దీని మీద నిర్ణయం తీసుకోగానే ఎన్‌క్యాష్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : ఇది చాలా అంటే చాలా అన్యాయం. ఒక విషయాన్ని ఆలోచించాలి. మినిమమ్ గ్యారంటీ అమౌంట్ అనేది ఏ క్వార్టర్‌కు ఆ క్వార్టర్ రావాలి. అలా రావాలనేది వారి ఓన్ స్టేట్‌మెంట్‌లోనే వుంది. ఫస్ట్ ఇయర్‌లో " As the gross income was not adequate the concessionaire paid MGA of Rs.11.00 crores for the first year. " అని ఇచ్చారు. అగ్రిమెంట్ ప్రకారం ఇవ్వవలసిన అవసరం వుంది. రెండవ సంవత్సరంలో పూర్తిగా 4 క్వార్టర్లు, 3వ సంవత్సరంలో 3 క్వార్టర్లు, మొత్తం ఈ రెండు సంవత్సరాలకు సంబంధించి 8 క్వార్టర్లలో 7 క్వార్టర్లు అయిపోతున్నాయి. 7 క్వార్టర్లకు సంబంధించిన ఎం.జి.ఎ. వసూలు చేయవలసిన అవసరం ప్రభుత్వానిది. ఎవరైతే వసూలు చేయలేదో అది వారి తప్పు. అకౌంటబిలిటీ ఎక్కడుందని అడుగుతున్నాను. గవర్నమెంట్ కాని, క్యాబినెట్ సబ్ కమిటీ కాని వసూలు చేయవద్దని స్టే ఆర్డర్ ఇచ్చిందా అనేది చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : ప్రతి మూడు నెలలకు వారికి ఎంత రాబడి వస్తుందో, మనకు అంతా షేర్ వస్తుంది. ఎం.జి.ఎ. ఎక్కువ వుంటే, అది తీసుకుంటాము, ఎక్కువ ఇది వుంటే ఇది తీసుకుంటాము. ఆ డిఫరెన్స్‌ను ఎన్‌క్యాష్ చేయవలసిన అవసరం వుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : డిఫర్డ్ ఎం.జి.ఎ. ఎంతుందో మీరు చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : మీరే చెప్పండి.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : నేనేమైనా మంత్రినా చెప్పడానికి? డిఫరెన్స్ అమౌంట్ ఎంత, రెవిన్యూ షేర్ ఎంత? మొదటి సంవత్సరం ఎంత, రెండవ సంవత్సరం ఎంత, 3వ సంవత్సరం రెవిన్యూ షేర్ ఎంత, మినిమమ్ గ్యారంటీ ఇచ్చింది ఎంత? రెవిన్యూ షేర్ అనేది ఎందుకు పెట్టారు, మినిమమ్ గ్యారంటీ ఎందుకు పెట్టారు? మనకు నష్టం రాకుండా వుండడానికి మినిమమ్ గ్యారంటీ పెట్టారు. అటువంటప్పుడు మినిమమ్ గ్యారంటీ నుంచి రెవిన్యూ షేర్‌ను సెపరేట్ చేస్తారేమిటండీ? రెవిన్యూ షేర్ డజ్ నాట్ అరైజ్. రెవిన్యూ షేర్ మినిమమ్ గ్యారంటీ అమౌంట్‌కి పైకే వుంటుంది కాని రెవిన్యూ షేర్ మినిమమ్ గ్యారంటీ షేర్ క్రిందకు వచ్చే అవకాశాలే లేవు. వారు మోసం చేయవచ్చుననే ఉద్దేశ్యంతో ఎం.జి.ఎ. అగ్రిమెంట్ పెట్టుకున్నారు. మినిమమ్ గ్యారంటీ పైకి వచ్చేది రెవిన్యూ షేర్ అవుతుంది క్రిందకు వచ్చేది రెవిన్యూ షేర్ కానే కాదు. మీరే చూసి చెప్పండి 3 సంవత్సరాలదీ. రు.11.00 కోట్లు చూపించారు.

శ్రీ కె.చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఈ విషయానికి సంబంధించి ప్రతిపక్షాలు గంటసేపటి నుంచి చెబుతున్నాయి. మైసూరా రెడ్డిగారు కూడా అడిగారు. టాస్క్‌ఫోర్స్‌కు సంబంధించిన ఫైల్స్‌ను స్పీకర్‌గారి ముందర పెట్టడానికి అభ్యంతరం ఏమిటి? పూర్తి స్థాయిలో పారదర్శకతతో వుంటామని గవర్నమెంట్ చెబుతుంది. When the House wants to know, what is the objection of the Government?

శ్రీ టి.నాగేశ్వర రావు : ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. అందుకనే ప్రభుత్వానకి పంపించాము. సబ్ కమిటీ ఆ నివేదికను ప్రభుత్వానికి అందించలేదు. అందించిన తరువాత ప్రభుత్వం ఏమైనా నిర్ణయం చేయదలచుకుంటే, అందరి ముందర తీసుకుంటాము. అందులో దాపరికం లేదు. We are acting as per the agreement.

శ్రీ నోముల నర్సింహయ్య : మేడమ్, నాకు హాఫ్ మినిట్ టైమ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : ఐదుగురు సిగ్నెటరీలు ఇంకా మాట్లాడాలి. No, I will not allow.

శ్రీ నోముల నర్సింహయ్య : దీనివల్ల ప్రజలందరికీ నష్టం, మనకు నష్టం, ప్రత్యేకించి అపోజిషన్‌కు నష్టం. వన్ అండ్ హాఫ్ అవర్స్ టైమ్ వేస్ట్ అయింది.

తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, గంటన్నర నుంచి ఇదే విషయంపై చర్చ జరుగుతోంది. నేను అడుగుతున్నాను, ఈ గవర్నమెంట్ హౌజ్‌కు రెస్పాన్సిబుల్ కాదా? రికార్డ్స్ చైర్ ముందు పెట్టమని అడుగుతున్నాము, ఎందుకు పెట్టరు? మాట్లాడితే మీరు పారదర్శకత అంటారు. ప్రతిపక్షం వారు పదేపదే అడుగుతుంటే, ప్రభుత్వం మాత్రం మేము నిర్ణయం తీసుకోలేదంటే ఎట్లా? You are responsible to the House.

**SRI ASADUDDIN OWAISI:** This House is more important than the Cabinet Sub Committee. Is the Cabinet Sub Committee superior to the august House? Let them be placed in the Speaker's chamber so that all the opposition leaders can inspect them.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు : రెవిన్యూ షేర్ రు.3.50 కోట్లు ఏ సంవత్సరానికి రావలసింది ఆ సంవత్సరానికి వచ్చింది. ఎం.జి.ఎ. కట్టమని మేము అడుగుతున్నాము. వారు కట్టలేమనే ఇష్యూతో ప్రభుత్వం ముందుకు వచ్చారు. సబ్ కమిటీ స్టడీ చేస్తోంది. ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు ఇక్కడ అందరికీ చెప్పి తీసుకోవడం జరుగుతుంది. కావలసిన అమౌంట్ బ్యాంక్ గ్యారంటీ వుంది. అది ఎప్పుడైనా ఎన్‌క్యాష్ చేయవచ్చు. ఏ నిమిషంలో అయినా చేయవచ్చు. ప్రభుత్వానికి వచ్చే లాభం ఏమటి, నష్టం ఏమిటి అనేది బేరీజు వేసుకున్న తరువాతనే నిర్ణయం తీసుకుంటాము.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : సమస్య ఇంత తీవ్రంగా వుంటే, ఇట్లా అయితే ఎట్లా?

మేడమ్ స్పీకర్ : అందుకనే 20 నిమిషాలు ఇవ్వవలసింది ఒకటిన్నర గంటలు ఇచ్చాను. సమస్య తీవ్రతనుబట్టి టైమ్ కూడా పెంచాను.

మ. 1.10

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః సమస్య తీవ్రమయినది. ప్రజా ప్రాముఖ్యంగల సమస్య ఇది. ఒక విషయం గమనించాలని మనవిచేస్తున్నాను. అసలు ఈ ఎల్ అండ్ టి కంపెనీకి ఈ కాకినాడ పోర్ట్‌ను అప్పజెప్పడానికి ముఖ్యమయిన కారణం మిగిలినవారికన్నా వీరు ఎక్కువ రిటర్న్ ఇస్తామన్నారు. 22శాతం కన్నా ఎక్కువ అన్నారు. మొదటి కంపెనీ 22 శాతం ఇస్తామంటే, వీరు 20 శాతం ఇస్తామన్నారు. వీరు చేసే టర్నోవర్ ఎక్కువ కాబట్టి 20 శాతంకన్నా 22 శాతం ఎక్కువ అన్నారు. ఫైన్. మేము ఆ రోజే అడిగాము. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీతరపున అడిగాము. టర్నోవర్ వారిది ఎక్కువ కాబట్టి వారి నుండి రిటర్న్ వస్తుందనే పద్ధతి కుదరదు. కనీసం మినిమం గ్యారంటి అనేది ఒకటి ఏర్పాటు చేయండని అంటే, ఈ యంజిఏ ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి సంవత్సరానికి అగ్రిమెంట్ ప్రకారంగా ఎంజిఏ వారు కట్టారు. రెండవ సంవత్సరంలో మొదటి, రెండు, మూడు, నాలుగవ క్వార్టర్, మూడవ సంవత్సరంలో ఒకటి, రెండు, మూడు క్వార్టర్స్‌మొత్తం రెండు సంవత్సరాల్లో ఏడు క్వార్టర్స్ అయినాయి. ఏడు క్వార్టర్స్‌కి సంబంధించి మొత్తం ఇవ్వని ఎంజిఏ ఎంత? నాకు తెలుసు అది రు.30 కోట్లకన్నా తక్కువ ఉండదు. వారి దగ్గర బ్యాంక్ గ్యారంటి రు.30 కోట్లు ఉందని అంటున్నారు. ఇంకో నాలుగు రోజులుపోతే రు.30 కోట్లు చాలదు. బ్యాంక్ గ్యారంటికి చాలని పరిస్థితి ఉంది.

ఇప్పటికయినా ఇంతవరకు మినిమం గ్యారంటి వసూలు చేయకపోవడం తప్పు. వసూలు చేయని అధికారి మీద చర్య తీసుకోవాలి. ప్రభుత్వం ఏమయినా స్టే ఇచ్చిందాబోర్డ్ అథారిటికి లేకపోతే, వీరి డిపార్ట్‌మెంట్, మినిమం గ్యారంటి అమౌంట్‌ని ఇవ్వకపోయినా అడగవద్దని ఓరల్‌గా అన్నారా? లేకపోతే ఇన్‌రైటింగ్ అడిగారా, స్టే ఇచ్చారా చెప్పమనండి. Government has to come out transparently. Government has to come out clean. Let the House know the exact position. The House has to be taken into confidence. ప్రభుత్వం ఈ విషయంలో ట్రాన్స్‌పరెంట్‌గా వ్యవహరించాలి. ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించాలి. ఫైల్ పెట్టమంటే పెట్టడం లేదు. చేయవలసిన పని చేయమంటే చేయనంటారు. ఇది ఎక్కడి న్యాయం?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః మొదటి సంవత్సరం రు.11 కోట్లు ఎంజిఏ తీసుకోవడం జరిగింది. రెండవ సంవత్సరంలో రు.16 కోట్లు రావలసిన రెవెన్యూషేర్‌లో రు.3.50 కోట్ల రెవెన్యూషేర్ ఇచ్చారు. మిగతాది ఈ కారణాలవల్ల కట్టలేమని అంటే దానిని సబ్ కమిటి ముందు రెఫర్ చేశాము. ప్రభుత్వం ఇంతవరకూ ఏ నిర్ణయం తీసుకోలేదు. ఇప్పుడు సబ్ కమిటి నిర్ణయం రాగానే ఏ రకమయిన చర్య తీసుకోవాలో ఆ చర్య తీసుకుంటాము. ఐఎస్‌పి, కెబిపి మెట్టమొదటిసారిగా ప్రైవేటీకరణ చేసిన పోర్టు. ఆరోజు దానికి ఎందుకు ఇవ్వలేదు, దీనికి ఎందుకు ఇచ్చారనీ, ఈనాడేమో రెండిటికి కలిపి ఎందుకు ఇచ్చారని అంటున్నారు.-ఈనాటివరకూ ప్రభుత్వానికి నష్టం వచ్చేది ఒక్కటి కూడా చేయలేదు. వచ్చిన ప్రపోజల్స్‌ని పరిశీలిస్తున్నాము. సబ్‌కమిటి రిపోర్ట్ వచ్చిన తరువాత నిర్ణయాలు చేయవలసివస్తే అందరితో సంప్రదించి తీసుకుంటాము. ఎంజీఏ ప్రభుత్వ ఆధీనంలో ఉంది.

డా.యం.వి. మైసూరారెడ్డిః ఆ రోజు ఈ కంపెనీకి ఇవ్వడంలో పూర్తిగా రెవెన్యూ ఇంత పెంచాము కాబట్టి ఇంత శాతం ప్రకారంగా ఇస్తామంటే, మళ్లీ మోసం జరుగుతుందనే ఆనాడు ఎంజిఏ పెట్టారు. 1989.99కి రు.11 కోట్లు, 1999.2000కి రు.16 కోట్లు, 2000.01కి రు.20 కోట్లు అంటే ఇప్పటికి రు.36.47 కోట్లు. 2001.02 కి రు.20 కోట్లు రావాలంటే, ఒక క్వార్టర్

పోయినా మిగతా క్వార్టర్ తీసుకున్నా దాదాపు రు.14 కోట్లు అవుతుంది. దాదాపు రు.50 కోట్లు రావలసి ఉంటే, కేవలం రు.11 కోట్లు ఇస్తే బ్యాంక్ గ్యారంటి కూడా ఎవోక్ చేయకుంటే ఎలా? కనీసం టాస్క్‌ఫోర్స్ ఏమి రెకమెండ్ చేసిందో ఆ ఫైల్ పెట్టమంటే పెట్టడం లేదు. ఇది ప్రజాస్వామ్యమా, పారదర్శకతా? వారికే వదలిపెడతాము. మాకు ఖచ్చితంగా వీటికి సమాధానం కావాలి.

సమాధానం అంటే ,వారు రెవెన్యూ రికవరి చేసామంటున్నారు. ఆ రెవెన్యూ రికవరిఅనేది లేదు. మినిమం గ్యారంటి పే చేస్తూ పోవాలి. ఆ పైన వస్తే రెవెన్యూ రికవరి మీద షేర్ వస్తుంది కానీ క్రింద ఎలా వస్తుంది. ఇంత రెవెన్యూ వస్తుంది, మేం ఇంత ఇస్తామని అంటే కాదు. రు.1630 కోట్లు ఇస్తాము, మినిమం గ్యారంటి రు.947 ఇస్తామన్నారు. అంటే రు.1600 కోట్లు పెద్దదా, రు.947 కోట్లు పెద్దదా? రు.947 కోట్లు మినిమం గ్యారంటి అవుతుంది. రు.947 ప్రకారంగా అయితే 1998.99లో రు.11 కోట్లు రావాలి. 1999.2000లోరు.16 కోట్లు రావాలి. 2000.01లో రు.20 కోట్లు రావాలి. 2001.02లో రు.20 కోట్లలో 1/4వ వంతు పోతే రు.15 కోట్లు అవుతుంది. మొత్తం దాదాపు రు.50 కోట్లకు పైన రావాలి. రు.60 కోట్లకు రు.50 కోట్లు బాకీ ఉన్నారు. రు.11 కోట్లు పే చేశారు. మిగతాది రు.50 కోట్లకు బ్యాంక్ గ్యారంటి ఇన్‌వోక్ చేయకుండా సబ్‌కమిటికి ఇవ్వడానికి ఎందుకు వస్తుంది.

ఇక్కడ రెవెన్యూ షేరింగ్ రాదు. రు.560 కోట్లకు ప్రపోజల్ పంపించామని ఆ కంపెనీ సిఇవొగారు చెప్పిన విషయం హిందూ పేపర్లో వచ్చింది.వారు ఇచ్చిన ప్రపోజల్ కాల్ అటెంషన్‌లో చెప్పారు. అందుకే అనుమానం ఉందని చెబుతున్నాము. టాస్క్‌ఫోర్స్ రెకమెండేషన్‌కూడా తగ్గించడానికి టెలికామ్ ఇండస్ట్రీలో మాదిరి చేయడానికి రెకమెండేషన్స్ చేశారని చెబుతున్నాము. ఇక్కడ ప్రభుత్వం రికార్డ్ చూపిస్తున్నాము. ఆ ఫైల్ తీసుకువచ్చి చూపించమంటున్నాము. ఎందుకు తీసుకురారు. రు.50 కోట్లు ప్రభుత్వానికి ఈదినానికి షేర్ చేయవలసి ఉంటే, ప్రభుత్వానికి ఇవ్వకుండా రెవెన్యూ రు.2 కోట్లు తీసుకున్నారని అంటున్నారు. రెవెన్యూ షేర్ ప్రశ్న లేదు.

ఎంజిఏ అనేది మినిమం గ్యారంటి అమౌంట్ అంటే అది మినిమం బేస్ లైన్, దాని పైన ఆదాయం అంటే రెవెన్యూ షేర్ వస్తుంది. మినిమం గ్యారంటి మాత్రమే పే చేసి తీరాలి క్వార్టర్లీ పే చేయాలి. ఈ రోజు ఒక క్వార్టర్‌పోయినా, మిగతాది రు.50 కోట్లు రావాలి. రు.50 కోట్లకు సమాధానం చెప్పకుండా మంత్రిగారు దాటవేస్తారు. ఇది 304 రిప్లయి. ఈ సభకు వ్రాతపూర్వకంగా పెట్టేది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః మైసూరారెడ్డిగారు చెప్పింది రు.50 కోట్లు, అది కాదు. మొదటి సంవత్సరం రు.11 కోట్లకు మినిమం గ్యారంటి తీసుకొని రెండవ సంవత్సరానికి రు.16 కోట్లలో రు.3.50 కోట్లు రెవెన్యూ షేర్ వచ్చింది.రెవెన్యూషేర్ ఎక్కువుంటే మినిమం గ్యారంటి తీసుకోము.రెవెన్యూషేర్ మినిమం గ్యారంటికన్నా తక్కువుంటే మినిమం గ్యారంటి తీసుకుంటాము. అందుకు దానిమీదనే వారు ప్రపోజల్‌తో వచ్చారు. దాని మీద చర్చ జరిగింది. దాని మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. తీసుకునేప్పుడు సంప్రదించి తీసుకుంటాము. ఏమీ హైడ్ చేయడం లేదు.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మాకు మీరి సంప్రదింపులు అవసరం లేదు. మినిమం గ్యారంటి అమౌంట్ ఖచ్చితంగా తీసుకోవాలి. రెవెన్యూ షేర్‌కన్నా ఎక్కువ ఉంటే తీసుకోవలసిన అవసరం లేదు. రెవెన్యూ షేర్‌కన్నా ఎంజిఏ ఎక్కువ ఉంటే

తప్పకుండా తీసుకోవాలి. మరి ఎందుకు తీసుకోలేదు. ఈ రోజు కాదు. 2000 సంవత్సరం ఏప్రెల్ 1 నుండి, 2001 సంవత్సరం ఈ 9 నెలలకు ఎందుకు తీసుకోవడం లేదు. దీని జవాబు లేకపోతే ఎలా? వారు ఇవ్వవలసిన డబ్బు ఇవ్వాలి. 2000 ఏప్రెల్ 1 నుండి జూన్ వరకు క్వార్టర్లీ రు.4 కోట్లు ఇవ్వాలి. వారు కేవలం రు.80 లక్షలు ఇచ్చినట్లు వారు చెప్పిన లెక్కల ప్రకారంగా తెలుసు. మిగిలిన రు.3.20 లక్షలు ఆ రోజే వసూలు చేయాలికదా. ప్రతి క్వార్టర్‌కి డబ్బు వసూలు చేయవలసి ఉంటుంది. బ్యాంక్ గ్యారంటి ఇన్‌వొక్ చేయాలి. ఎందుకు చేయలేదు. ఎవరు బాధ్యులు, ఎవరి మీద చర్య తీసుకుంటారు. ఏమయినా వారు స్టే ఆర్డర్ ఇచ్చారా, సబ్ కమిటి నుండి స్టే ఆర్డర్ వచ్చిందా. వారు చేయవలసిన పద్ధతి ఏమి చేయకుండా ఉంటే ఎలా వీలవుతుంది.
మ.1.20

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, అది రూ.16 కోట్లకి పైబడిన అంశం. మినిమం గ్యారంటే అమౌంటుని ఆ సంవత్సరానికి కట్టే పరిస్థితి లేదు. This is the reason అని వారంటున్నారు. అదే మేము ప్రభుత్వానికి, సబ్ కమిటికి నివేదించాలి. సబ్ కమిటి రిపోర్టు ప్రభుత్వానికి అందాల్సి ఉంది. ఫస్ట్ ఇయర్, మినిమమ్ గ్యారెంటీ తీసుకొన్నాము. రెండవది కట్టలేమని చెప్పారు. దానిపైనే నెగోసియేషన్స్ జరిగేది. నెగోసియేషన్స్ జరిగితేనే ప్రభుత్వం యాక్టు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి నివేదిక వస్తేనేకదా మేము ఎన్‌క్యాష్ చేయవలసినది. దీని విషయమై రిపోర్టు రాగానే మేము యాక్ట్ చేస్తామని చెపుతున్నాను. నివేదిక చూసుకోవాల్సిన పని ప్రభుత్వాధీనములో ఉంది. వారు రూ. 35 కోట్లు ఖర్చు చేశారు. ఇవ్వాల్సిన రూ.35 కోట్ల అమౌంటు ఎన్‌క్యాష్ చేసే సొమ్ము ప్రభుత్వ గ్యారెంటీలో ఉంది. గతంలో, ఇచ్చింది లేదన్న ఉద్దేశ్యముతోనే నెగోసియేషన్స్ జరుగుతున్నాయి. ఆ ఇస్యూనే నెగోసియేషన్స్‌కి వచ్చింది. వారు కట్టలేమంటున్నారు. బ్యాంకు ఎన్‌క్యాష్ చేస్తే, ఇబ్బందనంటే అది డిస్కస్ చేస్తున్నాము. దీనిపైన ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. తీసుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు ఏ కారణాల వల్ల తీసుకొవాల్సి వచ్చిందో మీకు చెపే చేస్తామని తెలియజేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఎమ్.జి.ఏ. పైన నెగోసియేషన్స్ అని అనడానికి వీలు లేదు. That question does not arise. This Government cannot make any negotiations on MGA. A solemn assurnce was given to this House. ఎట్టి పరిస్థితిలో, ఈ పార్టీకిఈ కాంట్రాక్టు, ఈ పోర్టుని ధారాదత్తం చేసింది, కనీసం, ఈ ఎమ్.జి.ఎ. వస్తుందనే కదా. వారు చెప్పిన రూ.1600ల కోట్లు వస్తుందా, లేదా అన్నది దేవుడెరుగు. కానీసం ఈ రూ.950 కోట్లు ఖచ్చితంగా ఇవ్వాలన్నది ప్రీ కండీషన్. ఆ ఒక్క కండీషన్ పైన the contract was given to this particular company. దానికి సంబంధించి నెగోసియేషన్స్ జరుగుతున్నాయని అంటే ఎట్లా ? అది కూడా తీసివేయడానికి, నెగోసియేషన్స్ జరుగుతున్నాయంటే ఇది శుద్ధ తప్పు. ఈ హౌజ్‌కి ఇచ్చిన solumn assurance కి వ్యతిరేకంగా పోవడమే. They have no right to enter into negotiations. This Government does not have any such right. మీరు ఒక ఎమ్.జి.ఏ. ఏర్పాటు చేశామన్నారు. ఆ రోజు కాంగ్రెస్ పార్టీ మిగిలిన ప్రతిపక్ష పార్టీలు గట్టిగా అడిగాయి. ఎట్టి పరిస్థితుల్లో 22 శాతం, 20 శాతం కంటే తక్కువ కాదు కదా అని వారు అన్నారు. మరి వారికి ఎందుకు ఇవ్వరు, వీరికెందుకు ఇచ్చారంటే, లేదు, లేదు వీరి ద్వారా వచ్చే నెక్స్ట్ 20 సంవత్సరాలలో రిటర్న్ రూ.1600 కోట్లని అన్నారు. ఆ రూ.1600 కోట్లు వస్తుందో, చస్తుందో దేవుడెరుగు. కనీసం, ఒక ఎమ్.జి.ఏ. ఫిక్స్ చేయాలంటే, ఈ హౌస్ యొక్క నాలెడ్జ్‌తో The MGA fixed was 900 and odd crores. ఈ హౌజ్‌లో పెట్టకుండా, అసలు ఈ ఎమ్.జి.ఏ. ని తీసేసే రైటు, హక్కు this Government does not have. They Government is the custodian of this House. ఈ హౌజ్‌కి ఇచ్చిన solumn assurance కి వ్యతిరేకంగా ఈ గవర్నమెంట్ ఎట్లా వెళుతుంది? ఈ క్యాబినెట్ సబ్ కమిటి పోవడానికి కూడా వీలు లేదు. This is highly irregular. This is highly out of order. At any cost MGA should not be touched. ఇది పూరైన సబ్జక్టు. దీనిపైన ఎమ్.జి.ఏ. తీసేయడానికి ప్రభుత్వానికి అధికారం లేదు. ముందు బ్యాంక్ గ్యారెంటీ ఇన్‌ఓక్ చేయండి. వారు ఇవ్వాల్సిన దాన్ని వసూలు చేయండి. వసూలు చేసినా, ఇంకా తక్కువ ఉంటే, ఫర్దర్‌గా బ్యాంక్ గ్యారెంటీ ఇన్‌ఓక్ చేసే పరిస్థితి లేకపోతే, ఫర్దర్‌గా డబ్బులు వసూలు చేయలేకపోతే They have to terminte the contract. They have to cancel the agreement.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఈ రెవెన్యూ షేర్‌లో ప్రభుత్వానికి నమ్మకం లేకనే, వచ్చినా రాకపోయినా మినిమం గ్యారెంటీ అమౌంటు వసూలు చేసుకొనే ఉద్దేశ్యముతోనే, ఆ కంపెనీ కండీషన్‌ని, ప్రభుత్వం, కోరికతో, వత్తిడితో పెట్టించింది. గతంలో ఎక్కడా, చేసిన వాటికి గానీ, చేయబోయే వాటికి గానీ, ఆ కాలమ్ లేదు. ఒక్క ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమే, కావాలని ఈ అమౌంటుని రక్షించడానికే పెట్టింది. అయితే, దీని విషయంలో, ఆ ప్రపోజల్ కోసం వచ్చారు కాబట్టి ప్రభుత్వం ఒప్పుకోలేదు. ప్రభుత్వం నిర్ణయం చేసేప్పుడు, హౌజ్‌ని కన్ఫిడెన్స్‌లో తీసుకొనే చేస్తుంది. ప్రభుత్వం ఈ హౌజ్‌ని కాదని చేసే ప్రశక్తే లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మమ్మల్ని ఒప్పించాల్సిన పని లేదు. మాతో దాని గురించి మాట్లాడాల్సిన పని లేదు. ఈ హౌజ్‌కి solumn assurance ఇవ్వడం జరిగింది saying that this is the MGA. అది అయిపోయింది. ఎట్టి పరిస్థితుల్లో, ఈ రోజు వారితో చేసుకొనే అగ్రిమెంట్‌లో ఎక్కడైనా చెల్లించలేని పరిస్థితి వస్తే, ప్రభుత్వానికి ధరఖాస్తు చేసుకోవచ్చనే కండీషన్ ఏమైనా ఉందా ? లేదుకదా ? వారు చెల్లించలేకపోతే, వారి బిజినెస్ అనుకొన్న మేరకు జరక్కపోతే, ఆ రోజు, వారు ప్రభుత్వానికి ధరఖాస్తు చేసుకొంటే, ప్రభుత్వం పునః పరిశీలన చేసుకోవచ్చనే క్లాజ్ , కండీషన్ ఆ అగ్రిమెంట్‌లో లేదు కదా. అది లేనప్పుడు నూటికి నూరుపాళ్లు this Government does not have the right. మాతో మాట్లాడాల్సిన పని లేదు. మమ్మల్ని నెగోసియేషన్స్‌కి పిలవాల్సిన పని లేదు. This is the closed Chapter as far as this House is concerned. This Government does not have the right to open the subject of MGA. మీకు ఆ హక్కు లేదు. ఈ ప్రభుత్వానికి హక్కు లేదు. నాకు తెలియక అడుగుతున్నాను, ఈ కంపెనీ వారు పెద్ద ఎత్తున డబ్బిస్తామంటేనే కదా మీరు వారికి ఇచ్చింది. వారిస్తామన్న రూ.1600 కోట్ల గురించి మేము మాట్లాడడం లేదు. ఎమ్.జి.ఏ. రూ.900 కోట్ల రూపాయల గురించే మాట్లాడుతున్నాము. ఆ రూ.900 కోట్లు ఇవ్వలేమని, రూ.9 కోట్లు ఇస్తాము, రూ.6 కోట్లు ఇస్తామని అంటే, వారు చెప్పిందల్లా ఒప్పుకొంటే ఎట్లా ఉంటుంది. Is it correct? మీకసలు రైట్ ఎక్కడ ఉంది. మీకు లేని రైట్‌ని మీరు హషప్ చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా తప్పు. మీరు చేయలేరు. చేయకూడదు. అట్టి పరిస్థితి లేదు. Either you have to cancel the agreement లేకపోతే వారు డబ్బు కట్టాలి. ఇప్పటికి రావాల్సిన డబ్బు వసూలు చేయాలి. లేకపోతే మీ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, తక్కువ డబ్బు వస్తే, మీ పార్టీ కట్టాలి. ఎన్.టి.ఆర్. భవనం అమ్ముతారో, మరి ఇంకేమి అమ్ముతారో మాకైతే తెలియదు.

( అంతరాయం )

అమ్మమంటే ఎందుకంత కోపం. ఇదే హౌజ్‌లో తక్కువ డబ్బు వస్తే కాంగ్రేస్ పార్టీ వారు కడతారా, ప్రతిపక్ష నాయకుల వారు కడతారా అని ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆనాడు ఈ హౌజ్‌లో అడగలేదా, అది చూపించుతాము. ముఖ్యమంత్రిగారే అలా మాట్లాడారు. మేము క్రొత్తగా చెప్పడం లేదు. తక్కువ వస్తే మీరేమైనా కడతారా, కట్టండి. ఈ ఏడు క్వార్టర్స్‌కి ఎంత తక్కువ వచ్చిందో అది మీ పార్టీ నుంచి కట్టండి. మాకభ్యంతరం లేదు. గవర్నమెంట్‌కి రావాల్సిన డబ్బు రావాలి. Either you pay or let them pay.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, వ్యక్తిగతంగా రెడ్డి గారితో మాట్లాడను, కానీ పొలిటికల్ పార్టీ పరంగా, హౌజ్ పరంగా అందరితో సంప్రతింపులు గతంలో ఉన్న అవకాశాల మేరకు నిర్ణయం చేశాము. ఇప్పుడు వచ్చిన పరిస్థితిని క్యాబినెట్ సబ్ కమిటికి నివేదించాము. సబ్ కమిటి ఇచ్చిన నివేదిక ప్రభుత్వం పరిశీలించి, ప్రభుత్వానికి నష్టము లేని రీతిలో ఈ పోర్టుకి నష్టము లేని రీతిగా, ప్రభుత్వాదానియానికి గండి పడనటువంటి రీతిలో నిర్ణయము తీసుకోవాలని ఆలోచిస్తున్నాము. లేకపోతే ఇంత ఆలోచించాల్సిన పని లేదు. Within no minutes we can cancel. క్యాన్సిల్ చేస్తే వచ్చే రిపర్కుషన్స్ ఏమిటి ? ప్రభుత్వానికి

వచ్చే లాభమేమిటి ? మీకుమల్లే ఎప్పటికప్పుడు లెఖ్ఖలు చూసుకొని తీసుకు వెళ్లే రకం కాదు. ఈ రాష్ట్రాన్ని శాశ్వతంగా అభివృద్ధి చేయాలనే కోరికతో we are discussing.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, గతంలో ఈ కన్సార్టియం ఎందుకు ఇవ్వడం జరిగిందన్నది, రూల్ 304 క్రింద చెప్పారు.

మేడమ్ స్పీకర్ :- ఇంతకు ముందు చెప్పారు.

డా.ఎమ్.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, ఇక్కడ ఒక సమస్య ఉంది. ఈ కన్సార్టియం రెవెన్యూ షేర్ పైన రూ. 1636 కోట్లు వస్తుందని అన్నారు. అంత వస్తుందా ? రాదా ? అన్న ఖర్మ కాండ ఎందుకు ? ఇన్ఫ్లేట్ చేశారు. ఇన్ని వందల కోట్లు వస్తుందని అన్నారు. అన్ని వందల కోట్లపైన ఇస్తే రూ. 1636 కోట్లు వస్తుందని చాలా బాగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆనాటి మంత్రిగా పనిచేసిన గోపాలకృష్ణారెడ్డి గారు కూడా సభలో ఉన్నారు. మినిమం గ్యారెంటే రూ. 940 కోట్లైనా రావాలి కదా. ఎందుకు రూ.947 కోట్లు పెట్టారంటే ఎ.డి.బి. ఋణం తీసుకొన్నాము. ఎ.డి.బి. ఋణం అంతా కలిపితే రూ.700 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. కాబట్టి రూ.700 కోట్లు చెల్లిస్తే ప్రభుత్వానికి రూ. 200ల కోట్లు ఆదాయం వస్తుందని, అందుకని కాకినాడ పోర్టుని ఆ కన్సార్టియంకి ఇస్తున్నామని అన్నారు. రెవెన్యూ షేరింగ్ అవి మినిమం గ్యారెంటి పైన వచ్చినప్పుడు, ఆయన ఒక సంవత్సరానికని చెప్పారు. 1999-2000 సంవత్సరాలకు సంబంధించి చెప్పారు. మరి 2000-01, 2001-02 సంవత్సరాలకు సంబంధించి కలిపితే రూ. 50 కోట్లు ఔతుంది. నేను ఇవన్నీ ప్రభుత్వ రికార్డుల నుండే చెపుతున్నాను. ఇంతకంటే తక్కువ రాదు. ఆ రోజు 304 నిబంధనపై సమాధానం చెప్పారు. ఈ రోజు ఐ.ఎస్.పి. మరియు ఎల్. అండ్ టి ఉన్నాయి. కాబట్టి ఎల్ అండ్ టి కి కట్టబెట్టినట్లు మాట్లాడుతున్నారు.
మ.1.30

ఆల్‌పార్టీస్ ఒప్పుకుంటే నేను కెబిపికే యిస్తాను, డిఫరెన్సు ఏదయినా నష్టము వస్తే కాంగ్రెసు పార్టీ భరాయిస్తే నాకు ఎటువంటి అబ్జక్షన్ లేదన్నారు. ఆల్ పార్టీలు కలిపి ఏదయినా షార్ట్ రెవిన్యూ వస్తే ఎక్స్‌పర్ట్ కమిటీ పెడితే వాళ్లే డిసైడు చేస్తారు, ఐఎస్‌పి, కెబిపి రెండింటిని తీసుకుని కెబిపిఐకి యిస్తున్నాము, ఈ బ్యాలెన్స్ కాంగ్రెసు పార్టీ' పే 'చేస్తే నాకు అభ్యంతరం లేదు అన్నారు.

ఇప్పుడు ఈ ప్రకారం మినిమం గ్యారంటీతో వస్తుందని చెప్పారు. ఈ మినిమం గ్యారంటీని కూడా వసూలు చేయడం లేదు. కాబట్టి ఈ రెండు సంవత్సరాలదీ టిడిపి వారు పెట్టుకుంటారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. ఆ విధంగా వాళ్లు చెప్పిందే . అధ్యక్షా, మీరు నిష్పక్షపాతంగా మా రెస్క్యూకు రావాలి . వాళ్లు చెప్పిన దానినే అడుగుతున్నాను. ఇది చాలా అన్యాయం.మినిమం యింత ఇస్తున్నామన్నారు. మినిమం వచ్చిందా? దానిని సబ్ కమిటీకి పంపించాము అంటే ఎలా? ముందు మినిమం పే చేయమనండి. రూ.1636 కోట్లలో బార్గెయినింగ్ అంటే అర్థం వుంది. మినిమం పే చేయాలి. తరువాత సబ్ కమిటీకి పంపించాలి . ముందు మినిమం పే చేయకుండా గ్యారంటీ ఏమిటి? వాళ్లకు కాంట్రాక్టు అప్పజెప్పడానికి, పోర్టు అప్పజెప్పడానికి గుండెకాయలాంటి బేస్ మార్కు, బెంచి మార్కు, మినిమం గ్యారంటీ రూ.967 కోట్లు.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :- అధ్యక్షా, మేము రాష్ట్రం మంచి కోసం ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము. దానికోసం యిటువంటి కార్యక్రమాలను వారు ఏదో విధంగా రాజకీయం చేసి మళ్లీ మభ్య పెట్టి దీనిని తుక్కు చేయాలని తప్ప మరోటి కాదు. ఇందులో ఏ మాత్రం వాళ్లకు కన్సెషన్ యిచ్చింది కానీ, విరుద్ధంగా చేసింది గానీ ఏమీ లేదు. మేము చెప్పిన దానికి

వైరుధ్యంగా ఏమీ చేయలేదు. ఏ రోజు అయినా అప్లికేషను పెట్టుకొనే అవకాశం , ప్రభుత్వం ముందుకు వచ్చే అవకాశం ప్రజా ప్రభుత్వం ముందుకు ఎవరయినా రావచ్చు. అయినా సరే దానిని మేము సీరియస్‌గా డిస్కషను చేయాలని సబ్ కమిటీకి యిచ్చాము. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు. Just in the interest of the State ఏ నిర్ణయము అయినా తీసుకుంటాము. మీకు లాగా దగాకోరు విధానాలతో మేము ప్రభుత్వాన్ని అమ్మము, నాశనం చేయము.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :– అధ్యక్షా,

మేడమ్ స్పీకర్ :– రాజశేఖర రెడ్డి గారూ, మీరు అడిగారు. వారు చెప్పేది చెప్పారు. ఇప్పటికే గంటన్నర అయింది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :– అధ్యక్షా, టాస్క్ ఫోర్స్ రెకమెండేషన్స్ పెట్టమని అంటే పెట్టడం లేదు. ప్రభుత్వానికి రావలసిన డబ్బు వసూలు చేయడం లేదు. ఇది ఎలాగండీ? ఇది ఎలాంటి న్యాయం? ప్రభుత్వం తను చేయవలసిన విధానాలు నిర్వహించక పోయినా, వాటిని గురించి మేము అడిగితే , అది రాజకీయం అనడమేనా? ప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాల నుంచి రూ. 16 కోట్లు, రూ.20 కోట్లు కలిపి రూ. 36 కోట్లు వసూలు చేయవలసివుంటే , కేవలం మూడున్నర కోట్ల రూపాయలను వసూలు చేసింది. ఇంకా రూ. 30 కోట్ల పైన ప్రభుత్వానికి రావలసి వుండగా , ప్రభుత్వం దానిని వసూలు చేయకపోతే మేము దానిని గూర్చి అడిగితే దానిని రాజకీయం చేయడం అంటే ఎలా? వీరి ఉద్దేశ్యం ఎలా వుందంటే అపోజిషన్ పార్టీ ఎమ్‌ఎల్ఏలకు జీతభత్యాలు యిస్తున్నారు. అదేదో తిని నోరుమూసుకుని కూర్చోండి అన్నట్లు వుంది. ఎప్పుడయినా హౌస్‌కు వచ్చినా వారికి భజన చేయండి అనా? మీరు రావలసిన డబ్బు ఎందుకు వసూలు చేయలేదని అంటే అది రాజకీయం చేయడం అంటే మేము ఏమి చేయాలండీ? మాకు ఏమీ అర్థం కావడం లేదు. మేము హౌస్‌కు ఎందుకు రావడం ? జీతభత్యాలు తీసుకోవడానికీ, హౌస్‌కు వచ్చి నోరుమూసుకుని కూర్చోవడానికా? మీకు భజన చేయాలా? ఇదెక్కడి న్యాయం ?

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :– రెడ్డిగారూ, తిని కూర్చోమని చెప్పడం లేదు. ఏదయినా మంచి జరిగితే , యింకా మంచి చేయాలని చెప్పి , హౌస్ ద్వారా మంచి సజషన్స్ వస్తాయని దీనిని యిక్కడ పెట్టాము. మీరు మంచిని ఎప్పుడు ఒప్పుకున్నారు? హైటెక్ సిటీ ఆగిపోవాలి, బిజినెస్ స్కూల్ ఆగిపోవాలి, పోర్ట్ ట్రస్ట్, ప్రయివెటైజేషన్ ఆగిపోవాలి. ఒక మంచి పని ఈ రాష్ట్రంలో జరుగుతూ వుంటే ఆ పార్టీ అనధికారంలో వున్నప్పుడు ఎప్పుడయినా ఒప్పుకుందా? వాళ్లు అధికారంలో వున్నప్పుడు ఏదయినా ఒక మంచి కార్యక్రమాన్ని తలపెట్టారా? సర్వస్వం అమ్ముకున్నారు.

అవినీతిపాలయిన పార్టీ మళ్లీ అదే ఆలోచనతో ముందుకు వస్తోంది. ఇంతవరకూ ఒక్క పైసా కూడా అగ్రిమెంట్ ప్రకారం వారికి ఎక్కడా ధారాదత్తం చేయలేదు. మొట్టమొదట పోర్ట్ ప్రైవేటైజేషన్‌లో మేము మినిమం గ్యారంటీ అమౌంటు పెట్టాము. దానిని వసూలు చేయడానికి నెగోసియేషన్ పెట్టాము. దానిని వసూలు చేయడం జరుగుతోంది. మేము ఎంజిఏ ని ఇప్పటివరకూ రెఫర్ చేయడానికి ధారాదత్తం చేయడానికి నిర్ణయం తీసుకోలేదు. అటువంటి అసాధారణ పరిస్థితులు వస్తే హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని సెట్రైట్ చేయడానికి, పోర్టును బాగు చేయడానికి , రాష్ట్రం బాగు పడడానికి ఆలోచిస్తాము తప్ప , మీకు మాదిరి తెగనమ్ముకొనడానికి మేము సిద్ధంగా లేము. ఒప్పుకోము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :– అధ్యక్షా, హైటెక్ సిటీ పెట్టి ఈ రాష్ట్రానికి సంబంధించిన , ఇన్ఫర్మేషను టెక్నాలజీకి సంబంధించిన, ఎక్స్‌పోర్ట్స్‌కి సంబంధించినవి గత నాలుగు సంవత్సరాలుగా పెరిగాయో, తరిగాయో అన్న విషయాలు దేశానికంతటికీ తెలుసు. మూడు సంవత్సరాల క్రితం దేశంలో ఐ టి ఎక్స్‌పోర్ట్ విషయంలో మూడవ స్థానంలో వున్న దేశం, ఈ నాడు అయిదవ స్థానంలోకి వచ్చింది. అది అందరికీ తెలిసిందే. ఊరికే ఏది చెపితే అది మీ సొద వినడానికి ఎవరూ సిద్ధంగా

లేము. ఇక్కడ ప్రశ్న – గడచిన సంవత్సరం, 9 నెలలుగా ప్రతి మూడు నెలలకు వసూలు చేయవలసిన రూ.4 కోట్లు గాని, రూ.5 కోట్లు గాని మీరు ఎందుకు వసూలు చేయలేదు? దానికి బాధ్యత వద్దా? మీకు బాధ్యత లేకపోతే, మీరు చేయలేదని అడిగితే, మమ్మల్ని రాజకీయం అంటారు. రాష్ట్రం బాగుపడితే మేము చూడలేమని, మాకు రాష్ట్రం బాగు ఇష్టం లేదని అంటారా? ఇది చాలా తప్పు. రాష్ట్రాన్ని అమ్ముతూ వుంటే ఈ విధంగా అమ్ముకోవడం తప్పని అంటున్నాం తప్ప వేరే ఏమీ అనడం లేదు. రాష్ట్రాన్ని ఈ విధంగా హోల్‌సేల్‌గా, రీటెయిల్‌గా ఎక్కడపడితే అక్కడ అమ్మవద్దంటున్నాం. ఆ కార్యక్రమాన్ని చేయవద్దంటున్నాం తప్ప మరొకటి కాదు. మీరు వసూలు చేయవలసిన డబ్బు ఎందుకు వసూలు చేయలేదు? మా వద్ద ఉన్న బ్యాంకు గ్యారంటీ ఎందుకు ఇన్‌వోక్ చేయడం లేదని అడుగుతున్నాం. అదెలా వీలవుతుంది? టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు ఎందుకు వారు మీ ముందు పెట్టడం లేదు? ఇది గట్టిగా అడిగాము. దానిలో ఏముంది? ఇంత మొండిగా కూర్చోవలసిన అవసరం ఏమొచ్చింది? ఇంతకు ముందు కూడా ఇదే మంత్రి గారు రెండురోజులు ఇదే విధంగా జరిపి, జరిపి మీ వద్దకు వచ్చి, బయట పడ్డారు. ఇందులో ఏముందనో బయట పెట్టడం లేదు. ఏమైనా ఆ రోజు తెలిసిపోయింది. కాగా నెలకు ఎక్సైజు కొనుగోలులో, మద్యం కొనుగోలులో రూ.18 కోట్లు మీరు అధికంగా పే చేశారు. ఇప్పుడూ అదే కానీయండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :– ఇప్పుడు చాలా సందర్భాలలో వాళ్లు అడిగిన దానికి సూటిగా జవాబు చెప్పాము. ఎప్పుడూ కూడా వారు మంచికి రారు. మేము రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా గెలిచాము. వారు చెప్పినదాన్ని చెప్పినట్లే చేస్తే, అన్నింటినీ నాశనం చేస్తూ, ఎప్పటికప్పుడు ఇబ్బంది పడుతూ, ప్రభుత్వాన్ని నాశనం చేయము. మేము చేతులు కట్టుకుని మీరు అరిచినట్లు, మీరు బెదిరించినట్లు, మీరు బ్లాక్‌మెయిల్ చేసినట్లు, ఈల్డ్ కాము. మీరు చెప్పినట్లు వింటే,ఈ రాష్ట్రంలో ఏ ఒక్క కార్యక్రమం జరగదు.

దీనికి వచ్చిన ఇబ్బంది వల్ల నెగోసియేషన్ చేస్తున్నాము. ఏదైనా, ఎంజిఐ కు మా వద్ద ఉన్న అమౌంటు ఎన్‌క్యాష్ చేసే అవకాశం ఉంది. పోయినసారి, రూ.16 కోట్లు మినిమం రెవెన్యూ షేర్ ఉంటే, రూ. 3 కోట్లు వచ్చింది. మిగతా రూ.13 కోట్లు డ్యూ ఉంది. ఇది కూడా ప్రభుత్వం అధీనంలోనే వుంది. ఇంతవరకూ టాస్క్ ఫోర్సు నిర్ణయం మీద, సబ్ కమిటీ నిర్ణయం మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. సబ్ కమిటీ నిర్ణయం ప్రభుత్వానికి రాలేదు. ప్రభుత్వ నిర్ణయాన్ని హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకుని చేస్తామని చెబుతున్నాను. ఇక అంతకంటే ఏమీ చేయాలో నాకు అర్థం కావడం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :– అధ్యక్షా, హౌస్‌ను కాన్ఫిడెన్సులోకి తీసుకోవలసిన పని లేదు. డబ్బు వసూలు చేయాలంటే, ఏదేదో చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టాస్క్ ఫోర్సు రిపోర్టు పెట్టాలి. ఈరోజుకు రావలసిన బకాయిలు వసూలు చేయాలి. అంతవరకూ ఒప్పుకునే సమస్య లేదు. రావలసిన డబ్బు ఎందుకు వసూలు చేయడం లేదు? అల్టిమేట్‌గా మీ మోటివ్ ఏమిటి? దానికి జవాబు చెప్పాలి. చెప్పకపోతే ఎలా వీలవుతుంది? మమ్మల్ని బ్లాక్ మెయిల్ అంటారు. మేమేం చేశాం? మేమేం చేయగలం? అలా చేయగల సమర్థత మాకుందా అని అడుగుతున్నాను. గవర్నమెంటుకు రావలసిన డబ్బును వసూలు చేయమని చెబుతున్నాం. అలా అడిగితే మమ్మల్ని బ్లాక్ మెయిల్ చేశామంటున్నారు. టాస్క్‌ఫోర్సు రిపోర్టు స్పీకరు గారి ముందు పెట్టండి. ఆ కార్యక్రమం గురించి అడిగితే మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారా? ప్రజాస్వామ్యాన్ని కాపాడండి. గవర్నమెంటుకు రావలసిన సొమ్ము వసూలు చేయండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :– టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు మీద సబ్ కమిటీ నిర్ణయం చేయలేదు. సబ్ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి వస్తే, ప్రభుత్వం ఏదైనా నిర్ణయం చేయాలంటే హౌసుని కాన్ఫిడెన్సులోకి తీసుకుని చేస్తాము.

మ.1.40

ప్రభుత్వం ఏ నిర్ణయమైన చేయవలసివస్తే హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకొని చేస్తామని చెబుతున్నాను. ఇంతవరకు ఏ నిర్ణయం చేయలేదు. నిర్ణయం చేయకుండా తీసుకొని వాళ్ల ముందు పెట్టమంటే ఏమి పెట్టను?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఎంజిఏ విషయంలో సబ్ కమిటీకి పంపించవలసిన అవసరంలేదు . చాలా క్యాటగ్యారికల్‌గా చెప్పాము. ఈ హౌస్‌లో డిస్‌కషన్ జరిగిన తరువాత అది తీసివేయడానికి సబ్‌కమిటికి అధికారంలేదు, ప్రభుత్వానికిఅధికారం లేదు. అది చేయడానికి వీలులేదు. అది కాకుండా మిగిలినవి ఏమున్నావుంటే మాట్లాడమని చెప్పమనండి. ఇంతలోపల ప్రభుత్వానికి రావలసిన డబ్బు వసూలు చేయమని చెప్పండి. ఎంజిఏ ఈజ్ ఆల్‌రెడీ బైగానిక్ చాప్టర్. వాళ్ల దగ్గర డబ్బు వసూలు చేయకపోతే అగ్రిమెంటు టెర్మినేట్ చేయవచ్చు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ప్రభుత్వానికి ఎప్పుడైనా ఎవరు చెప్పిన పరిశీలించాల్సిన బాధ్యత ఉన్నది. పరిశీలిస్తామని చెప్పాను. దాని మీద తుది నిర్ణయ తీసుకోలేదు అని చెబుతున్నాను. ఎంజిఏ ప్రభుత్వానికి రావలసిన ఎమౌంట్ ప్రభుత్వ ఆధీనంలో ఉంచామని చెబుతున్నాను. దాని మీద వాళ్లు నెగోషియేషన్సుకు వచ్చారు. ప్రభుత్వాన్ని అపీల్ చేశారు. ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదు తీసుకొంటే హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటాము.

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారు మీరు అదే చెబుతున్నారు. మంత్రిగారు అదే చెబుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, టెలిఫోన్ డిపార్టుమెంటు వారు పొరపాటుగా టెలిఫోన్ బిల్లు నాకు అధికంగా వచ్చింది అనుకుందాము. టెలిఫోన్ బిల్లు ఎక్కువ వచ్చినా ముందు కట్టి మళ్లీ అపీల్‌కు వెళ్లమంటారు. ఎంజిఏ విషయంలో ప్రభుత్వం మహాప్రభో, ఖచ్చితంగా ఇవ్వవలసిన డబ్బు వసూలు చేయండి, తరువాత ఏమున్నా వుంటే మాట్లాడుకోండి అంటే ఎంజిఏ విషయం కాకుండా మేము ప్రజాస్వామ్య బద్ధంగా చేస్తాము, ఎన్నికైన ప్రభుత్వం, ప్రజాస్వామ్యంగా ఎన్నికైంది దోచుకోడానికే కదా అంటే ఏమిటి? దయచేసి చెప్పండి. ఇది ఎక్కడ న్యాయమో? దోచుకోడానికి కాదు ప్రజాస్వామ్యంగా ఎన్నికైంది. దోపిడి జరుగుతోంది అయ్యా, ఈదోపిడిని అరికట్టండి, ప్రభుత్వానికి రావలసింది వసూలు చేయండి అంటే చేయకపోతే ఎలా? ఇది చాలా అన్యాయం . ముందు అయితే రావలసిన డబ్బు వసూలు చేయండి, రెండవది టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు సభముందు ఉంచమనండి. ఈ రెండు ఖచ్చితంగా చెప్పాలి. పూర్తి వాస్తవాలు రావలసిన అవసరం ఉంది.

డా. ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మేము ఎన్ని మార్లు టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు మీ దగ్గర పెట్టమంటే పెట్టమంటే పెట్టకుండావున్నారు. చాలా మొండిగా ఉన్నారు. నేను మీకు పంపిస్తాను. మేమే పెడతాము, ఆయనకు గొడవెందుకు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, జరిగింది జరిగినట్లుగా వాస్తవాలు సభ ముందు ఉంచుతాను. వాళ్లు రాజకీయాలు చేసుకొంటే చేసుకోమనండి. మేము రాజకీయానికి లోబడి ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వ పరంగా దానిని రక్షించకొని ఆదాయానికి గండిపడకుండా చూసుకోవాలి ఆ రకంగా చూసుకుంటాము. వాళ్లకి డెమోక్రసీ మీద విశ్వాసం లేకపోతే నేను చేయగల్గింది ఏమిలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చినటువంటి ప్రపోజల్సు క్యాబినెట్ సబ్ కమిటీ రెవ్యూ చేసి ప్రభుత్వానికి ఏమన్నా నివేదికి ఇస్తే అందులో వాస్తవా, వాస్తవాలు గమనించి హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకొని నిర్ణయం తీసుకుంటాము. ఎంజిఏ ప్రభుత్వ ఆధీనంలో వుంది, ఎన్‌క్యాష్ చేయవచ్చు, దాని మీదనే నెగోషియోషన్సు జరుగుతున్నాయి కాబట్టి చేయలేదు.

డా. ఎం .వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి సిగ్గు వస్తుంది టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు 294 మంది ఎంఎల్‌ఏలకు పంచుతాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు మేమే పంపుతాము. బ్యాంక్ గ్యారెంటీ ఇన్‌ఓక్ చేయమంటే అది కూడా చేయకపోతే ఎట్లా? టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు పెట్టమంటే, పెట్టం , పెట్టం , పెట్టం అన్నారు. కనీసం ఈ పని అన్నా చేయమన్నాము.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు మీద ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నాను. దాని మీద ఏమైనా నిర్ణయం తీసుకుంటే ఏ కారణాల వల్ల తీసుకున్నామని చెప్పి పెడతాము. టాస్క్‌ఫోర్సు మీద క్యాబినెటే సబ్ కమిటీ నిర్ణయం తీసుకోవాలి, అక్కడ తీసుకున్న తరువాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి, ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకొని మీకు చెప్పి చేస్తామని చెబుతున్నాను. ఇంకా ఏమి కావాలో నాకు అర్థం కావడం లేదు.

డా.వై.ఎస్ .రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ 30 కోట్ల రూపాయల మీద నెలకు రూపాయి పావలా వడ్డీ వేసుకున్నా 45 లక్షల రూపాయలు నష్టం వస్తావుంది. ప్రభుత్వం వసూలు చేయవలసిన డబ్బు వసూలు చేయడం లేదు, ఎందుకు చేయలేదో చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ప్రభుత్వ నిర్ణయానుసారం రావలసింది వసూలుచేయడానికి సిద్ధం అని చెబుతున్నాను. ఏదీ వదిలిపెట్టే ప్రశ్నే లేదు. కాబట్టి ఆ ఇష్యూ మీదనే డిస్కషన్ ఉంది కాబట్టి ఆ డిస్కషన్ ఫైనలేజ్ చేసిన తరువాత సబ్‌కమిటీ రిపోర్టులో మీకు ఏమైనా అభ్యంతరాలు వుంటే ప్రభుత్వం ముందు హౌస్‌లో పెట్టి చేస్తది.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వానికి ప్రతి నెల వడ్డీ రూపేణా 45 లక్షల రూపాయలు నష్టపోతున్నారు వసూలు చేయవయ్యా అంటే చాలా మొండి వైఖరితో మాట్లాడుతున్నారు, ఇది న్యాయమా? మీ రు చెప్పండి అధ్యక్షా, ఎంజిఐ విషయంలో క్యాబినెట్ సబ్ కమిటీ అవసరం లేదు, అది హౌస్ ముందు పెట్టవలసిన పనిలేదు, మాకు చెప్పవలసిన పనిలేదు. ప్రభుత్వానికి రావలసిన డబ్బు వసూలు చేయండి. మీ బాధ్యత నిర్వహించండి . ఆ కార్యక్రమం చేయమంటే చేయకపోతే ఎలా?

మేడమ్ స్పీకర్: రెండు గంటలు అయినది అండీ, 45 నిముషాలు నుంచి రాజశేఖరరెడ్డిగారు అదే చెబుతున్నారు, అలగే మంత్రిగారు అదే చెబుతున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, ప్రభుత్వం ఏదైనా నిర్ణయం చేసేటప్పుడు దాని రిలవెంటు పేపర్సు అన్నీ పెడతాము. ఎంజిఐ ఎంతవరకు వసూలు చేయాలి, ఎంతవరకు వసూలు చేస్తాము నిర్ణయం చేయలేదు కాబట్టి టాస్క్‌ఫోర్సు రికమెండేషన్సు, సబ్ కమిటీ రిపోర్టు ప్రభుత్వానికి వస్తే మీ ముందు పెట్టడానకి నిర్ణయ ం తీసుకుంటే తప్పకుండా అన్నీ పేపర్లు సభ ముందు ఉంచుతాము.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రతి నెల 45 లక్షల రూపాయలు వడ్డీ రుపేణా నష్టపోతున్నారు. ఇప్పటికి 2 సంవత్సరాలు అయిపోయింది. అసలు ఈ సమస్య క్యాబినెట్ సబ్ కమిటి ముందుకు తీసుకు పోవలసిన అవసరం లేదు.

తీసుకుపోతామంటారు ఇది ఎక్కడ న్యాయం అధ్యక్షా, ఈ హౌస్‌యొక్క రైట్ ను రాష్ట్ర ప్రజలయొక్క రైట్సును ప్రొటెక్టు చేయవలసిన బాధ్యత మీది, అవునా? కాదా? ఇంత అన్యాయంగా, ఇంత రిజిడ్‌గా పోతున్నది, మీరు న్యాయం చేయండి.

మేడమ్ స్పీకర్: నిర్ణయం చేసేటప్పుడు హౌస్‌ని కాన్ఫిడెన్సులోకి తీసుకుంటామని అన్నారు కదా?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ హౌస్‌లో మాతో చర్చించవలసిన పనిలేదు. వాళ్లు చేయవలసింది అల్లా ఎంజివి వసూలు చేయవలసిన బాధ్యత వున్నది. ప్రతినెల 45 లక్షలరూపాయల వడ్డీ పోతున్నది. దీని గురించి మాట్లాడమంటే మేము ఏమి చేయము, మా సంగతి ఇంతే, మేము అధికారంలోకి వచ్చింది, మేము చెప్పింది చేస్తాము, మీ చేతనైంది చేసుకొండి మీకు ఇది న్యాయమా, ఇది ప్రజాస్వామ్యమా, ప్రజాస్వామ్యంలో ఇదే పద్ధతి వ్యవహరిస్తారా, ఈ హౌస్‌లో ఒకసారి పూర్తిగా డిసైడ్ అయిపోయిన తరువాత ఇది తిరగతోడే రైట్ ఎవరు ఇచ్చారు? అసలు రైటు లేని విషయంలో వీళ్లు రైట్ తీసుకుంటారా? They are trying to exercise their right which they do not have పెద్ద, పెద్ద ప్రభుత్వ ఆస్థులు అన్నీ పోతున్నాయి, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పోయింది. కాకినాడ పోర్టు పోయింది, షుగర్ ఫ్యాక్టరీస్ అన్నీ పోతున్నాయి, కోపరేటివ్ స్పినింగ్ మిల్సు అన్నీ పోతున్నాయి.

మ.1.50

కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ అన్నీ మూతపడుతున్నాయి. ప్రైవేటైజేషన్ పేరుతో ఈవిధంగా ధారాదత్తం చేసేందుకే ప్రజలు ఈ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారా? గత ఎన్నికల్లో ప్రజలు వీరికి అధికారం కట్టబెట్టింది ఈవిధంగా దోపిడీ చేయబడటానికా? ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తున్నారు, ధారాదత్తం చేస్తున్నారు, అమ్ముకుంటున్నారు, తెగనమ్ముతున్నారు, ఇదెక్కడి న్యాయం?

మేడమ్ స్పీకర్: నిర్ణయం తీసుకునేప్పుడు హస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామంటున్నారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: దీనిని హౌస్‌లో చర్చించవలసిన అవసరమే లేదు. This is not negotiable at all. Minimum Guarantee Amount తప్పకుండా ఇవ్వాలి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: రాష్ట్ర ప్రజల ప్రయోజనాల దృష్ట్యా మేము తీసుకునే నిర్ణయం ఆయనకు వ్యక్తిగతంగా అవసరంలేకపోతే నాకేమీ అభ్యంతరంలేదు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఏవిధంగా చేయాలో ఆవిధంగా చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఎంతసేపైనా వారు ఆవిధంగా మాట్లాడుతుంటే మీరైనా తప్పక మా రెస్క్యూకు రావాలి. గతంలో ఈ ఇష్యూ డిస్కషన్‌కు వచ్చినప్పుడు ప్రభుత్వం తరపున మంత్రిగా గోపాలకృష్ణారెడ్డిగారు ఉన్నారు. ఎమ్.జి.ఎ. నెగోషియబుల్ కాదనే విషయం వారు హౌస్‌కు చెప్పవలసిన అవసరం ఉన్నది.

*శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: ఆరోజు వీరేమన్నారంటే దాంట్లో చాలా ఎక్కువ వస్తుందని, ఎంతో తినేసినట్లు చెప్పారు. ఈరోజు నష్టం వస్తుందని, ఏ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వం చెబుతోంది. నష్టం వచ్చినప్పటికీ చెవులుపిండి దీనిని వసూలు చేయాలంటున్నారు. ఆరోజు చాలా వస్తుందంటే మీరు చెప్పినవారికే ఇస్తామని చెప్పాము. ఈరోజు మేము ఏ నిర్ణయమూ

చేయాలేదన్నా ఏదో చెబుతున్నారు. There is no prima facie case. సి.బి.ఐ. డైరెక్టర్‌గారు కూడా ఇక్కడే ఉన్నారు. They want to make a nuisance out of it.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఐ.ఎస్.పి.కి ఇస్తే రూ.1636 కోట్లు వస్తుంది, రూ.237 కోట్లు పెట్టుబడి వస్తుంది కాబట్టి వారికే ఇస్తామని ఆనాడు వారు మొండిగా చెప్పారు. రూ.1636 కోట్లు ఎమ్.జి.ఎ. వస్తుందో, రాదోనని రూ.947 కోట్లుగా ఎమ్.జి.ఎ.ను వారే మార్చి ఫిక్స్‌చేశారు. ఆ ఎమ్.జి.ఎ. రాలేదని, మీరే చెప్పారు కదా అని అనటంలేదు. సబ్‌కమిటి ఎందుకు? మీరు ఫిక్స్‌చేసిన ఎమ్.జి.ఎ.నే మరలా టచ్ చేయాల్సిన అవసరం ఏమిటి? నష్టం వచ్చినా, లాభం వచ్చినా ఆయన కట్టి తీరాల్సిందే. కేబినెట్ సబ్ కమిటి ఎందుకని ప్రశ్నిస్తున్నాను. దానిని ఫామ్ చేయాల్సిన అవసరంలేదు. రూ.947 కోట్లు ఇస్తామన్నారు, అది ఇవ్వమనండి. వేలంపాట, దాని లభ్యత లోపలే ఉన్నప్పటికీ, రాయితీ ఒప్పందం ద్వారా వ్యవసాయ కార్గోలను నిర్వహించడానికి వారిని అనుమతించలేదని, నేచురల్ గ్యాస్‌నుండి పవర్ ప్లాంట్‌కు విధానం మార్పువల్ల నాఫ్తా దిగుమతి తగ్గిందని వారు అభ్యర్థించిన మీదట సబ్ కమిటి వేశామని మీరు అంటున్నారు. సబ్ కమిటి వేయవలసిన అవసరం లేదని మేమంటున్నాము. మినిమమ్ గ్యారంటీ ఫిక్స్‌చేసిన తరువాత సబ్ కమిటి అవసరమే లేదు. మీ టాస్క్‌ఫోర్స్‌వారు రివైజ్ చేసి రికమండేషన్స్ ఇచ్చారు. ఈరోజు మేము ఈ ఇష్యూ లేవనెత్తకపోతే మీరు దొంగచాటుగా చేసుకునేవారు. కాదనేట్లయితే ఫైల్స్ అన్నీ సభలో పెట్టండి. మొండి వైఖరి అవలంభిస్తున్నారు. వీరి వైఖరి కుక్కలు గోడల వెనుకనుండి భౌభౌ అని అరచి దగ్గరకు వెళితే తోకముడిచినట్లుగా ఉంది.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: మినిమమ్ గ్యారంటి ఎమౌంట్ మీద వారి ప్రపోజల్స్ వచ్చాయి. దానిపై కేబినెట్ సబ్ కమిటి నిర్ణయం చేయాలి. టాస్క్‌ఫోర్స్ రికమండేషన్స్ ఉన్నాయి. మేము వాటిగురించి కూడా ఆలోచన చేయాలి. ప్రభుత్వ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తాము. ఏదైనా నిర్ణయం తీసుకునేప్పుడు హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటాము. ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదు. దీనిపై ఇన్నిసార్లు చెప్పాల్సిన అవసరం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: గోపాలకృష్ణారెడ్డిగారు ఆనాడు మంత్రిగా ఉన్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయమని వారు ఆనాడు చెప్పారు. ఎమ్.జి.ఎ. ఫిక్స్‌చేసిన విషయం వాస్తవమా, కాదా? అది చెప్పమంటే ఆ ఒక్కటి తప్ప మిగిలినవన్నీ చెబుతున్నారు. ఎమ్.జి.ఎ. ఫిక్స్‌చేసినప్పుడు మంత్రిగా తమరే కదా ఉన్నది. అది ఒప్పుకుంటారా? వారు ఉన్నప్పుడు ఎమ్.జి.ఎ. ఫిక్స్‌చేయటం జరిగింది. అది వసూలు చేసే బాధ్యత ఇప్పుడు ఉన్న మంత్రిది. గవర్నమెంట్‌కు రావలసిన డబ్బు వసూలు చేసే బాధ్యత ఈ మంత్రిది. ఆవిధంగా వసూలుచేయకపోతే మోసం చేసినట్లు కాదా? ఇది దగా కాదా? ఇది దోపిడీ కాదా? ఇదెక్కడి న్యాయం? టైమ్ అయిపోయింది. అయినప్పటికి సుమారు 21 నెలలనుండి వసూలుచేయటంలేదు. బ్యాంక్ గ్యారంటీ ఇన్‌వోక్ చేయరు. ఇదెక్కడి న్యాయం? ఇందులో ఏదో మతలబు ఉండి ఉండాలి కదా? లేకపోతే ఎందుకు వసూలుచేయరు? ఒక్క నెల కరెంట్ ఛార్జీలు కట్టకపోతే, టెలిఫోన్ బిల్లు కట్టకపోతే ఊరుకోపటంలే దు. కరెంట్ బిల్లు కట్టకపోతే స్టార్టర్లు, మోటార్లు పీక్కుపోతారు. ఇదెక్కడి న్యాయం? చిన్నచిన్నవారిని పట్టుకుంటున్నారు. కోట్ల రూపాయలు ఇవ్వాల్సిన వారు డబ్బులు ఇవ్వకపోతే దానిగురించి పట్టించుకోకుండా ఉండటం ఎక్కడి న్యాయం?

శ్రీ కె. విద్యాధరరావు: మేడమ్. ఒక్క నిమిషం మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: విద్యాధరరావుగారూ, మీ సబ్జక్ట్ కూడా వస్తుంది. మీరు అప్పుడు జవాబు చెబుదురుగాని. ఇప్పటినుండే ఎందుకు తొందరపడతారు? రూ.200 కోట్లు ఇండియన్ సిమెంట్స్‌కు అప్పనంగా ఇచ్చిన విషయం కూడా మాట్లాడతాము. ఎమ్.జి.ఎ. అనేది this is not a negotiable instrument at all. దీనికి సంబంధించి నెగోషియేన్స్‌కు

పోకూడదు.  Cabinet Sub-Committee cannot dwell on it.  గవర్నమెంట్‌కు రావలసిన డబ్బు వసూలుచేయరు.  ఆ రెండు విషయాలు చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:   నా ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్‌గురించి కూడా మాట్లాడతామన్నారు, చాలా సంతోషం, మాట్లాడమనండి.  మా ప్రభుత్వం స్పష్టంగా we have taken a decision. We have announced and we have gone on record number of times stating that wherever there is investment, wherever we feel that there is better management, technological know how and technology, we are going to privatise. And today, it is the concept which is accepted all over the world. Even my friends who are sitting in the Opposition and finding fault with privatisation very well know that in the States where the Congress is in power, they have also adopted the system of privatisation. And our neighbouring State has gone on record and said that they will privatise. Now the issue is with regard to minimum guarantee and the reasons as to why it has not been revoked. The Hon'ble Minister has gone on record and stated that we have taken minimum guarantee to protect the property and the income of the State Government. We have not compromised on that. A representation has been given by the private agency to consider their case as they had incurred some losses. It is being examined. When the Congress was in power, had they not examined and considered such cases. How can they find fault with us? They are just trying to politicise the issue and are trying to blackmail the people. They have to realise that we have adopted privatisation and finally, it is the people who are going to judge us. Well, they have been repeatedly and repeatedly debating the same point.  Only two Members have been raising the issue again and again. Answers have been categorically given.

Finally, people are going to judge as to who is right and who is wrong. Let me assure my Friends sitting in the Opposition that this Government, the Telugu Desam Government is committed to the over all development of the State. As a part of programme of development of the State, we have accepted the concept of privatisation which is universally accepted. They are changing colours like that of chameleon. At times, they say privatisation is good and at times, they find fault with privatisation. But we have adopted the system of privatisation and we stand by privatisation. We are confident that we will be able to deliver the goods which the people are accepting and we will improve the living conditions of the people. People are going to support us and be with us again and again irrespective of their harping on one point and one point alone. Let us not continue it. They have made their point. People are there to finally judge. Let us adjourn the House as it is already 2'0 clock.

మ.2.00

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః  మంత్రి గారు లిబరలైజేషన్ పాలసీ గురించి చాల పెద్ద ఉపన్యాసం ఇచ్చారు. బాగానే ఉంది. Wherever there is investment, we will privatise అన్నారు. ఈ ప్రాజెక్టులో 238 కోట్ల  రూపాయలు ఇన్వెస్ట్ చేసి 18 మాసాల్లో ఖర్చు పెడతామని అన్నారు. Let the Minister say as to how much money is spent. ఈ రు.238 కోట్లు 18 మాసాల్లో ఖర్చు పెట్టి కాకినాడ పోర్టును అభివృద్ధి చేయడం అనేది కండిషన్. ఈ రోజుకు ఎన్ని కోట్లు  ఖర్చు పెట్టారన్నది  కూడా ఇన్‌ఫ్లేటెడ్ ఫిగర్ చెబుతున్నారు. ప్రయివేట్ ఇన్‌వెస్ట్‌మెంట్ ఎక్కడ వచ్చినా ప్రయివేటైజ్ చేస్తామని అన్నారు. But where is the investment here? I am asking about Rs.238 Crores. They have to spend the said amount in 18 months. I would like to know as to whether they have spent the amount.  In case, they have not spent the amount, will they cancel the agreement that had been entered into? Let the Minister reply.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః ఆ డబ్బును  ఫైనాన్షియల్ ఇయర్ క్లోజర్ లోపల ఖర్చు పెట్టవలసిన అవసరముంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఫైనాన్సియల్ క్లోజర్ ఇంకా చేయలేదు. వాళ్లు  ఇప్పటికి రు.35 కోట్లు ఖర్చు పెట్టారు. మిగతా మొత్తం  ఫైనాన్సియల్ క్లోజర్ లోపల ఖర్చు పెట్టాలి. ఈ మినిమమ్ గ్యారంటీ వ్యవహారం వల్లనే ఫైనాన్సియల్ క్లోజర్ చేయలేదు. ఈ ప్రాజక్టును సర్వైవ్ చేయాలనే ఫైనాన్సియల్ క్లోజర్ చేయలేదు.  వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చేస్తాం. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చూడవలసిన బాధ్యత, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.  వాళ్ల మాదిరిగా ప్రజలను దగా చేసి, మోసం చేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎటువంటి పరిస్థితుల్లోనూ

ఈ మినిమమ్ గ్యారంటీ డబ్బును వసూలు చేస్తాం. ప్రభుత్వం యొక్క ప్రయోజనాలను కాపాడతాం. ఈ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడతాం. ఈ విషయంలో ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. తీసుకునేటప్పుడు ఈ హౌస్‌ను కాన్ఫిడెన్సులోకి తీసుకుంటాము. అంతే తప్ప ఎవరి బ్లాక్‌మెయిలింగ్‌లకు, బెదిరింపులకు లొంగేది లేదు. We confirm that.

డా.ఎమ్.వి.మైసూరారెడ్డిః అధ్యక్షా, ఫైనాన్సియల్ క్లోజర్ అంటే బ్యాంకుల దగ్గరకు వెళ్లి ఒక లెటర్ ఇచ్చి వారికి లోన్ ఇప్పించడమే తప్ప ఇంకొకటి కాదు. ఈ 238 కోట్ల రూపాయలు ఎక్కడ పెట్టారు? ఆ డబ్బు ఏమైంది? Let him come out. ఇది ప్రజల డబ్బు దోచుకోవడమే తప్పమరొకటి కాదు. అడిగితే మొండిగా కనీసం సమాధానం చెప్పలేని స్థితిలో ఉంది ఈ ప్రభుత్వం. 18 మాసాలు దాటిపోయినా ఈ నాటికీ డబ్బు వసూలు చేయకుండా వాళ్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ సొమ్మును, ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్ల సొమ్మును అమ్ముకుంటున్నారు ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వానికి చెందిన ముఖ్యమంత్రి.

రూల్ సెవంటీ ఫోర్స్ ఆర్ ఓవర్..... మినిస్టర్ ఫర్ ఆర్.అండ్.బి.......

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః ఎంత సేపు మాట్లాడతారండీ. ఇప్పటికే 2 అవర్స్ టెన్ మినిట్స్ అయిపోయింది. ఇంకా 304లు రెండున్నాయి.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, ఎంత భయంకరమైన పరిసితులున్నాయి గ్రామాల్లో. ఒక గ్రామంలో పది మంది కరెంటు బిల్లులు కట్టకపోతే మొత్తం గ్రామానికి కరెంట్ కట్ చేసేస్తున్నారు. ఆ గ్రామానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌నే మూసేస్తున్నారు. మొత్తం గ్రామానికి సంబంధించి 27 వేలో, 47 వేలో బిల్లులు కట్టకపోతే ఆ గ్రామానికి మొత్తం కరెంట్ కట్ చేసే పరిస్థితి ఉంది. కాని ఇక్కడేమో కొన్ని వందల కోట్ల రూపాయలు దోపిడీ జరుగుతుందని, ప్రయివేట్ వాళ్లకు లాభం చేకూర్చే పని జరుగుతుందని చెబుతుంటే మేము బ్లాక్ మెయిలింగ్‌కు లొంగమంటున్నారు. ఈ ఆంధ్ర రాష్ట్రంలో గడచిన 20 ఏళ్లలో ఒక్క ఐదేళ్లు తప్ప మీరే అధికారంలో ఉన్నారు. ఈ రాష్ట్రంలో దోపిడీలు జరిగాయంటే అవి మీరు చేశారు తప్ప మరొకరు కాదు. మీ గుండె మీద చేయవేసుకుని చెప్పండి నాగేశ్వర రావు గారూ దోపిడీలు చేయకుంటే ఎలక్షన్లలో ఈవెన్ ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ కాన్స్టిట్యుయన్సీలలో ఒక్కొక్క దానిలో మీరు 50, 60 లక్షలు ఖర్చు పెట్టారంటే అది ఈ రాష్ట్ర చరిత్రలో ఏనాడైనా జరిగిందా? అంత డబ్బు ఎక్కడ నుండి వచ్చింది చెప్పండి.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ః రాజశేఖర రెడ్డి గారూ, ఇది రూల్ 74 అండీ. సబ్జెక్ట్‌లోకి వెళ్లండి.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః మేము మీ మాదిరి దోపిడీ చేయలేదు.

(అంతరాయం )

మీరే దోపిడీ చేస్తున్నారు. మీరు ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజలకు అన్యాయం జరుగుతోంది. ప్రతి నెల 45 లక్షల రూపాయలు వడ్డీ కింద అవుతుంది. ఆ డబ్బు ఎవరు కడతారు?

(అంతరాయం)

రు.30 కోట్లు ఇన్‌వోక్ చేయాలంటే బ్యాంకు గ్యారంటీ నుండి కట్టించుకోవలసిన అవసరముంది. ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారు. వాళ్లకు అన్యాయం చేస్తుందా ఈ ప్రభుత్వం? చెప్పండి.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః రాజశేఖర రెడ్డి గారూ, రెండు గంటల నుండి మీరు ఇదే అడుగుతున్నారు. వారు అదే చెబుతున్నారు.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, మా ప్రశ్నలకు జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? చెప్పమనండి. అసలు ఈ అంశం క్యాబినెట్ సబ్‌కమిటీకి పంపించవలసిన అవసరమేలేదు. దానిని వెనక్కు తీసుకోవాలి. క్యాబినెట్ సబ్‌కమిటీని రద్దు చేస్తారా? లేక ఈ వ్యవహారాన్ని వెనక్కు తీసుకుంటారా? ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది జరగకూడదు. దీనికి జవాబు చెప్పవలసిన బాధ్యత మీ మీద ఉంది. ప్రజలకు అన్యాయం జరుగుతున్నప్పుడు వారికి జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

మేడమ్ స్పీకర్ః రూల్ సెవంటీ ఫోర్స్ ఆర్ ఓవర్..... మినిస్టర్ ఫర్ ఆర్.అండ్.బి.......

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః ప్రభుత్వం ముందు కొన్ని ప్రపోజల్స్ వచ్చాయి. ఆ ప్రపోజల్స్ మీద క్యాబినెట్ సబ్ కమిటీ నెగోషియేట్ చేస్తుంది. ఈ విషయమై ప్రభుత్వం ఇంకా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఏ నిర్ణయమైనా తీసుకునేటప్పుడు ఈ హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటుంది.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః అధ్యక్షా, అసలు ఇది క్యాబినెట్ సబ్‌కమిటీకి పంపించవలసిన ఇష్యూ కానే కాదు. ఈ హౌస్‌లో చాలా క్లియర్‌గా డిసైడ్ చేసిన వ్యవహారం. మినిమమ్ గ్యారంటీ అమౌంట్‌ను ఇంతకుముందే డిసైడ్ చేసిన మేరకు వసూలు చేసే కార్యక్రమం చేయడం లేదనేది సబ్జెక్ట్. ఆ మేరకు వసూలు చేయకుండా క్యాబినెట్ సబ్ కమిటీకి పంపించిన దానిని వెనక్కు తీసుకోవాలి. ఈ రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటకతప్పదు. ఈ సమస్య గురించి మాట్లాక తప్పదు.ఎట్టి పరిస్థితుల్లోను ఈ అన్యాయం జరగకూడదు. ఈ హౌస్‌కు జవాబు చెప్పవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి ఖచ్చితంగా ఉంది. ప్రభుత్వం జవాబు చెప్పాలి.

మేడమ్ స్పీకర్ః రూల్ సెవంటీ ఫోర్స్ ఆర్ ఓవర్..... మినిస్టర్ ఫర్ ఆర్.అండ్.బి.......

(అంతరాయం)

ఎంతసేపు మాట్లాడతారు? ఇప్పటికి 2 అవర్స్ 16 మినిట్స్ అయింది. మంత్రి గారు చెప్పారు కదా? మళ్లీ మీరు అదే అడుగుతున్నారు. ఆయన అదే చెబుతున్నారు. కావాలంటే రికార్డులు చూడండి.

శ్రీ కె.విద్యాధర రావు: అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు చెప్పేది వింతగా ఉంది. ఎటువంటి నిర్ణయం తీసుకున్నా హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామని మంత్రి గారు స్పష్టంగా చెప్పినప్పటికీ క్యాబినెట్ సబ్ కమిటీకి పంపించడానికి వీల్లేదు ఏమైనా సరే వసూలు చేయాల్సిందే అని గవర్నమెంటుకు డిక్టేట్ చేస్తున్నారు.The Government would decide as to what is good for the State. It is an elected Government and who is the Leader of the Opposition to question the method of doing. The Leader of the Opposition has to realise one thing. Initially, there may be set backs. But in the long run it is going to give dividends. యావత్ ప్రపంచంలో జరుగుతున్న వాటిని పరిశీలన చేస్తే, ప్రైవేటైజేషన్ ప్రవేశపెట్టిన ఇనీషియల్ ఇయర్స్‌లో సెట్‌బ్యాక్స్ వుండవచ్చు. కాని భవిష్యత్తులో దాని ఫలితాలు మనకు అందుతాయి. ఆనాడు శ్రీ పి.వి.నరసింహారావు గారు ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితాలు ఇంకా పూర్తిగా అందనందున సెకండ్ స్టేజ్ రిఫార్మ్స్ ఇప్పుడు అమలు చేయబడుతున్నాయి. దానిని తప్పు పడుతూ పరిపాలన ఏవిధంగా చేయాలో, క్యాబినెట్ సబ్ కమిటీకి పంపించకూడదని డిక్టేట్ చేస్తూ మాట్లాడడం గౌ.ప్రతిపక్ష నాయకులకు మంచిది కాదు. There is a way of dealing with things. In the interest of the State the people have elected us to safeguard their interests and develop the State and create a congenial atmosphere for growth. Let me assure on the floor of the House that the Hon'ble Minister has gone on record not once but a number of times.

మ 2.10

మేము ఫైనల్‌గా నిర్ణయం తీసుకునే సమయంలో హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటాం . కేబినెట్ సబ్‌కమిటీ వేయడానికి వీలులేదు, దానికి పంపడానికి వీలు లేదు, మేము చెప్పినట్టే చేయాలి, ఇప్పటికే రూ.40లక్షలు నష్టం వస్తోందని అంటున్నారు. It is a policy of privatisation. In the interest of privatisation and in the initial stages. . .యావత్ ప్రపంచంలో జరుగుతున్న వాటిని పరిశీలన చేస్తే, ప్రైవేటైజేషన్ ప్రవేశపెట్టిన ఇనీషియల్ ఇయర్స్‌లో సెట్‌బ్యాక్స్ వుండవచ్చు. In the long run it will yield the dividend. ఇప్పుడే గౌరవ మంత్రివర్యులు చెప్పారు. రాష్ట్ర ఆదాయాన్ని ప్రొటెక్ట్ చేయడం కోసం మినిమమ్ గ్యారంటీ మేము తీసుకున్నాం, దాన్ని ఎక్స్‌టెండ్ చేస్తూ వచ్చాం, టాస్క్‌ఫోర్స్ రెకమెండేషన్స్ మీద the Company has made a representation. దాని మీద సబ్‌కమిటీ వేసి మేము పరిశీలన చేస్తాం, ఇంతవరకూ ఎలాంటి కమిట్‌మెంట్ లేదు. ఫైనలైజ్ చేసే సమయంలో ఈ హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటామని మంత్రిగారు చెబితే, మీరు చేయడానికి వీలు లేదు, మేము చెప్పినట్లే చేయాలంటే ఎలా? అధ్యక్షా, వాళ్ల పాయింట్ వాళ్లు చెప్పారు. Whatever they feel right they can raise on the floor of the House. But, finally it is the Government which takes the decision. They cannot dictate decision to the Government. Why do not they realise this? They are takingthe House to ransom.ఎయిడ్స్ మీద కీలకమైన చర్చ వుంది. ఆ చర్చలో పాల్గొనకుండా మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లనే విధంగా మేము చెప్పినట్లే జరగాలి, ఈరోజు వ్యవస్థను సర్వనాశనం చేయడానికి ప్రైవేటైజేషన్ జరగకూడదనే విధంగా, బెదిరించే విధంగా , బ్లాక్‌మెయిల్ చేసే విధంగా, హౌస్‌కు అడ్డు పడే విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఎవ్వరూ ముందుకు రాకూడదనే ఉద్దేశ్యంతో మా ప్రాంతంలో ప్రైవేటైజేషనొస్తే చెలామణి కానీయమంటారు, ఒకరు అమలు చేయనీయమంటారు, మరొకరు హౌస్‌లో బెదిరిస్తారు, ఈ బ్లాక్‌మెయిల్ టైపు వ్యవహారం సమంజసం కాదు. You have raised your points. The people have realised. The people are going to judge. మేము చెప్పిందే జరగాలి, జరిగే వరకు హౌస్‌ను నడవనీయమని ప్రభుత్వాన్ని బ్లాక్‌మెయిల్ చేయడం ఎంతవరకు సమంజసం? అధ్యక్షా, దయచేసి హౌస్‌ను క్లోజ్ చేయండి. Let the people decide who is right and who is wrong. They will decide on the results that we achieve.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడే జనమంతా చూశారు ఎవరు ఎవరిని బెదిరించి మాట్లాడుతున్నారో? మేము అడిగేదల్లా ఏమంటే ప్రధాన ప్రతిపక్షంగా ఈ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర ప్రభుత్వానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించే హక్కు మాకు ఉందా? లేదా? మేము ఆవిధంగా ప్రశ్నిస్తే, మేమేదో టోటల్‌గా ప్రైవేటైజేషన్‌క వ్యతిరేకం అన్నట్లుగా, మేమంతా పనికి రానివాళ్లలా లెక్కగట్టి గుండెలు పైకి వచ్చేలా మాట్లాడుతున్నారు విద్యాధర్‌రావు గారు. ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం వస్తున్నపుడు దాన్ని గురించి అడిగే రైట్ ప్రధాన ప్రతిపక్షంగా మాకు వుందా? లేదా? మినిమమ్ గ్యారంటీ అన్నది నెగోషియబుల్ కాదని చెప్పి ఒకసారి అసెంబ్లీలో డిసైడ్ అయిన తర్వాత, ప్రభుత్వం తమంతట తామే ఈ విషయం గురించి ప్రకటించిన తర్వాత, మళ్లీ ఈ సబ్ కమిటీ వేయడం అన్యాయమా? కాదా? ఈ సబ్ కమిటీతో వాళ్లు అడిగింది న్యాయమే అనిపించి దానికి కావలసినట్లుగా టాస్క్‌ఫోర్స్‌తో రెకమెండేషన్స్ ఇప్పించి, దొడ్డిదారిన ఏదో ఒక విధంగా ప్రైవేటు ఏజన్సీ వాళ్లకు లబ్ధి చేకూర్చాలని చేస్తున్న ప్రయత్నమా? కాదా? This is something which is not negotiable at all. ఈ ఎంజిఏ అన్నది నెగోషియబుల్ కానే కాదు. ˇందల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వస్తుంటే, మీరు మాట్లాడకండి, చూస్తూ నోరు మూసుకోండి, హౌస్‌ను జరగనీయమంటారా? అని అంటున్నారు. మేము హౌస్‌ను జరగనీయమని అనలేదే . ప్రతిపక్ష పార్టీగా అమ్మా, అయ్యా, అక్కా అని మాట్లాడుతూ క్వశ్చన్ చేస్తున్నాము. ఏదో ఒక విధంగా కొంత రీజనింగ్, వీళ్ల ఆలోచన విధానంలో కొంత మేలైన పరిస్థితి క్రియేట్ చేయడానికి మా శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాం. మొండి వైఖరి మీదా? మాదా? అన్నది రాష్ట్ర ప్రజలు చూస్తున్నారు. తొందర పడనవసరం లేదు. ఎందుకు గుండెలు బయటకు వచ్చేలా మాట్లాడతారు? విద్యాధరరావు గారి ఆరోగ్యం అసలే బాగోలేదు. ఆయన ఆరోగ్యం గురించి నాకు చాలా పెద్ద కన్‌సర్న్ వుంది.

శ్రీ కె. విద్యాధర్ రావుః నా ఆరోగ్యం గురించి మీరు బాధ పడనవసరం లేదు.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో కొన్ని ప్రైవేటు మెడికల్ కాలేజీలు, ఇంజినీరింగ్ కాలేజీలు ఇచ్చినపుడు ఇదే హౌస్‌లో విద్యాధర్‌రావు గారు ''సరస్వతీ వ్యభిచారం'' అని మాట్లాడిన సంగతి గుర్తు తెచ్చుకోవాలని కోరుతున్నాను. దయచేసి మీరు రికార్డులు చూడండి, ఎవరు ఏమి మాట్లాడారో తెలుస్తుంది. రికార్డులు వున్నది రెఫర్ చేయడానికే . ఇక్కడ వున్నపుడు ఒక మాట, అక్కడ వున్నపుడు మరొక మాట మాట్లాడుతున్నారు. ఇప్పుడు కూడా మేము ప్రైవేటైజేషన్‌కు వ్యతిరేకం కాదు. మీరు ఈరోజు ఒక్కొక్క జిల్లాలో మూడు, నాలుగు, అయిదు , ఇరవై, ముప్పై వరకు ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీలు ఇచ్చారు. డిగ్రీ కాలేజీలు తక్కువ అయ్యాయి, ఇంజినీరింగు కాలేజీలు ఎక్కువ అయ్యాయి. అందులో ఇక ఎన్ని మూసుకోవాలో కాలేజీల వాళ్లే ఆలోచించుకోవాలి. ప్రభుత్వం దోపిడీకి గురవుతోంది, రాష్ట్ర ప్రజలు దోపిడీకి గురవుతున్నారు. మినిమమ్ గ్యారంటీ నెగోషియబుల్ కాదని మీరంతట మీరే ఈ హౌస్‌లో చెప్పారు. This is not something which is negotiable. అటువంటి దానిని నెగోషియేట్ చేయడానికి, ఎంజిఏ తగ్గించడానికి మీరు చేస్తున్న ప్రయత్నమే ఈ ఇష్యూను కేబినెట్ సబ్ కమిటీకి రెఫర్ చేయడం . దయచేసి చేసిన రెఫరెన్స్‌ను వెనక్కు తీసుకోండి, విత్‌డ్రా చేసుకోండి. ఎట్టి పరిస్థితుల్లో, ఎంజిఏ ప్రకారం రావలసినది ఇప్పటికి ఎంత తక్కువ వున్నదో, 30కోట్లు వుందా, 40 కోట్లు వుందా, దాన్ని వసూలు చేయండి. ఈరోజు రూ.30 కోట్లు అనుకున్నా కూడా ప్రతి నెలా రూ.45 లక్షలు వడ్డీ రూపేనా ప్రభుత్వం నష్టపోతోంది. ఫర్‌దర్ నష్టాన్ని ఆపండి, ఫర్‌దర్‌గా జరిగే దోపిడీని ఆపండి. 18మాసాలలో రూ.280 కోట్లు వాళ్లు ఇన్వెస్ట్ చేయాల్సివుంటే, ఇప్పటికి వాళ్లు ఇన్వెస్ట్ చేసింది కేవలం రూ.35కోట్లు. ఇంకా వాళ్లు రూ.245కోట్లు ఇన్వెస్ట్ చేయవలసి వుంది. కాని చేయడం లేదు. ఇది నష్టం కాదా? ఇది తప్పండీ, ఈ విధంగా జరగకుండా ఆపండి. లెక్కల ప్రకారం ఎంజిఏ కు ఎంత తక్కువ వస్తే అంత మీరు న్యాయంగా, మీ ముఖ్యమంత్రిగారు చెప్పిన మేరకు మీరే ఇవ్వాలి. మీ పార్టీ తరపున ఇవ్వండి, లేదా ఇంకో విధంగా, ఇంకొకరి దగ్గర వసూలు చేసి ఇవ్వండి, ప్రభుత్వం మాత్రం దాన్ని కట్టాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, మీకు (కాంగ్రెస్ వాళ్లు) మాదిరిగా కోట్లు కోట్లు ఖర్చు చేసి, ముఖ్యమంత్రి అవుతామని చెప్పి టికెట్లు అమ్ముకుని, ఇండస్ట్రియలిస్టుల దగ్గర నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి.................. ఇంజినీరింగ్ కాలేజీలు మేము అమ్ముకోలేదు, మీరు అమ్ముకున్నారు, అందుకనే రివోక్ చేసుకున్నారు. మెడికల్ కాలేజీలు అమ్ముకున్నారు, అందుకే మళ్లీ రివోక్ చేసుకున్నారు. ఈవిధంగా అమ్ముకునే అలవాటు మాకు లేదు కాబట్టి బ్రహ్మాండంగా ఇచ్చాం, ట్రాన్స్‌పరెంటుగా ఇచ్చాం . ఇది కూడా ట్రాన్స్‌పరెంటుగా చేయదలుచుకున్నాం . This is the first part. ఇందులో ఏదైనా చేయవలసి వస్తే, ప్రజా వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం రాకుండా చేస్తామే తప్ప ఈ ప్రాజెక్టును ప్రైవేటు వాళ్లకు ధారాదత్తం చేయాలనే ఆలోచన, నష్టం తేవాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదు. ప్రైవేటు ఏజన్సీ వాళ్లు కొన్ని ప్రపోజల్స్ ఇచ్చారు, దాని గురించి ప్రభుత్వంతో నెగోషియేషన్ జరుగుతోంది. ప్రభుత్వానికి నష్టం రాకుండా, ప్రభత్వ ఇంట్రెస్ట్‌ను కాపాడేలా నిర్ణయం తీసుకుంటాము. అటువంటి నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం ఈ హౌస్‌ను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుంటుందని మరొకసారి మనవి చేస్తున్నాను.

MADAM SPEAKER: The matters under Rule 74 are postponed. The matters under Rule 304 are postponed to 26th December, 2001. Now, the House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 2.18 P.M to meet again at 8.30 A.M on Wednesday, the 26th December, 2001.)